
పాఠకుల సేవలో మాకిది 15 సంవత్సరములు..

website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక




సంపాదకులు :
"సమాజ సేవారత్న" ఓరుగంటి మల్లిక్

విడిప్రతి : రూ. 15/-

సెప్టెంబర్ 2017 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-







తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ ఛైర్మన్
శ్రీ కె.వి. రమణాచారి, IAS గారు
తెలంగాణ బ్రాహ్మణ పథకాల
వివరాలు లోపలి పేజీల్లో...

దసరా సందర్భంగా శ్రీ దుర్గాదేవి గురించి..

మహాలయ అమావాస్య ప్రాశస్త్యము
తర్పణాల గురించి...

కావేరి పుష్కరాల గురించి...
వ్యాసం లోపలి పేజీల్లో...



స్వర్గస్తులైన
శ్రీ PVRK ప్రసాద్‌గారు, IAS
గురించి వార్త లోపలి పేజీల్లో...

యజ్ఞోపవీతం పాఠకులకు దసరా శుభాకాంక్షలతో..


మయూర్ అగరుబత్తీలు




మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు



ఉచితం
మయూర్
టాయ్‌క్లీన్
టాయిలెట్ క్లీనర్‌తోపాటు
45-00 రూ॥ల
విలువ గల
మయూర్ హెర్బల్ ఫినాయిల్
ఉచితం

# మీ గృహ కార్యక్రమాలలో " యజ్ఞోపవీతం " పత్రికను భాగస్వామ్యం చేయండి !






మీ గృహములో జరిగే కార్యక్రమాల్లో " **యజ్ఞోపవీతం** " పత్రికను ఉచితముగా మీ ఆత్మీయులకు, బంధు మిత్రులకు అందజేయండి. "**యజ్ఞోపవీతం**" పత్రిక విడిప్రతి రూ. 15/- అయితే కనీసం 20 కాపీలు రూ. 300/- యం.ఓ. లేదా డి.డి.ని పంపాలి. మీకు పంపించే ప్రతి పుస్తకంపై మీ గృహకార్యక్రమం సందర్భం పేర్కొనబడి, మీ పేరుతో మీరు ఉచితంగా అందజేస్తున్నట్లు ప్రింట్ చేసి స్టిక్కరింగ్ చేసి అందంగా వాటిని అతికించి మీకు కొరియర్‌లో (కొరియర్ ఖర్చు మేమే భరాయిస్తూ) అందజేయబడతాయి.

ప్రపంచంలో బహుశా ఏ పత్రికా ఇలాంటి అద్భుత అవకాశం కల్పించలేదని భావిస్తున్నాము. ఈ అద్భుత అవకాశాన్ని మా పాఠకులు వినియోగించుకోవలసిందిగా కోరుతున్నాము.

గృహప్రవేశం, శ్రీ సత్యనారాయణవ్రతం, నిశ్చితార్థం, వివాహం, శ్రీమంతం, నామకరణం, స్వదేశాగమనం, నూతన వ్యాపార ప్రారంభం, కొత్తగా ఉద్యోగంలో చేరేవారు, ప్రమోషన్ వచ్చినవారు, బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్ళేవారు ఇలా శుభ కార్యక్రమాలకు...., హనుమత్ జయంతి, వరలక్ష్మి వ్రతం, నూతన ఆంగ్ల సంవత్సరం, సంక్రాంతి, ఉగాది, తొలి ఏకాదశి, శ్రీరామనవమి, గురుపౌర్ణమి, దత్తజయంతి వంటి పండుగల సందర్భంగాను వినియోగించుకోగలరు. అంతేకాదు మీ పుట్టిన రోజు, షష్టిపూర్తి వంటి కార్యక్రమాల్లో "యజ్ఞోపవీతం" ని భాగస్వామ్యం చేసుకోండి. ఇది మన పత్రిక అని గర్వంగా చెప్పుకునేలా అహర్నిశలు కృషి చేస్తున్నాం. మీరంతా సహకారం అందిస్తారు కదూ !

**మరింత సమాచారం కొరకు :** ఏ సంచిక, ఎన్ని కాపీలు, ఏ తేదినాటికి పంపాలో, స్టిక్కరింగ్ చేయాల్సిన మ్యాటర్ మీ సెల్/ఫోన్ నెంబరుతో సహా మాకు తెలపండి. సెల్ : 99662 50595, ఫ్యాక్స్ : 08596-222325 కు తెలుపగలరు.

**వివరములకు :**

**యజ్ఞోపవీతం**, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.

సెల్ : 99662 50595 , 94404 58966

## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు.ఇది ప్రజాహిత పత్రిక**

**ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :**

1.దేశభక్తి 2.హిందుత్వం
3.ఆస్తికత్వం 4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ 6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.

**యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు**

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.
చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

S.B.I.Online A/C No: నెం:30186257961 For NETT BANKING I.F.S.Code: S.B.I.N0012918
SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720, I.F.S.Code: Sy.NB.00013667, నెట్‌బ్యాంకింగ్/చెక్కు ట్రాన్స్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.
S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.60/- చెల్లించవలెను.

**డి.డి.లు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు.**

వివరాలకు: యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.
సెల్: 9966250595.
ప్రకటనదారులు కూడా పైచిరునామాను సంప్రదించగలరు.
సెల్:9440458966.
ఫోన్: 08596-222325.
08596-222216.

ప్రారంభం:అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్:08596-222325.



**గాయత్రి మంత్రం**
ఓం భూర్భువ స్సువః। ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి। ధియో యోనఃప్రచోదయాత్



సంపుటి : 15(9) సెప్టెంబర్ -2017 సంచిక : 6

## విషయసూచిక

లేఖలు : 4
సంపాదకీయం : 5
అక్టోబరు, నవంబరు నెల ముహూర్తాలు,పండుగలు,సెలవులు : 6
పి.వి.ఆర్.కె.ప్రసాద్ ఇకలేరు : 7
వార్తలు : 8
తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పథకాలు :9,10
ధారావాహికం:బ్రాహ్మణౌన్నత్వము -శ్రీమేరికపూడి సీతాపతిరావు : 11
ధారావాహికం::ఉపనిష్కథలు- : 12,13,14
రామాయణం తరువాత రామలక్ష్మణులు ఎలా స్వర్గస్తులయ్యారో తెలుసా? : 14
ధారావాహికం: వ్యక్తిత్వ వికాసం- విధిని మార్చడం సాధ్యమా? : 15
ధారావాహికం: ఆధ్యాత్మరామాయణం : 16,17
పితృదేవతలు-శ్రీమునిగోటి చంద్రశేఖరశర్మ,బెంగుళూరు : 18,19
వార్తలు : 19
శ్రీదుర్గాపూజా సంకల్పం : 20,21, 22,23,24
మాళాయ అమావాస్య - తర్పణ విధానము : 25,26
ధారావాహికం: రామాయణంలో వివిధ పాత్రలు- శ్రీలక్కరాజు : 27
ధారావాహికం: మహనీయులు: విజయకృష్ణగోస్వామి : 28
ధారావాహికం: ఆరోగ్య యజ్ఞం-ఒలాచేస్తే 10-15నిముషాల్లో గ్యాస్ ట్రబుల్ మాయం,ప్రయాణాల్లో ఇదిచేస్తే చాలు వాంతులు రావు : 29
ధారావాహికం:మహిళా పేజి: పిరియడ్స్ సక్రమంగా రావవాలంటే : 30
ధారావాహికం: వినియోగదారుడా తెలుసుకో... : 31
ధారావాహికం: విద్యా,ఉద్యోగ సమాచారం : 32
ధారావాహికం: చిన్నారుల పేజి-శ్రీకృష్ణలీలలు-అఘాసురవధ : 33
సెప్టెంబరు నెల రాశిఫలాలు : 34,35
యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం : 36
వివాహసమాచారం : 37
ప్రకటన : 38

email : yagnopaveetham@gmail.com
Website : www.yagnopaveetham.com

గమనిక: ఈపత్రికలో ప్రచురించిన వ్యాసాలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలే. వాటికి పబ్లిషర్‌కు గానీ, ఎడిటర్‌కు గానీ సంబంధంలేదని స్పష్టం చేయుచున్నాము.-సంపాదకులు

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 9963203924
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫతేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

### విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.
శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.
శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.
శ్రీవి.రమేష్‌శర్మ,విజయపురం,చిత్తూరుజిల్లా,సెల్:8096875111.
శ్రీసోమయాజుల రవీంద్రశర్మ,తోప్రాన్,మెదక్‌జిల్లా,సెల్:9440324181.
శ్రీలోకా రమేష్ చంద్ర,కనిగిరి,ప్రకాశంజిల్లా,సెల్: 9912309893.

**గమనిక:ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది. ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్ పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్ చేయ వచ్చును.**

## యం.ఓ పంపే చందాదారులకు సులువైన మార్గం

మీరు పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపుతున్నారు. అలాగాక మీ ఊరిలోని పోస్టాఫీస్ ఆన్‌లైన్ సదుపాయం వున్నవారు ఈ విధంగా చేయవచ్చు. ఓరుగంటి అశ్వర్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును.మీరు ఈ. యం.ఓ కు అయ్యే రూ.100/-లకు రూ.5/- పోస్టల్ కమీషన్ ఖర్చు కూడా లేకుండా నేరుగా మాఖాతాకు జమచేయవచ్చు. అయితే మీరు ఏరోజు, ఎంత మొత్తం, ఎందుకోసం జమచేసింది ***మాసెల్:9966 250 595/ 9440458 966కు యస్.యమ్.యస్ తప్పక పంపాలి.*** అలాచేయలేని వారు పోస్టాఫీసులో 0.50 పైసల కార్డు తీసుకుని మీరు పైకం కట్టిన తేది, ఎందు కోసం, ఎంత మొత్తం పంపింది మా కార్యాలయానికి తప్పక తెలియపర్చాలి. *అలా చేయకపోతే మాకు వివరాలు తెలియక మీరు కోరుకున్నది పంపడానికి వీలు పడదని గమనించగలరు.*

**యజ్ఞోపవీతం,శివాలయంవీధి, మార్కాపురం-523316, ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్**

గమనిక: యజ్ఞోపవీతం పత్రికపై మీ అభిప్రాయాలను ఒక పోస్టు కార్డుమీద అర్థయ్యేలా వ్రాసి పంపండి.ప్రచురిస్తాం!
-సంపాదకులు

## యజ్ఞోపవీతం పత్రిక, సాయిసన్నిధి,వివాహబంధం -5 ఈ ప్రాంతాల్లో కూడా లభించును.

హైదరాబాద్‌లో - శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 9963203924.
హైదరాబాద్‌లో - చందానగర్,హైదరాబాద్,సెల్: 7702221053.
తమిళనాడులో - పోరూరు,మద్రాసు,సెల్:9500039386.
కర్ణాటకలో: ధార్వాడా - సెల్:8660478528.
వారిని సంప్రదించి అక్కడనే డబ్బు చెల్లించి పొందవచ్చును.

**ఆగష్టు నెలలో యజ్ఞోపవీతం పత్రిక చందాలు చేర్పించిన ఆత్మీయులు**

శ్రీకొండూరి వేంకట సుబ్రహ్మణ్యం,ఉండి -8మంది వార్షిక చందాలు
శ్రీవంకా శ్రీహరి ప్రసాదరావు,నెల్లూరు - 6మంది వార్షిక చందాలు
అఖిల బ్రాహ్మణ నిత్యాన్న దాన సత్రం,త్రిపురాంతకం-5వార్షిక చందాలు.
వీరందరికీ ధన్యవాదాలు!


**యజ్ఞోపవీతం చేతపట్టి బ్రాహ్మణుడిగా గర్వపడండి!**
**బ్రాహ్మణ కార్పోరేషన్ సేవలను వినియోగించుకొని తలెత్తుకు జీవించండి!**
**తోటి బ్రాహ్మణునికి సహాయపడండి !!**

**చందాదరులకు గమనిక:**
**ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!**

### రచయితలకు విజ్ఞప్తి

బ్రాహ్మణులను చైతన్యపరిచే వ్యాసాలు,బ్రాహ్మణ ఔన్నత్యం చాటే వ్యాసాలు,కవితలు,బ్రాహ్మణుల ప్రముఖుల పరిచయాలు(వారిఫోటోతో) మాకు పంపిన మీ పేరుతో ప్రచురించగలం. -సంపాదకులు.

గాయత్రీ యంత్రం






## సంపాదకీయం

# బ్రాహ్మణులకు రాజకీయ రంగం అవసరమా?

అవును. అవసరమే అని చెబుతాం కానీ దానికి తగ్గ ప్రోత్సాహం ఎక్కడనుంచి లభిస్తుంది? రాజకీయ పార్టీల వారి నుండి ప్రోత్సాహం లేదు. పోనీ మనవారంతా ఆ నియోజకవర్గానికి ఒక రాజకీయపార్టీకి ఒకపేరును ఏకగ్రీవంగా సూచేంచే ఐకమత్యం ఏది? అదీలేదు. పోనీ ఎవరి పలుకుబడిని అడ్డపెట్టుకుని పార్టీ టిక్కెట్టు పొందితే ఆవ్యక్తికి అన్యకులస్థులుగా బాహాటంగా సంపూర్ణ మద్దతును వ్యక్తపరిచే బ్రాహ్మణులుగానీ,బ్రాహ్మణ సంఘాలు ఉన్నాయా? అంటే అవీలేవు. అయితే మనమెలా రాజకీయ రంగంలో రాణించగలం?

యస్.సి,యస్.టి,బి.సి,మహిళల మాదిరిగా మనకూ ఒక రిజర్వేషన్ ఉంటే మనకు ఆయా పార్టీలవారు తప్పనిసరిగా బ్రాహ్మణులకు ఇన్ని సీట్లు కేటాయిస్తామని తెలిపేవారు. మనం పైన పేర్కొనబడిన కేటగిరీల కంటే అధ్వాన్నమే. విద్య,ఉద్యోగ,ఉపాధి,రాజకీయరంగాల్లోనూ బ్రాహ్మణుడు ఇంకా ఇంకా వెనుకబడి ఉంటూనే ఉన్నాడు,ఉంటాడు కూడా. మన జాతి అభ్యున్నతి కోసం కృషిసలిపే ఓ జాతీయస్థాయి సంఘం కానీ,నాయకులు కానీ లేకపోవడం మన ధౌర్భాగ్యమే.

స్వాతంత్ర్య సమరంలో మాన,ప్రాణాలను,ఆస్థి అంతస్థులను పోగొట్టుకున్న బ్రాహ్మణుల స్థితిగతుల్లో ఏమార్పురాలేదు. ఆరోజుల్లో నిస్వార్ధసేవకు ప్రతీకలుగా బ్రాహ్మణులు నిలిచారు. రాజకీయ రంగం అంటే మేథావి వర్గంవారది అనేది ఆనాటి భాష్యం. అందుకే ఎక్కువ సంఖ్యలో బ్రాహ్మణులు రాజకీయ రంగంలో రాణించగలిగారు. ఆ రాణించినవారు తమ బ్రాహ్మణజాతి గురించి ఏమాత్రం పట్టించుకోలేదు.నిస్వార్థంతో అన్ని కులాలు,అన్ని మతాలూ మనవే,భారతీయులందరూ ఒక్కటే. అందరి మంచి కొరకే వారు ఆలోచించారు.పనిచేశారు. చట్టాలు రూపొందించారు.వారికి బ్రాహ్మణజాతిపై ముందు చూపులేక పోయింది.అందుకే మనబ్రతుకులు ఇలా తగలడ్డాయన్నది మనవారి ఆక్రోధన.

స్వాతంత్ర్య ఫలాలను అందరూ పంచుకుంటున్నారు ఒక్క బ్రాహ్మణులు తప్ప. అగ్రవర్ణాలవారన్న ముద్ర కారణంగా ఆర్ధికంగా దిగువనున్నా,సాంఘీకంగా మనుగడ సాగించక వారి స్థితిగతులు రాను రాను దారిద్రరేఖ దిగువకి నెట్టబడుతూనే ఉన్నాయి. బ్రాహ్మణులకు రాజకీయంగా నిలబడే అవకాశం అన్ని రాజకీయ పార్టీలు కల్పించాలి.అలాగే బ్రాహ్మణులకు కేటాయించబడిన నియోజక వర్గాల్లో ఆ బ్రాహ్మణులు గెలిచేలా అందరూ కృషిచేయాలి. ఏ పార్టీ లిక్కెట్టు ఇస్తే ఆపార్టీవారే మన ఆత్మీయులన్నది మనం గుర్తించాలి.మనవాడి గెలుపే మనకు ముఖ్యమన్నది నియమంగా పెట్టుకోవాలి.



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు ఈ.మెయిల్‌కు పంపండి! saisannidhi.telugumagzine@gmail.com



# అక్టోబర్,నవంబర్ నెలల ముహుర్తాలు,పండుగలు,

**అక్టోబరు నెల ముహుర్తాలు:-**

1వతేదీ ఆదివారం ఆశ్వయుజ శుద్ధ ఏకాదశి శ్రవణం తుల లగ్నం ఉద॥ 9.00కు ***వివాహం,గృహప్రవేశం.***
2వతేదీ సోమవారం ఆశ్వయుజ శుద్ధ ద్వాదశి ధనిష్ఠ మేష లగ్నం రాత్రి॥ 7.56కు వ్యాపారం.
ఆశ్వయుజ శుద్ధ ద్వాదశి ధనిష్ఠ తుల లగ్నం ఉద॥ 8.56,గృహప్రవేశం,గృహారంభం.
4వతేది బుధవారం ఆశ్వయుజ శుద్ధ చతుర్దశి ఉత్తరాభాద్రా మిథున తెల్లి॥ 12.09 ***వివాహం.***
5వతేది గురువారం ఆశ్వయుజ పౌర్ణమి రేవతి మిథునం తెల్లి॥ 12.05 ***వివాహం.***
6వతేది శుక్రవారం ఆశ్వయుజ బహుళ పాడ్యమి అశ్వని మేష రాత్రి॥ 7.40,వ్యాపారం.
ఆశ్వయుజ బహుళ విదియ అశ్విని మిథున తెల్లి॥ 12.02 ***వివాహం.***
7వతేది శనివారం ఆశ్వయుజ బహుళ విదియ అశ్విని తుల ఉద॥ 8.36 గృహారంభం.
9వతేది సోమవారం ఆశ్వయుజ బహుళ రోహిణి మేష రాత్రి॥ 7.28,వ్యాపారం.
11వతేది బుధవారం ఆశ్వయుజ బహుళ షష్టి మృగశిర తుల ఉద॥ 8.20 ***వివాహం.***

**గురుమౌఢ్యమి 12-10-2017 సాయం॥ 7.23 నుండి 10-11-2017 రాత్రి॥ 12.27 వరకు.**

12గురువారం: ఆశ్వయుజ బహుళ అష్టమి పునర్వసు మేష రా.7.16 వ్యాపారం.
13శుక్రవారం: ఆశ్వయుజ బహుళ నవమి పుష్యమి మేష రా.7.12 వ్యాపారం.

***కార్తీక మాసం 20-10-2017 నుండి 18-11-2017 వరకు నవంబరు 2017***

1బుధవారం: కార్తిక శుద్ధ ద్వాదశి ఉత్తరాభాద్రా వృశ్చిక ఉ.7.56 అన్నప్రాసన.
3శుక్రవారం: కార్తిక శుద్ధ చతుర్దశి అశ్విని వృశ్చిక ఉ.7.48 అన్నప్రాసన.
6సోమవారం: కార్తిక బహుళ తదియ రోహిణి వృశ్చిక ఉ.7.37 అన్నప్రాసన.
9గురువారం: కార్తిక బహుళ షష్టి పునర్వసు వృశ్చిక ఉ.7.25 అన్నప్రాసన.
10శుక్రవారం: కార్తిక బహుళ సప్తమి పుష్యమి వృశ్చిక ఉ.7.21 అన్నప్రాసన.
12ఆదివారం:, కార్తిక బహుళ నవమి మఘ వృశ్చిక ఉ.7.13 **వివాహం**
15బుధవారం: కార్తిక బహుళ త్రయోదశి చిత్ర సింహ తె.1.36 **వివాహం.**
కార్తిక బహుళ ద్వాదశి హస్త వృశ్చిక ఉ. 7.02 **వివాహం,** అన్నప్రాసన.

## అక్టోబరు ,నవంబరు నెలల పండుగలు,సెలవులు

**2**వతేది మహాత్మాగాంధీ జయంతి.
**5**వతేది వాల్మీకి జయంతి,గోద్వాదశి.
**7**వతేది అట్లతద్ది.
**8**వతేది సంకటహర చతుర్థి.
**10**వతేది చిత్తకార్తె.
**12.**గురుమౌఢ్యమి ప్రారంభం.
**16**వతేది ధన్వంతరి జయంతి.
**17**వతేది ధనత్రయోదశి,
**18**వతేది నరక చతుర్ధశి.మాసశివరాత్రి.
**19**వతేది దీపావళి.శ్రీమహాలక్ష్మీపూజ,కేదారగౌరీపూజ.
**23**వ తేది నాగులచవితి.
**24**వతేది నాగపంచమి,స్వాతికార్తె.
**27**వతేది యాజ్ఞవల్క్య జయంతి.

**1**వతేది ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం
చాతుర్మాస్య వ్రత సమాప్తి.
**4**వతేది కార్తీక పౌర్ణమి,గురునానక్ జయంతి
**6**వతేది విశాఖ కార్తె
**7**వతేది సంకష్టహర చతుర్థి
**10.**గురుమౌఢ్యమి త్యాగం.
**14**వతేది బాలల దినోత్సవం.
**16**వతేది మాసశివరాత్రి
**19**వతేది అనూరాధ కార్తె.
**23**వతేది నాగపంచమి.పుట్టపర్తిసాయిబాబా జయంతి.
**24**వ తేది సుబ్రహ్మణ్యషష్టి.
**27**వతేది కాలభైరవాష్టమి
**30**వతేది గీతాజయంతి.

క్షమాగుణమనేది బలవంతుల లక్షణం ! బలహీనులు ఎవర్నీ క్షమించలేరు !

# ఆధ్యాత్మిక ఆత్మబంధువు పి.వి.ఆర్.కె ఇకలేరు!



ఒక ఐ.ఏ.యస్ అధికారి ప్రభుత్వం ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం చేయాలి. ఇది ప్రతి ప్రభుత్వ అధికారీ చేసేదే. అయితే పి.ఆర్.కే.ప్రసాదులాంటి మహోన్నత వ్యక్తి ప్రభుత్వం ఇచ్చిన బాధ్యతను ఎంతో ఒర్పుగా,నేర్పుగా నిర్వహించన వ్యక్తి. ఆధ్యాత్మికత అనేది తిరుపతి దేవస్థాన కార్యనిర్వాహణాధికారిగా ఆయన చేపట్టినప్పటి నుండి ఆ శ్రీవేంకటేశ్వరుని చరణాలకు అంకితమైన భక్తుడు.

తిరుపతి దేవస్థాన కార్యనిర్వాహణాధికారిగా ఆయన తిరుమలలో చేసిన అనేక సంస్కరణలు ఆయనకు చెరగని ముద్ర వేశాయి. హిందూమత ధర్మపరిషత్ ట్రస్ట్‌కు ఆయన ఛైర్మన్‌గా హిందూ ధర్మ ప్రచారానికి తుదిశ్వాస వరకు కృషిసలిపారు.

ప్రధాని స్వర్గీయ పి.వి.నరసింహారావుకు పి.ఆర్.కె.ప్రసాదు ప్రధానమంత్రి కార్యాలయ అదనపు కార్యదర్శిగా పనిచేశారు.పి.వితో ఆయనకున్న అనుబంధానికి గుర్తుగా పలు పుస్తకాలు రచించారు. వాటిలో అసలేం జరిగిందంటే... (వాస్తవానికి ఏమి జరిగిందని),సహమ్ కార్తా హరి కార్తా(నేను దూర్ కాదు,హరి ది దూర్),తిరుమల లీలా మురుహం,తిరుమల చరిమరుద్దం అనే రచనలు ఆయనకు మంచి పాపులారిటీ తెచ్చాయి.

పి.వి.ఆర్.కె తండ్రి ఒక పాఠశాల ఉపాధ్యాయుడు. పి.వి.ఆర్.కె.ప్రభుత్వ సివిల్ సర్వీస్ సేవలు అనంతరం కూడా ఆధ్యాత్మికంగా ముఖ్యంగా హిందూమత ప్రచారం, మతోద్ధరణ,సంస్కరణల దిశగా పనిచేశారు.

విశాఖపట్నం ఫోర్ట్ ఛైర్మన్‌గా ఆపోర్టును లాభల బాటకు చేర్చారు.

2017 ఆగష్టు 21వతేది తన 77వ ఏట పి.వి.ఆర్.కె ప్రసాద్ హైదరాబాద్‌లోని ఒక ప్రవేట్ వైద్యశాలలో మరణించారు.

ఎన్నిబాధ్యతలు చేపట్టినా ఆయనకు మంచి గుర్తించి రావడంతోపాటు,ఆయనకు మంచి తృప్తి కలిగించింది మాత్రం తిరుమల తిరుపతి దేవస్థాన కార్యనిర్వాహణాధికారిగానే.ఆయన ఇది పూర్వజన్మ సుకృతంగా భావించారు.తగిన సేవలు అందించారు.

పి.వి.ఆర్.కె.ప్రసాద్ పూర్తి పేరు
పాత్రి వెంకట రామకృష్ణ ప్రసాద్

| | |
|---|---|
| జన్మించినది | : ఆగష్టు 21,1940 |
| మరణించింది | : ఆగష్టు 21,2017 |
| వయసు | : 77సంవత్సరాలు. |
| విద్యార్హత | : మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ ఇన్ ఇంగ్లీషు యల్.యస్.బి., నాగపూర్ యూనివర్శిటి. |
| జీవిత భాగస్వామి | : గోపికా ప్రసద్. |
| సంతానం | : సంజీవ్,మాధవి. |
| ఐ.ఏ.యస్ ఎంపిక | : 1966 |
| తొలిబాధ్యత | : ఖమ్మంజిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి కార్యదర్శి: |

తిరుమల తిరుపతి దేవస్థాన కార్యనిర్వాహణాధికారిగా– 1978–82.

**యజ్ఞోపవీతం పత్రిక**

**ఉన్న ఇంట**

**సకల సౌభాగ్యాలే!**

# బాబుచే 'సూరి'గా ఆప్యాయంగా పిలవబడే 'ఆనందునకి'ది ఘనవిజయమే!



తెలుగు దేశం పార్టీకి,రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాకరమైన నంద్యాల ఎన్నికల్లో సుమారు 20రోజులపాటు నంద్యాల నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి,సుమారు 6వేలఓట్లు కలిగిన బ్రాహ్మణ సామాజికవర్గం నుండి మెజారిటీ ఓట్లను కొల్లగొట్టి, తెలుగుదేశం పార్టీ మెజార్టీకి దోహదపడిందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో కలిసి ఆనందసూరి ప్రచారంలో పాల్గొనడేగాక,అనంతరం ప్రతిరోజు రెండు,ప్రాంతాలను పర్యటించి,బ్రాహ్మణుల అభ్యున్నతికి చంద్రబాబు ఏర్పాటుచేసిన కార్పొరేషన్ దేశ చరిత్రలో సువర్ణాక్షలు లిఖింపబడిందని,ఇప్పటికే రూ. 200కెట్లతో బ్రాహ్మణుల కోసం అనేక పథకాలు ఏర్పాటుజరిగి,బ్రాహ్మణులు అభ్దిపొందుతున్నారని ఆయన ప్రచారం సాగించారు. బ్రాహ్మణులలో విశేష స్పందన కలిగింది.ప్రచార పర్వంలో కార్పొరేషన్ ప్రకాశంజిల్లా కోఆర్డినేటర్ శ్రీమతి కె.కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.నంద్యాల అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన సందర్భంగా ఆనందసూర్యను పలు బ్రాహ్మణ నేతలు,సంఘాలు అభినందలు అందజేశారు.

# టంగుటూరి ప్రకాశంపంతులు జన్మస్థలంలో ఘనంగా జరిగిన జయంతి ఉత్సవాలు



ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులుగారి 145వజయంతి ఉత్సవాలు వారి స్వగ్రామమైన వినోదరాయనిపాలెంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్,రాష్ట్రమంత్రి శిద్ధా రాఘవరావు,యం.యల్.సి.కరణం బలరామకృష్ణమూర్తి,జిల్లా బ్రాహ్మణ కార్పొరేషన్ సభ్యురాలు శ్రీమతి కె.కుసుమకుమారి పాల్గొన్నారు. ఆ యేడాది రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ఘనంగా ప్రకాశం పంతులు జయంతి ఉత్స వాలు జరిగాయి.

# హరిద్వార్‌లో జరిగిన ఏ.ఐ.బి.యఫ్ నూతన కార్యవర్గ ఎన్నికలు!



ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్ ఛైర్మన్ భవర్‌లాల్ శర్మ (రాజస్తాన్),సెక్రటరి జనరల్ డా॥ప్రదీప్‌జియోతి(కేరళ), కోశాధికారి చంద్రశేఖరశర్మ(పంజాబ్), అడ్వయిజరీ బోర్డు సభ్యులు రమేష్‌చంద్రశర్మ(పంజాబ్),డా॥కె.పి.పుత్తురాయ (కర్నాటక),ప్రొఫెసర్ దేవేంద్రశర్మ (జమ్మూకాశ్మీర్), కోట శంకర శర్మ (ఆంధ్రప్రదేశ్), ఉపాధ్యక్షులుగా 24మంది, కార్యదర్శులు 23మంది,మహిళా ఉపాధ్యక్షులు 12మంది, మహిళా సంయుక్తకార్యదర్శులు 12మంది,ఉపాధ్యక్షులు 9మంది,సంయుక్త కార్యదర్శులు 5మంది ఏకగ్రీవంగా ఎన్నికకాబడ్డారు.

# సెప్టెంబర్ 12వ తేదీ నుండి కావేరి పుష్కరాలు ప్రారంభం !




కావేరి నది పుష్కరాలు సెప్టెంబర్ 12వ తేదీ నుండి ప్రారంభమయి 13రోజులపాటు జరుగుతాయి. ఈ నది కేవలం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలోనే కావేరి నది ప్రవహిస్తుంది. స్నానాలు చేసేందుకు ఉపయోగపడే పెద్ద ఘాట్‌లు – శ్రీరంగం, తిరుచిరపల్లి.

పొదుపు అనేది ఒకమంచి ఆదాయం.

# తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పథకాలివి-

**1.వివేకానంద విదేశీ విద్యాపథకం:-**
విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలని అభిలషించే విద్యార్ధుల కోసం ఉద్దేశించిన పథకమిది. ఈ పథకం క్రింద 11నెలలు కోర్సు చదివేవారికి పది లక్షల రూపాయలు, 23 నెలల వరకు కోర్సు చేసేవారికి 15లక్షల రూపాయలు, రెండేళ్ళకు పైబడిచేసే కోర్సుల వారికి రూ.20లక్షలు అందజేస్తారు. ఈ పథకాని క్రింద వచ్చిన 45 దరఖాస్తుల్లో 41దరఖాస్తులు ఆమోదింపబడ్డాయి.

**2.సరస్వతి విద్యా పథకం:-**
ఎస్ ఎస్ సి/ఇంటర్ /డిగ్రి/పి.జి కోర్సులలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన వారికి ఆర్ధిక ప్రోత్సాహకంగా ఈ పథకం రూపొందించబడింది.

**3.పోటీ పరీక్షల కోసం లక్ష్యం పథకం:-**
అన్ని రకాల ఆదాయాలు రూ.6లక్షలలోపు ఉన్న కుటుంబాలకు చెందిన ఉద్యోగార్ధులు పోటీ పరిక్షలకోసం ప్రసిద్ధి చెందిన కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందేందుకు ఆర్ధిక సహాయం అందించడానికి ఉద్దేశించిన పథకమిది.

**4.కళ్యాణ లక్ష్మి,ఆసరా పథకాలు:-**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి,ఆసరా పథకాలు అర్హులైన బ్రాహ్మణ కుటుంబాలకు కూడా పరిషత్ ద్వారా అనువర్తింప చేస్తారు.

**5.సంప్రదాయ విద్యాలయాలకు సహకారం:-**
బ్రాహ్మణ బాలికల విద్యా ప్రయోజనార్ధం ఈ విద్యాసంవత్సరం (2017-18) నుంచి శ్రీకంచికామకోటి పీఠం,హైదరాబాద్‌లో నిర్వహించతలపెట్టిన సంప్రదాయ విద్యాలయానికి వార్షిక వ్యయంలో గరిష్టంగా 50శాతం ఆర్ధిక సహాయంగా అంది స్తారు.

**6.అక్షయ నిధి:-**
సేవానిరతితో ఆర్ధిక తోడ్పాటు అందించే దాతల నుంచి విరా ళాలు ఆహ్వానించేందుకు అక్షయ నిధి పథకాన్ని కూడా ప్రారం భించారు. మొదటి విరాళంగా ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ పరిషత్‌చైర్మన్ డా॥కే.వి.రమణాచారి ఈ అక్షయ నిధికి తన నెలవారి ఫించను ప్రకటించిన రూ.50వేలు ఇతర సభ్యులు ప్రకటించిన మొత్తాలను స్వీకరించాలని నిర్ణయిం చారు.

**7.వాగ్ధేవి పథకం:-**
టోఫెల్ లేదా జిఆర్ఇ లేదా జీ మ్యాట్ లేదా ఐ.ఇ.యల్.టి. యస్.లేదా గేట్ వంటి పరీక్షలను గరిష్టంగా సం॥కి రూ.35వేల వరకుఫీజు రీయింబర్స్ చేయడం ఈ పథకం ఉద్దేశ్యం.ఆన్‌లైన్‌లో దీనికి దరకాస్తులు చేసుకోవాలి.

**8.ప్రతిభావంతులైన బ్రాహ్మణ క్రీడాకారులు, కళాకారులు, చేతివృత్తుల నిపుణులకు పారితోషికం లేదా నగదు అవార్డులు.:-**
బ్రాహ్మణ కులానికి చెందిన క్రీడాకారులు లేదా కళాకా రులు, చేతివృత్తి నిపుణులు తమ రంగాల్లో శిక్షణ పొం దేందుకు అవసరమైన సందర్భాలలో ప్రయాణ ఖర్చులు భరించేందుకు ప్రతిభ ఆదారంగా ఆర్ధిక సహాయం అందింస్తారు. క్రీడాకారులకు,కళాకారులు,చేతివృత్తి నిపుణులకు రాష్ట్రస్థాయిలో పథకాలు,అవార్డులు సాధిస్తే లక్ష రూపాయ లు,జాతీయ లేదా అంతర్జాతీయ స్థాయిలో పథకాలు అవా ర్డులు సాధిస్తే రూ.5లక్షలు ప్రోత్సాహంగా అందజేస్తారు.

**9.బ్రాహ్మణ రచయితలకు,కవులకు సహాయం:-**
యావన్మంది బ్రాహ్మణ రచయితలకు,కవులకు తమ రచన ప్రచురణార్ధం ఒక్కసారికి రూ.50వేలు ఆర్ధిక సహాయం అందిస్తారు.ఇందుకోసం ఏ.రామ్మోహన్ యం.వెంకట రమణ శర్మ,వి.మృత్యుంజయశర్మ,శ్రీమతి సుమలతశర్మలు కాక ఛైర్మన్ నామినేట్ చేసే ఒక సభ్యుడితో నిపుణుల కమిటి ఏర్పడింది.

**10.సామూహిక ఉపనయనాలుఉపనయన సంప్రదాయాన్ని ప్రోత్సహించడం:-**: సామూహిక ఉపనయన కార్యక్రమాలు నిర్వహించే బ్రాహ్మణ **సేవా సంఘాలు,సంస్థలకు ఆర్ధిక సహాయం అందిస్తారు**.ఇవిగాక దారిద్ర్యరేఖకు దిగువకు ఉన్న నిరుపేద బ్రాహ్మణులు మరణిస్తే **అంతిమ సంస్కారాలకు రూ.15వేలు ఆర్ధిక సహాయం** అందజేస్తారు. విప్రహిత బ్రాహ్మణసదన్ కోసం సూర్యాపేట వాస్తవ్యులు డా॥ ఏ.రామయ్య విరాళంగా ప్రకటించిన భూమిలో భవననిర్మాణానికి ఏర్పాట్లు,కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ డైరెక్టర్‌గా కె.కృష్ణారావు నియామకం **పరిషత్ లోగోను రూపొందించారు.**

**ఇవిగాక మరికొన్ని పథకాలు:-**
**ఆరోగ్యపథకం**:తెంగాణాలో బ్రాహ్మణ కుటుంబాల కోసం సరైన ఆరోగ్యభీమా పథకాన్ని సూచించేందుకు డా॥ఎస్. వేణుగోపాలాచారి మెంబర్ కన్వీనర్‌గా సీ.ఎల్.రాజం, పురాణం సతీష్ సభ్యులుగా ఒక కమిటీని నియమించారు. .నేషన్ ఇన్సూరెన్సు కంపెనీ ఇన్సూరెన్సు పథకం నిర్వహిస్తున్నారు. ఈ ఆరోగ్యపథకంలో వార్షిక ఆదాయం రూ.4లక్ష

మిగతా ప్రక్కపేజీలో . . .

దేవుడనేవాడు లేకపోతే ఆయన్ను సృష్టించాల్సిన అవసరం ఉంది.

9వ పేజీ తరువాయి . . .



లు మించని 18-60సం॥ల వయోవర్గం లో కుటుంబ యజ మాని ముగ్గురు కుటుంబ సభ్యుల (3+1)కు రూ.4,900 ప్రీమియంతో ఆరోగ్యపథకం రూపొందిం చారు.ఈ పథకంలో ప్రతి కుటుంబం



ఆన్‌లైన్‌లో వెయ్యి,లేదా ప్రీమియంలో పావు సగం (ఏదితక్కువైతే అది) చెల్లించి భీమా సదుపాయం పొందవచ్చు.

**బ్రాహ్మణుల సంక్షేమం కోసం: –**

సొంతంగాంపెనీలు స్థాపించదలచే వృత్తి నిపుణులు,ఔత్సాహిక యువకుల కోసం ఓ పారిశ్రామిక విధానాన్ని రూపొందించేం దుకు సి.ఎల్.రాజం మెంబర్ కన్వీనర్‌గా పురాణం సతీష్ కుమార్,డా॥సువర్ణ సులోచన సభ్యులుగా ఓ కమిటి నియామకం జరిగింది.ఈ కమిటి బ్రాహ్మణకులానికి చెందిన పారిశ్రామిక వేత్తలకు ఆర్ధిక సహాయం అందించడం జరుగుతుంది.దీనికి కావలసిన అర్హతలు,ఎంపిక విధానాన్ని పరిషత్ వెబ్‌సైట్‌లో పొందుపర్చబడ్డాయి.

**వేదపాఠశాలలకు ఆర్థిక సహాయం:–**

దీనికై బి.శేషగిరిరావు (అలియాస్–భద్రకాళి శేషు) మెంబర్ కన్వీనర్‌గా ఎ.రాంమోహన్, ఎం.వి.రమణశర్మ,మృత్యుం జయ శర్మ,జోషి గోపాలశర్మలను ప్రభుత్వ నియమించింది.రాష్ట్రంలోని వివిధ జిల్లాలో ఉన్న వేద పాఠశాలలను పర్యటించి నివేదిక సమర్పించింది.మొదటి విడతగా 14వేద పాఠశాలలకు ఆర్థిక సహాయం అందిస్తారు.మరిన్ని వివరాలకోసం. . . www.brahminparishad.telangana.gov.in.


# పుష్పగిరి మహాసంస్థానమునందు సంగీత సేవా కార్యక్రమము



కడపజిల్లా వల్లూరు మండలం పుష్పగిరి గ్రామం పుష్పగిరి మహా సంస్థానం నందు ఆగష్టు 20వ తేదీన శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ విద్యా శంకర భారతీస్వామి వారి ఏకాదశ చాతుర్మాస్య దీక్షా సందర్భమున కడప దత్త భక్తులు శ్రీదత్తభజనలు,సాంప్రదాయ కీర్తనలు ఆలాపించడం జరిగింది. తదుపరి స్వామివారి అనుగ్రహ భాషణం,తీర్థప్రసాద వితరణ జరిగింది. ఈకార్యక్రమానికి విచ్చేసిన భక్తులందరికీ పుష్పగిరి మఠములో అన్నప్రసాదం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి సంగీత సాగర సేవా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి కె.వి.సరోజాదేవి మరియు ప్రముఖ గాయని శ్రీమతి వసంతలక్ష్మి వారి శిష్యబృదం పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షునిగా బుద్ధవరపు

**పెద్దతాడేపల్లి :**బ్రాహ్మణ సంఘం జిలా కార్యవర్గ సమావేశాన్ని తాడేపల్లి గూడెం మండలంలోని వెదతాడేపల్లిలోని గాయత్రీ కల్యాణ మండపంలో ఇటీవల నిర్వహించారు. అనంతరం సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులాగా కెఎల్ఎన్. ధనకుమార్ (జంగారెడ్డి గూడెం), జిల్లా అధ్యక్షులాగా బుద్ధవరపు సత్య వెంకట సుబ్బారావు (తాడేపల్లి గూడెం), ప్రధాన కార్యదర్శిగా చల్లా సాయి (భీమవరం)కోశాధికారి కూచిభట్ల ప్రసాద్ (తాళ్లపూడి), స్టీరింగ్ కమిటీ చైర్మన్‌గా పుల్లా భొట్ల వెంకట సూర్యనారాయణ మూర్తిని (తాడేపల్లిగూడెం), కార్యనిర్వాహక అధ్యక్షునిగా గన్నవరపు శ్రీనివాస్ (నరసాపురం), యూత్ విభాగానికి గౌరవ అధ్యక్షునిగా సబ్బివీసు కృష్ణమోహన్ (తాడేపల్లి గూడెం),అధ్యక్షునిగా బొందలపాటి సుబ్రహ్మణ్య శర్మ (కొవ్వూరు), కార్యదర్శిగా చెరుకుపల్లి సంతోష్ (భీమవరం)ను సభ్యులు ఎన్నుకున్నారు ఎన్నికల అధికారిగా చక్రవధానుల రెడ్డప్ప దవేజీ వ్యవహరించారు నూతన కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించారు.



# బ్రాహ్మణౌన్నత్యము

రచన:- శ్రీ మేరికపూడి
సీతాపతిరావు,గుంటూరు


*గత సంచిక తరువాయి. . .*

**వశిష్టుడు-బ్రాహ్మణౌన్నత్యము:-**వశిష్ట మహర్షి గొప్ప తపశ్శాలి- ఆయన ఆశ్రమంలో ఆయన తపస్సు చేసుకొంటూ ఉన్నాడు. ఒకనాడు విశ్వామిత్రుడు వేట నుండి తిరిగి వస్తూ ఆయన ఆశ్రమానికి వచ్చాడు. విశ్వామిత్రుడు రాజు గదా అని నీకు ఆతిధ్యమిస్తానన్నాడు. విశ్వామిత్రుడు నా సైన్యం చాలామంది ఉన్నారు. ఇంతమందికి ఆతిధ్యమెట్లా ఇస్తావన్నాడు. వశిష్టుడు కామధేనువు నడిగి వారికి ఎవరికి ఏది కావాలో అవన్నీ పెట్టించాడు. ఇదంతా చూచిన విశ్వామిత్రుడు కామధేనువును తనకీయమన్నాడు. వశిష్టుడు కాదన్నాడు. బలవంతంగా కామధేనువును పట్టుకుపోయే ప్రయత్నం చేశాడు. వశిష్ఠుని అనుజ్ఞతో కామధేనువు సృష్టించిన సైన్యం విశ్వామిత్రుని సైన్యాన్ని ఓడించింది. విశ్వామిత్రుడు తపశ్శక్తికి మించినదిలేదని భావించి రాజ్యం కొడుకుకు ఇచ్చి అడవులకు వెళ్లి తపస్సు చేసి గొప్ప ఆస్త్ర శస్త్ర సంపద నార్జించి వశిష్ఠుడిమీదకు యుద్ధానికి వచ్చాడు. వశిష్ఠుడు తన బ్రాహ్మణ దండాన్ని ముందుంచుకొని తపస్సు చేస్తున్నాడు. విశ్వామిత్రుడు ప్రయోగించిన అస్త్ర శస్త్రాలన్నీ బ్రహ్మదండం మింగివేసింది. చివరకు బ్రహ్మాస్త్రం ప్రయోగించాడు విశ్వామిత్రుడు. దానిని వశిష్ఠ మహర్షి మింగివేశాడు. దాని శక్తి ఆయనరోమ కూపాల నుండి వెలువడుతున్నది. అప్పటిదాకా అస్త్రములన్నింటిని మింగిన బ్రహ్మదండం శాంతించింది. వశిష్ఠ మహర్షి శరీరము నుండి వెలువడుతున్న బ్రహ్మాస్త్ర ప్రతిఘటన లోకములను మండించేదిగా కనిపించెను. దేవతలందరు వచ్చి వశిష్ఠ మహర్షిని బ్రహ్మాస్త్ర ప్రభావము నుంచి- తన నుండి వెలువడుతున్న శక్తినుంచి- లోకములను కాపాడమని ప్రార్థించగా ఆయన తన శక్తినుపశమింపచేసెను. విశ్వామిత్రుని బ్రహ్మాస్త్రము కూడా వశిష్ఠుని ఏమీ చేయలేకపోవటం చూచి**"ధిక్క్షత్రియబలం-బ్రహ్మతేజోబలంబలం "** ఛీక్షత్రియబలము బ్రాహ్మణ బలమే బలమని భావించి విశ్వామిత్రుడు తిరిగి తపస్సు చేసి తన పుట్టుకకు కారణమైన హవిస్సు శక్తివలన బ్రాహ్మణుడైనాడు. ఇది వశిష్ఠుని తపశ్శక్తి. బ్రహ్మతేజోబలం ఈనాడైనా నియతంగా సంధ్యనాచరిస్తూ తన ధర్మాన్ని తాను పాటించే బ్రాహ్మణునికి ఇబ్బంది ఉండదు గాక ఉండదు.

*మిగతా వచ్చే మాసంలో . . .*

**'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందన వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.**

## వికాస మంత్రాలు



హెచ్చరిక- మన పెంపుడు కుక్క చూపుల ఆధారంగా మనం అద్భుతమైన వారం అనే నమ్మకాన్ని పెంచుకోకూడదు.

## సౌందర్యరహస్యం

0. ఈ లోకంలో అందమైన,అద్భుతమైనవాటిని చూడలేము. కనీసం తాకనైనా తాకలేము.వాటిని హృదయంతో మాత్రమే అనుభూతి చెందగలం అని హెలెన్ కిల్లర్ అంటారు.

0.కన్ఫూషియస్ చెబుతారు. ప్రతిదానికి అందం ఉంది.కానీ ప్రతి ఒక్కరూ దాన్ని చూడలేరు అని.

0. చార్లెస్‌డికెన్స్ మాటల్లో. . . సంతృప్తి మరియు సంతోషాలు గొప్ప సౌందర్యకారకాలు,యవ్వన శోభను రక్షించడంలో దోహద కారులు.ఆనందాన్ని మించిన సౌందర్యసాధకం లేనే లేదు.

0.ఓ మహాకవి అన్నట్లు గులాబీ అందమంతా ఆ పువ్వును రక్షించే ముల్లులోనే ఉంది.

స్నేహితుడ్ని క్షమించడం కన్నా శత్రువునే క్షమించడం చాలా తేలిక.

# ఉపనిషత్కథలు: ఆనందమే బ్రహ్మం



అది ప్రాత:కాల సమయం. గలగలా ప్రవహిస్తున్న గంగానది అలలు చేస్తున్న ధ్వని వినడానికి ఇంపుగా ఉంది. నది మీద నుంచి వచ్చే చల్లటి గాలులు శరీరాన్ని తాకి మనస్సుని చల్లబరిచి వెళుతున్నాయి. తూర్పు దిక్కున ఉదయిస్తున్న సూర్యుడి అరుణ కిరణాలు సూర్యుడి కంటే ముందే ప్రవేశించి ఆకాశాన్ని ఎర్రటి కాంతితో నింపేశాయి. కొంచెం సేపటికే అన్ని వైపులా వ్యాపించిన కిరణాలతో అందాలు సంతరించుకున్న ఆకాశాన్ని చూస్తూ చల్లటి వాతావరణంలో కూర్చున్న భృగు మహర్షి మనస్సు ఉల్లాసంగా ఉంది. ప్రకృతిలో ఉన్న అందాన్ని అనుభవిస్తున్న భృగు మహర్షికి ఒక సందేహం కలిగింది. ఆ సందేహం తీర్చుకోవాలన్న కోరిక కూడా క్షణక్షణానికి పెరిగి పెద్దదవుతోంది.తన కోరికని తండ్రికి చెప్పి అదేమిటో తెలుసుకోవాలని అనుకున్నాడు.

వరుణ మహర్షి కుమారుడు భృగువు. అతడు తండ్రి వరుణుణ్ణి సమీపించి **"భగవాన్ ! బ్రహ్మం అని దేన్ని అంటారు.? దాని స్వరూపం ఎలా ఉంటుందో వివరించి నాకు కలిగిన సందేహాన్ని తీర్చు !"** అని అడిగాడు.

తన కుమారుడు తన దగ్గరకు వచ్చి వినయంగా అడిగిన ప్రశ్న విని చాలా సంతోషపడ్డాడు వరుణ మహర్షి. కుమారుడు అడిగిన ప్రశ్నకి సరైన సమాధానం తను చెప్పగలడు. అయినా చెప్పదలుచుకోలేదు. అడిగిన దానికి వెంటనే సమాధానం చెబితే విద్యార్థి బుద్ధి వికసించదని ఆయన అభిప్రాయం. అలా చేస్తే విద్యార్థి సోమరిగాను, ఇతరుల మీద ఆధారపడే విధంగానూ మారిపోతాడు. విద్యార్థి బుద్ధికి పని చెప్పే అతడి ప్రశ్నకి అతడితోనే జవాబు చెప్పించాలన్నది ఆయన సిద్ధాంతం. దానికి అవసరమైన సహాయాన్ని మాత్రం గురువుగారు అందించాలి. విద్యార్థి స్వయంగా ఆలోచించి తెలుసుకోవడం వల్ల అతడి బుద్ధి వికసిస్తుంది. అందుకే వరుణ మహర్షి కుమారుడి ప్రశ్నకి సూటిగా సమాధానం చెప్పలేదు. బ్రహ్మాన్ని అతడికి అర్థమయ్యేలా వర్ణించి చెప్పకుండా దానికి ఉన్న లక్షణాన్ని మాత్రం చెప్పాడు.

**"ఆహారం, ప్రాణం, కన్ను, చెవి, మనస్సు, వాక్కు ఇవే భగవంతుడు" అన్నాడు. కాని అది విన్న భృగువుకి ఏమీ అర్థం కాలేదు. ఆహారం ప్రాణం భగవంతుడే అవడం ఏమిటి? తనకు కలిగిన సందేహం మరికొంచెం పెరిగింది అనుకున్నాడు. అదంతా గందరగోళంగా అనిపించింది. అతడి పరిస్థితిని చూసి వరుణ మహర్షి మళ్ళీ చెప్పాడు: " ఈ సమస్త సృష్టి దేని నుంచి పుడుతుందో... దేని ఆధారం మీద నిలబడి ఉంటోందో, దేనివల్ల జీవిస్తోందో... చివరికి అది దేనిలో లీనమవుతోందో దానికి సంబంధించిన తత్త్వమే బ్రహ్మం. దాని గురించి నువ్వు ఆలోచించి తెలుసుకో ! "** అన్నాడు.

తండ్రి ఉపదేశాన్ని ఆధారంగా తీసుకుని ఆయన ఆజ్ఞని శిరసా వహిస్తూ భృగువు తపస్సు చేశాడు. ఏకాంతంలో కూర్చుని తన ఆలోచనల్ని ఇతర విషయాల మీదకి పోనీయకుండా తండ్రి చెప్పిన విషయం మీదే దృష్టి పెట్టి ఆలోచించాడు. ఆయన మాటలనే మననం చేసుకున్నాడు. చివరికి ఆహారమే భగవంతుడని, అదే మూలతత్త్వమని అర్థం చేసుకున్నాడు.

ఎందుకంటే, ప్రాణికోటి అన్నం నుంచే పుడుతోంది, అన్నం తినే జీవిస్తోంది. అన్నంలోనే లీనమవుతోంది. నడుస్తున్న కర్మలన్నీ కూడా అన్నం మీదే ఆధారపడి ఉన్నాయి. కాబట్టి తండ్రి చెప్పిన మూలతత్త్వం లేదా బ్రహ్మం అన్నమే అయి ఉంటుంది. అనే నిర్ధారణకి వచ్చాడు.

భృగువు ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత ఆ విషయాన్ని తండ్రికి చెప్పాలని వరుణ మహర్షి దగ్గరికి వెళ్ళాడు. **"తండ్రీ ! మీరు చెప్పినట్టే తపస్సు చేసి, విచారణ చేసి, నేను అన్నమే పరబ్రహ్మం అనే నిర్ణయానికి వచ్చాను. నేను అనుకుంటున్నది నిజమేనా? "** అని అడిగాడు.

భృగువు మాటలు విని వరుణ మహర్షి **" నాయనా ! తపస్సే భగవంతుడు. తపస్సు చేసి ఆ భగవంతుణ్ణి తెలుసుకో"** అన్నాడు. భృగువు మళ్ళీ తపస్సు ప్రారంభించాడు. తండ్రి చెప్పినదాన్ని గురించి ఆలోచిస్తున్నాడు. అన్నమే భగవంతుడు (అన్నమంటే ఇక్కడ పంచభూతాలతో ఏర్పడిన పదార్థం అని అర్థం). అన్నం వల్లే ప్రాణులన్నీ పుడుతున్నాయి. అది లేకపోతే లోకంలో నడుస్తున్న పనులన్నీ ఆగిపోతాయి. కాని, అసలు ప్రాణమే లేకపోతే అన్నంతో ఉపయోగం ఏముంటుంది? పుడుతున్న జీవులన్నీ ప్రాణం వల్లే జీవిస్తున్నాయి. ప్రాణం లేకపోతే జీవులు అన్నం కూడా తినలేవు. అప్పుడు ఆ అన్నం శవాన్ని బ్రతికించలేదు. ఎలాగైనా తినిపిద్దామని బలవంతంగా ప్రాణం లేని జీవి నోటిలోకి పెట్టినా అది లోపలికి వెళ్ళదు. వెళ్ళినా ఆ శరీరానికి ఎటువంటి ప్రయోజనం ఉండదు. ప్రాణం శరీరంలో ఉన్నంతవరకే ఆ శరీరానికి అన్నం వల్ల ఉపయోగం ఉంటుంది. ప్రపంచాన్ని చూడాలన్నా, ప్రపంచంలో జీవించా

మిగతా ప్రక్కపేజీలో . . .

నీవు మంచివాడైతే ఒంటరిగా ఉండక తప్పదు!

**12వ పేజీ తరువాయి . . .**



లన్నా, అన్నాన్ని లోపలికి గ్రహించాలన్నా ప్రాణమే ముఖ్యం అనే నిర్ణయానికి వచ్చి '**ప్రాణమే బ్రహ్మం** ' అనుకున్నాడు. ఆ విషయాన్నే తండ్రికి చెప్పాడు.

వరుణ మహర్షి **"కుమారా ! తపస్సు చేసి బ్రహ్మం గురించి తెలుసుకో, తపస్సే బ్రహ్మం. తపస్సు వల్లే బ్రహ్మాన్ని తెలుసుకోగలవు"** అని చెప్పాడు. ఆయన చెప్పింది విన్న భృగువు ఇప్పటి వరకు నేను తెలుసుకున్నది పూర్తిగా సరైంది కాదు కనుక మళ్ళీ తపస్సు చెయ్యమని చెప్పారు. ఆయన చెప్పినట్టు మళ్ళీ చేస్తాను అనుకుని ఏకాంత ప్రదేశంలో కూర్చుని తపస్సు చెయ్యడం ప్రారంభించాడు.

తపస్సు పూర్తయ్యాక జీవులన్నీ ప్రాణాలమీద ఆధారపడి జీవిస్తున్నా వాళ్ళు చేస్తున్న పనులు మాత్రం వాళ్ళ మనస్సుల మీద ఆధారపడి ఉన్నాయి. మనిషిలో లేదా ప్రాణిలో మనస్సే గనుక లేకపోతే మట్టిబొమ్మతో సమానుడవుతాడు. మనస్సు సూక్ష్మంగా కనిపిస్తున్న ఒక గొప్ప శక్తి. ఈ సృష్టికి కారణమైన పరమేశ్వరుడికి కలిగిన ' **బహుస్యాం**' అనే సంకల్పమే సృష్టికి కారణమైంది. సూక్ష్మమైన మనస్సు అంతటా వ్యాపించి ఉంది. సృష్టి సంకల్పం లేకపోతే ఉనికి, లయం అనే ప్రశ్నే ఉండదు. కనుక, ప్రాణం కంటే మనస్సే గొప్పది. మనస్సు వల్లే ఈ జగత్తు మొత్తం పుడుతోంది. దాని వల్లే వృద్ధిచెందుతుంది. దానిలోని లయమవుతోంది. ఈ విధంగా ఆలోచించి మనస్సే మూలతత్త్వమైన బ్రహ్మం అనే నిర్ణయానికి వచ్చాడు భృగువు. తండ్రి దగ్గరికి వెళ్ళి **"తండ్రీ ! మనస్సే బ్రహ్మం"** అని చెప్పాడు.

కొడుకు చెప్పింది విని వరుణ మహర్షి **"నాయనా ! తపస్సే బ్రహ్మం. తపస్సు చేసి బ్రహ్మాన్ని తెలుసుకో !"** అని మళ్ళీ పంపించాడు. భృగువు మళ్ళీ తపస్సు చెయ్యడం ప్రారంభించాడు. ఏకాంతంలో కూర్చుని ఆలోచిస్తున్నాడు. మనస్సు యొక్క చలనం వాయువు యొక్క చలనంలా ఉంది. వాయువు ఎవరి అధీనంలోనూ ఉండదు. కాని, ప్రాణిలోను, మానవుడిలోను మనస్సుని అధీనంలో ఉంచుకోగలిగే శక్తి ఒకటి ఉంది. ఆ శక్తే బుద్ధి. ఇది మనస్సుకంటే సూక్ష్మమైంది. సందేహం లేకుండా '**బుద్ధే బ్రహ్మ**' అని నిర్ణయించుకుని తండ్రి దగ్గరికి వెళ్ళి **"తండ్రీ ! విజ్ఞానమే బ్రహ్మం అన్నది నా ఉద్దేశ్యం. బ్రహ్మం అంటే ఎవరో మీరే నాకు ఉపదేశించండి !"** అని అడిగాడు. అంతా విని వరుణ మహర్షి **"తపస్సు వల్లనే బ్రహ్మాన్ని తెలుసుకో తపస్సే బ్రహ్మం !"** అన్నాడు.

వరుణ మహర్షి ఉద్దేశ్యం ఏమిటి? భృగువు ఎన్నిసార్లు వచ్చి చెప్పినా మళ్ళీ మళ్ళీ అదే చెప్తున్నాడు. తపస్సే బ్రహ్మం. తపస్సుతో బ్రహ్మాన్ని తెలుసుకో అంటున్నాడు. ఆయన అన్నిసార్లు భృగువుని తిప్పేకంటే తనే ఆ బ్రహ్మం గురించి చెప్పెయ్యచ్చు కదా?ఇలా ఆలోచించడం మన పొరపాటు అవు తుంది. పూర్వీకుల నుంచి మనం నేర్చుకోవలసింది ఇక్కడే ఉంది. పూర్వం గురువులు శిష్యులకి విద్య బోధించిన విధానం. గురుశిష్య సంబంధం గురించి ఒకసారి ఆలోచించాలి. ఇప్పటి విద్యార్థుల విషయం లో ఇది తప్పకుండా మనం వేసుకోవలసిన ప్రశ్నే. ఇప్పటి విద్యార్థుల పరిస్థితి చూస్తే స్వయంగా ఆలో చించి తెలుసుకునే స్థితి లేనే లేదు. నోట్సులు, గైడ్లు చదివించి బట్టీ పట్టించి విద్యార్థులకు ఉన్న బుద్ధిని వికసించనీయ కుండా అణిచివేస్తున్నారు. అందువల్లే విద్యార్థులు మంచి చెడులు తెలుసుకో లేక పైకి కనిపించే మెరుగులు చూసి మురిసిపోతూ వాటిని గుడ్డిగా అనుకరిస్తూ వాటికి దాసోహం అంటున్నారు. సంస్కృతి సంప్రదాయాల్ని మర్చిపోతున్నారు.

కాని, మన పూర్వీకులు అలా కాదు. శిష్యుడు అభివృద్ధిలోకి రావాలనే గురువు కోరేవాడు. అతడి ఉన్నతికి తగిన పరిశ్రమ స్వయంగా విద్యార్థితోనే చేయించేవాడు. అతడి బుద్ధి వికసించడానికి, సామర్థ్యం కలిగి ఉండడానికి తగినట్టుగా చేయూతనిచ్చేవాడు. కేవలం పుస్తకంలో ఉన్నవి మాత్రమే నేర్పించి వదిలెయ్యకుండా, చదువు పూర్తయ్యాక సమాజంలో జీవించడానికి అవసరమైన విషయాలు కూడా తెలియపరిచే వాళ్ళు. శిష్యుణ్ణి సుగుణవంతుడు. సంస్కారవంతుడుగా తీర్చి దిద్దేవాళ్ళు. విద్యార్థి సంస్కారవంతునిగా ఎదగడానికి తగిన పునాది వెయ్యడం కూడా బాధ్యతగా స్వీకరించేవాళ్ళు. శిష్యులు గురువు చెప్పిన విధంగా ఎదిగి, దానికి అనుగుణంగా నడుచుకునేవాళ్ళు. జీవితాన్ని అతి పవిత్రంగాను, నడవడికని ఆదర్శవంతంగాను ఉంచుకున్న గురువుకి ఎదురు చెప్పగల శిష్యుడు ఉండనే ఉండడు. అంటే, అప్పటి గురువులు మొదట తాము ఆచరించి శిష్యులకి చెప్పేవాళ్ళు, కనుకనే శిష్యులు కూడా భక్తి శ్రద్ధలతో గురువు మాట జవదాటక అదే మార్గంలో నడుచుకునేవాళ్ళు.

గురువు స్థానంలో ఉన్న వరుణ మహర్షి తన కుమారుడికి సాధనలో వదలని దీక్ష,శ్రద్ధ, ఆసక్తి కలిగేటట్టు చెయ్యాలనుకున్నాడు. సాధనతో బుద్ధిని వికసింపచేసి తనకు తానుగా

**మిగతా ప్రక్కపేజీలో . . .**

ఎంతగొప్ప దుఖా:నైనా కాలం క్రమేణా తగ్గిస్తుంది.



*13వ పేజీ తరువాయి. .*

శ్రమించి దానిద్వారా ఫలితాన్ని పొందేలా చెయ్యాలనుకున్నాడు. ఆ సంకల్పంతోనే మళ్ళీ మళ్ళీ తపస్సుకు పంపిస్తున్నాడు. తండ్రి తపస్సు చెయ్యమని పంపించినప్పుడల్లా భృగువు మనస్సు లో ఆలోచనాశక్తి, పట్టుదల, దీక్ష పెరి గాయే కాని విసుగు కలగలేదు. భృగువు మళ్ళీ తపస్సు చెయ్యడం ప్రారంభించాడు. ఏకాంతంలో కూర్చుని ఆలోచిస్తున్నాడు. అన్నం, ప్రాణం, మనస్సు, బుద్ధి యొక్క తత్త్వాలు ఒకదానికంటే ఒకటి ఉన్నతమైన తత్త్వాలు జీవులకి ఇవన్నీ అవసరమే. అసలు వీటి అవసరం ఎందుకు? అన్నం వలన ఉపయోగం ఏమిటి? ప్రాణం ఉం డదు ఎందుకు? మనస్సుద్వారా చేసే పనులు బుద్ధికి కలుగు జ్ఞానం దేనికోసం? అని ఇంతకు ముందు దేన్ని బ్రహ్మం అనుకున్నాడో అన్నింటి గురించి మళ్ళీ ఆలోచించాడు.

ఏకాంతంగా కూర్చుని ఇదే విషయాన్ని పదే పదే ఆలోచిస్తూ ఉండగా భృగువు మనస్సులో **'ఆనందంకోసం'** అని తెలిసింది. ప్రాణియొక్క అసలైన స్వరూపం ఆనందం. భృగువు మనస్సులో ఆలోచించి చివరికి ఒక నిర్ణయానికి వచ్చాడు. **ఆనందమే బ్రహ్మం.** ఎందుకంటే ఆనందం నుంచే జీవులు ఉద్భవిస్తున్నాయి. లీనం అవుతున్నాయి.

ఆనందం గురించి ఆలోచించిన కొద్దీ అతడి బుద్ధి, తపస్సు అనబడే అగ్నిచేత సంస్కరించబడి పరిశుద్ధుడై ఆత్మనిష్ఠలో లీనమయ్యాడు. తరువాత ఆనందమే బ్రహ్మమనీ, అదే తన ఆత్మ స్వరూపమనీ ఆత్మానుభవం వల్ల తెలుసుకున్నాడు. ఇక తండ్రిని ప్రశ్నించే అవసరం అతడికి లేదు. తపస్సు చేత కలిగిన ఆ అనుభూతినే

***'ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్ ఆనందాద్ధ్యేవ***<br>
***ఖల్వి మాని భూతిని జాయన్తే ।***<br>
***ఆనందేన జాతని జీవన్తి ఆనందం***<br>
***ప్రయన్త్యభి సంవిశన్తీతి ॥***

ఆనందం వలనే ప్రాణులు పుడుతున్నాయి, జీవిస్తున్నాయి. దానిలోనే లీనమవుతున్నాయి. **ఆనందమే బ్రహ్మం** అని ఈ ఉపనిషత్మంత్రం చెప్తోంది కనుక మనం అందరం కూడా భృగువు చేసినట్టే పట్టుదలతో సాధన చేసి తపస్సు అనబడే అగ్నితో పవిత్రతని పొంది, జ్ఞానం కలిగి ఆనందరూపమైన బ్రహ్మాన్ని గురించి తెలుసు కుందాం.

# రామాయణం తరువాత రామ, లక్ష్మణులు ఎలా స్వర్గస్తులయ్యారో తెలుసా.?



**హి**ందు పురాణాల్లో ప్రముఖమైన రామాయణం గురించి తెలియని భారతీయులు ఉండరు. రాముడి జననం, రాక్షసులను సంహరించడం, సీతను పరిణయమాడడం, అడవు లకు వెళ్ళి వనవాసం చేయడం, రావణుడు సీతను ఎత్తుకెళ్లడం, రాముడు రావణున్ని సంహరించడం. ఇక ఇంతవరకే అందరికీ తెలిసిన రామాయణం. అయితే రాముడు, లక్ష్మణులు తమ అంత్య కాలంలో ఈ లోకాన్ని ఎలా విడిచిపెట్టి వెళ్లారో కొద్ది మందికే తెలుసు.

* సీతమ్మకు వనవాసం అనంతరం కొన్నేళ్లకు రాముడు సీతను అయోధ్యకు తీసుకువచ్చేందుకు ఉపక్రమిస్తాడు. అయితే ఆ సందర్భంలోనూ రాముడు సీతకు అగ్నిప్రవేశం చేయిస్తాడు. దీంతో సీతాదేవి అమితంగా దు:ఖించి ఆ పరీక్షను తిరస్కరిస్తుంది. అదే సమయంలో తన ల్లి భూదేవిని ప్రార్థిస్తూ తనను ఈ లోకం నుంచి తీసుకువెళ్లమని వేడుకుంటుంది. దీంతో భూదేవి ఒక్కసారిగా భూమి చీల్చుకుని పైకి వచ్చి సీతను తనతో తీసుకెళ్తుంది.

* సీత వెళ్ళిపోయాక రాముడు రాజ్యాన్ని పాలిస్తూ లవ, కుశలకు సకల విద్యలు, పరిపాలనా అంశాల్లో తర్ఫీదునిస్తాడు. వారు రాజులుగా రాజ్యాన్ని పాలించే అర్హత వచ్చాక, ఒక రోజు రాముడి వద్దకు యమధర్మ రాజు ఒక రుషి వేషంలో వస్తాడు.

* రామున్ని తీసుకుని కోటలో ఉన్న ఓ గదిలోకి వెళ్తాడు. గదికి కాపలాగా లక్ష్మణున్ని నియమిస్తారు. లోపలికి ఎవరినీ అనుమతించవద్దని సూచిస్తారు.

* అప్పుడు ఆ రుషి (యమ ధర్మరాజు) రాముడితో తనువు చాలించాల్సిన సమయం ఆసన్నమైందని చెబుతాడు. దీనికి అంగీకరించిన రాముడు ఓ శుభ ముహూర్తాన అయోధ్య సమీపంలో ఉన్న సరయూ నదిలోకి వెళ్ళి అంతర్థానమవుతాడు. అక్కడ రాముడి అవతారం నుంచి మళ్లీ విష్ణువు అవతారంలోకి మారిపోతాడు.

* రాముడి అనంతరం లక్ష్మణుడు కూడా అదే నదిలో తన తనువు చాలిస్తాడు. తన నిజరూపమైన శేషనాగు అవతారంలోకి మారిపోతాడు. అలా రాముడు, సీత ,లక్ష్మణుడు ముగ్గురూ తమ అంత్యకాలంలో లోకాన్ని విడిచి వెళ్లిపోతారు.

ఈ కథ గురించి **'పద్మ పురాణం'**లో వివరించబడింది.

మూడురోజులు దాటితే ఏ అతిథి అయినా విసుగు తెప్పిస్తాడు.

# వ్యక్తిత్వ వికాసం

## విధిని మార్చడం సాధ్యమా?

**ఒ**క రాజు తన వీరులతో అరణ్యంలోకి వేటాడడానికి వెళ్ళాడు. ఏదో వింత శబ్దంతో కూస్తున్న ఒక పక్షి రాజు కంటపడింది. రాజు సైనికులలో పక్షి భాష తెలిసిన ఒక సైనికుడు ఉన్నాడు. రాజు ఆ సైనికుణ్ణి పిలిచి **"ఆ పక్షి ఇప్పుడు ఏం చెప్పింది? "** అని ప్రశ్నించాడు. అందుకు ఆ సైనికుడు, **"రాజా ఆ పక్షి మనలను గురించి ఏమీ చెప్పలేదు. ఈ దారిగుండా ఒక రైతు వెళతాడు. అతడు ఈ రోజు పాము కాటుతో మరణిస్తాడని చెప్పింది"** అని జవాబిచ్చాడు.

**'ఈ సైనికుడు చెబుతున్నది నిజమేనా? '**అని రాజు తెలుసుకోగోరాడు. అంతే రాజు, అతడి సైనికులు వేట కార్యక్రమాన్ని కట్టిపెట్టి అక్కడే కాచుకుని ఉండిపోయారు.

వాళ్ళు దాదాపు గంటసేపు అక్కడే నిరీక్షస్తూ ఉండిపోయారు. ఆ తరువాత ఆ దారిగుండా ఒక వ్యక్తి వెళ్ళాడు. అతడి చేతిలో ఒక కొడవలి ఉంది.

ఆ రైతును చూసి రాజు తన సైనికులతో, **"ఆ పక్షి చెప్పిన భవిష్యవాణి ఇప్పుడు సగం నిజమైంది. తక్కిన సగమూ నిజమేనా అన్న విషయం నిర్ధారణ చేసుకోవడానికి మనం ఇక్కడే నిరీక్షించి చూద్దాం"** అని చెప్పాడు.

ఆ ప్రకారం రాజు, సైనికులు ఎక్కడికి పోకుండా అక్కడే ఉండిపోయారు.

సాయంత్రం కావచ్చింది. ఉదయం రాజు చూసిన ఆ రైతు, తన తల మీద ఒక పెద్ద పచ్చగడ్డి మోపును మోసుకొంటూ వస్తున్నాడు. ఆ మోపులో ఒక కొడవలి దూర్చబడి ఉంది.

రైతును చూసిన రాజు, తన పక్కనే ఉన్న సైనికుడితో, " **'నువ్వు ఈ రైతు ఈ రోజు పాము కాటుతో మరణిస్తాడు'** అని చెప్పావు నువ్వు చెప్పినట్టు జరుగుతుందా అని, నేను ఇక్కడే రోజంతా కూర్చుండిపోయాను. అందువల్ల నాకు ఒక రోజు వ్యర్థమైంది.

**"ఇప్పుడ రైతు సజీవుడిగానే తిరిగివస్తున్నాడు పక్షి అబద్ధం చెప్పిందా? లేక నువ్వు నన్ను మోసపుచ్చావా? ఈ రైతు మరణం నుంచి తప్పించుకొన్నాడనడానికి, నువ్వు సరియైన వివరణ ఇవ్వాలి. లేకుంటే కఠిన శిక్షకు గురి కావలసి ఉంటుంది"** అన్నాడు కోపోద్రిక్తుడై

అప్పుడు ఆ సైనికుడు వినయంగా, **"రాజా పక్షి చెప్పింది ఇంతవరకు అబద్ధం కాలేదు రైతు ప్రాణాలతో ఉండడానికి కారణం ఏమిటో నాకూ తెలియడంలేదు. రైతు వెళ్ళిన చోట ఏం జరిగిందో అతణ్ణే పిలిచి అడగండి'** అన్నాడు.

ఇంతలో రైతు, రాజు ఉన్న చోటుకు రానే వచ్చాడు. అప్పుడు మన సైనికుడు, **"మీ నెత్తి మీద ఉన్న పచ్చిక మూటను కింద పడెయ్యండి "** అని రైతును ఉద్దేశించి చెప్పాడు.

రైతు తన తల మీద ఉన్న పచ్చిగడ్డి మూటను కింద పడవేశాడు. గడ్డిమూట కింద పడ్డ వేగానికి దాన్ని కట్టి ఉంచిన తాడు తెగి, గడ్డి అటూ ఇటూ చెల్లాచెదరయింది. అప్పుడు గడ్డిమోపు మధ్యలో కత్తితో ఖండింపబడి చచ్చిన ఒక పాము కనిపించింది.

అది చూసి సైనికుడు, రాజుతో, **"రాజా రైతు ఈ పాము కాటుతో మరణించి ఉండి ఉండాలి అలా జరగకపోవడానికి , రైతు వెళ్ళిన చోట ముఖ్యమైన సంఘటన ఏదన్నా జరిగిందానని అతణ్ణి మీరే విచారించండి"** అని విన్నవించాడు.

అప్పుడు రాజు, రైతుతో, **"ఏమయ్యా, నువ్వు వెళ్ళిన చోట కొత్త సంఘటన ఏదన్నా జరిగిందా? "** అని ప్రశ్నించాడు.

అందుకు ఆ రైతు, **"అయ్యా , నేను వెళ్ళిన చోట ఎలాంటి కొత్త సంఘటనా జరుగలేదు. కాని అక్కడకు ఒక మహాత్ముడు వచ్చాడు. అయనకు నేను సాష్టాంగపడి నమస్కరించాను. ఆయన నన్ను చూసి 'దీర్ఘాయువుతో జీవించు ' అని ఆశీర్వదించారు. ఇదే జరిగింది. అంతే"** అని జవాబిచ్చాడు.


ఈ ఉదంతం విన్న సైనికుడు , రాజుతో, **"రాజా చూశారా ఈ రైతు పాము వాతపడి మరణించి ఉండాలి కాని, ఒక మహాత్ముని దీవెన కారణంగా ఈతడి విధి మారిపోయింది. మహాత్ముల దీవెనకు విధిని మార్చే శక్తి ఉంది"** అని వివరించి చెప్పాడు. రాజు, సైనికుడు ఇచ్చిన వివరణను మనస్ఫూర్తిగా అంగీకరించాడు. అంతేకాక సైనికుడికి , ఆ రైతుకు కానుకలు కూడా ఇచ్చాడు.

చేసినమేలు మరిచిపోవడం కంటే దుర్మార్గం లేదు.

వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం



# ఆధ్యాత్మ రామాయణం



-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై, ప్రముఖాంధ్ర సంపాదకులు.

గతసంచిక తరువాయి. . .

## సుందరాకాండము



వారిలో ఒకతె- నీ **యవ్వనము వృధాయగు చున్నది. రావణుని పొందు పొందిన యెడల అది సఫలమగును'** అని , మరొక రాక్షసి కోపముతో- **ఇంకనూ ఆలసించెదవేల?** సమ్మతించకున్నచో ఇపుడే నీ శరీరమును ఖండఖండములుగా చీల్చగలము అనెను. మరొక రాక్షసి సీతను చంపుటకు కత్తిని తీసెను, ఇంకొక రాక్షసి సీతను మ్రింగునటుల నోటిని బాగా తెరిచెను. ఇవ్విధముగా ప్రతి యొక రాక్షసీ సీతను భయపెట్టు చుండగా-త్రిజటయును ఓ వృద్ధ రాక్షసి **'దుష్ట రాక్షసిగణములారా- వినుడు** -ఇపుడే నాకొక కల వచ్చినది. రోదిస్తున్న సీతను భయపెట్టవలదు. సీతకు నమస్కరింపుడు. ఇపుడే నా స్వప్నమున కమలలోచనుడగు రాముడు, లక్ష్మణునితో కలిసి, శ్వేత ఐరావతమును అధిరోహించి వచ్చి, లంకాపురిని దహించి, రావణ చక్రవర్తిని యుద్ధమున జయించి, సీతను తన వామాంకముపై కూర్చుండబెట్టుకుని పర్వతాగ్రమునకు వెళ్ళినట్టు చూచితిని. రావణుడు తైలమును ఒడలునిండా పులుముకుని, దిగంబరుడై పుత్రపౌత్రాదులతో కపాల మాలలు ధరించి గమయముతో కూడిన హృద్రములో మునకలు వేయుచున్నట్లు కనబడెను. విభీషణుడు మాత్రము రాముని సన్నిధియందు అత్యంతానంద సంభరితుడై, రామపాద సేవ చేయుచూ, భక్తిగలవాడై రామసన్నిధినే ఉన్నట్లు కంటిని. రాముడు రావణుని అవలీలగా అతణ్ణి వంశముతో నాశనము చేసి, లంకానగరమునకు విభీషణుని అధిపతిని చేసి, సీతను తన నగరమునకు గొనిపోయినట్టు ఆ కలనందు కలగంటిని. ఇది నిజము. నిజమైన స్వప్నము వచ్చినదని చెప్పగా, రాక్షసస్త్రీలు భీతులై, భయకంపితులగుచూ ఉదాసీనులైరి. సీత మాత్రం భయకంపిత యగుచూ, చింతిల్లసాగెను.

**'నిక్కముగ ఈ రాక్షస స్త్రీలు నన్ను తప్పక చంపి తినివేయగలరు. నాకు ఏ ఉపాయముచే మరణము సిద్ధించగలదు?** ఇవ్విధముగా జానకి భయవిహ్వాలయై, మరణింప నిశ్చయించుకుని శింశుపా వృక్షశాఖను పట్టుకుని, ఎలుగెత్తి శోకించుచుండెను. ఉరివేసుకుని యైననూ, శరీర త్యాగము చేయుదును, అటు నా స్వామి రాఘవుడు నావంక రాక, ఈ రాక్షస స్త్రీల మధ్య నన్ను నా మనుగడ ఏమగును? నా ఈ దీర్ఘమగు కేశపాశము ఉరివేసుకొనుటకు అనువుగా నున్నదని యత్నించుచుండగా- ఆకుల మాటున ఉన్న హనుమ, మెల్లమెల్లగా జానకి చెవులకు మాత్రము సోకునటుల ఇవ్విధముగా చెప్పతొడగెను:

ఇక్ష్వాకుల వంశమునందు మహానుభావుడగు దశరధుడను రాజు జన్మించెను. ఆయన అయోధ్యకు అధిపతి, ఆయనకు నలుగురు కుమారులు. వారిలో పెద్దవాడగు శ్రీరామచంద్రుడు, పితృవాక్య పాలనమునపై సతి యగు సీత తోనూ,తమ్ముడగు లక్ష్మణునితోనూ దండకారణ్యమునకు వచ్చెను. గౌతమీ తీరము నందలి పంచవటిలో వారు నివసిస్తూండిరి. శ్రీరామచంద్రుడు, లక్ష్మణుడు అక్కడ లేనపుడు మహా పతివ్రతయగు జానకిని, మాయావీ, రాక్షసరాజగు రావణుడు అపహరించెను. అంతట దు:ఖార్తుడైన రాముడు జానకిని అన్వేషించుచు నేల కూలియున్న జటాయువను పక్షిరాజును గాంచి, అతనికి అంత్య సంస్కరణలు కావించి, అతనికి మోక్షమును ప్రసాదించి, సీతను వెదుకుచూ, ఋష్యమూక పర్వతమునకు వచ్చెను. రామునికి సుగ్రీవునితో మైత్రి కలిగెను. సుగ్రీవుని భార్యను అపహరించిన వాలిని సంహరించి, సుగ్రీవునికి వానర రాజ్య పట్టాభీషేక మొనర్చెను, రామునికిచ్చిన మాటను నిలుపుకొనుటకు వానరరాజగు సుగ్రీవుడు సీతాన్వేషణమునకై తన వానర వీరులందర్నీ సమావేశ పరిచి, సమస్త దిక్కులకూ పంపించెను. అందు నేనొకణ్ణీ సుగ్రీవుని మంత్రిని, వానరుడను, సంపాతి మాటలతో శతయోజన విస్తీర్ణమగు సముద్రమును లంఘించి, లంకానగరమునందు కల జానకిని అన్వేషించుచు, క్రమముగ శింశుపా వృక్షము క్రింద దుంఖితయై ఉన్న రామపత్నిజానకీ దేవిని చూచి కృతకృత్యుడనైతిని. ఇట్లు పరమ బుద్ధిశాలిగ, శాంతమూర్తిగ పవన పుత్రుడు తన భాషణమును ముగించెను.

సీతాదేవి మాటలను విని ఆశ్చర్యమొందెను. **'నేను విన్నది వాయు దేవుని పలుకులా? స్వప్నమా?** మన:భ్రాంతియా, ఇదంతయూ వాస్తవమేనా- దు:ఖముతో నాకు నిదుర రావడమేలేదే. కావున ఇది స్వప్నము కాదు. అమృత తుల్యములైన ఈ మధురస పలుకులను ఎవరు వినిపించి యుందురు? ఇది భ్రమయు కాదుకదా? ఇట్టి మధుర వాక్కులను వినిపించిన ప్రియభాషితుడు, భాగ్యశాలి నా ఎదుట దర్శనమిచ్చు గాక' యని అనుచుండగనే ఆకు గుంపులను తొలగించుకుని, హనుమ మెల్లగ సీత ఎదుట నిలచెను. ఊరపిచ్చుక వంటి చిరుదేహంతో,

మిగతా ప్రక్కపేజీలో . . .

16వ పేజీ తరువాయి. . .




ఎఱ్రని ముఖము కలిగి, పట్టువస్త్రము ధరించిన వాడై సీత ముందు చేతులు జోడించి నమస్కరిస్తూ నిలిచెను. అతనిని చూడగానే రావణుడు తిరిగి మాయారూప మున వచ్చెనా? యని జానకి సందేహ పడెను. నన్ను మోహపరుచుటకు వానరాకా రముతో వచ్చి యుండెనా- అని శిరము దించుకుని ఉదాసీనముగ నుండెను.

హనుమ సీతనుద్దేశిస్తూ- **'నీవు శంకించు వాడను కాను తల్లీ! నా యందు గల శంకను వీడుము, నేను పరంధాముడగు కౌసలేంద్రుడైన రాముని బంటును. సుగ్రీవుని మంత్రిని, శుభప్రదా! నేను అఖిలలోక ప్రాణభూతుడగు వాయు పుత్రుడను. ఆంజనేయు డును'** అని కృతజ్ఞతాంజలుడైన హనుమను జూచి- **'నరులకూ వానరులకూ సాంగత్యమెట్ల సిద్ధించినది. నీవు రామచంద్రుని దాసు డవని చెప్పుటెట్లు'** యని జానకి ప్రశ్నించిన తోడనే- **'అమ్మా! శబరిచే చెప్పబడిన శ్రీరాముడు ఋష్యమూక పర్వతము చేరెను,** ఋష్యమూకమునందున్న సుగ్రీవుడు, రామలక్ష్మణులను చూచి భయపడి, రాముని అభిప్రాయమునూ, రాకనూ తెలుసుకుని, రామలక్ష్మణులను తీసుకొని రమ్మని నన్ను పంపించెను. నేను బ్రహ్మచారి రూపమున రాముని సన్నిధికి చేరితిని, రాముని సద్భావమును తెలుసుకుని, వారిరువుర్నీ నా భుజములపై నిడుకొని సుగ్రీవుని కడకుచేర్చి, వారిరువురికీ సఖ్యము కూర్చితిని. వాలి చేత సుగ్రీవుని భార్య కొనిపోబడినది. ఇచ్చిన మాట ప్రకారము రాఘవుడు ఒక్క బాణముతో వాలిని వధించి, సుగ్రీవునికి రాజ్యాభిషేకము చేసెను. అతడు, తల్లీ! నీ అన్వేషణమునకై వానరు లను నలుదిశలకూ పంపి యున్నాడు. నన్ను చూసి రఘునందనుడు సాదరముగ పిలిచి, వాయునందనా, నా కార్యము సర్వమూ నీ యందే ఉన్నది. నా క్షేమమూ, లక్ష్మణుని క్షేమమూ సీతకు తెలియ చేయుము, నా నామాక్షర లిఖితమైన ఈ అంగుళీకమును భద్రముగా సీతకు ఇమ్ము. ఇటుల చెప్పిన రాఘవుడు నాకు తన చేతి నుండి ఉంగరమును తీసి ఇచ్చెను. దేవీ! ఈ అంగుళీకము చూడుము **తల్లీ! ఈ ఉంగ రము రాఘవుడు వ్రేలునుంచి తీసి యిచ్చిన ఉంగ రము'** అంటూ ఆమెకిచ్చి, దూరమునుండే ఆమెకు నమస్కరించెను.

మిగతా వచ్చేసంచికలో. . .

## తెల్లవారిని తరిమిన తెలుగు పద్యం



**భా**రత స్వాతంత్ర్య సంగ్రామంలో తెలుగు వారి సాహిత్యం తెల్లవారికి ముచ్చెమటలు పట్టించింది. వీరవాసరం గ్రామానికి చెందిన జాతీయ కవి చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు రచించిన రచనలు తెలుగు వారిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించింది. స్వాతంత్ర్య సంగ్రామం ఉవ్వెత్తున జరుగుతున్న సమయంలో చిలకమర్తి రచించిన తెలుగు పద్యం ఆంగ్లేయుల వెన్నులో వణుకు పుట్టించింది.

తెల్లవారి టక్కరితనాన్ని చిలకమర్తి ఈ పద్యం ద్వారా ఎండగట్టారు. భారతీయుల సంపదలను తెల్లవారు ఎలా దోచుకుంటున్నారో ఈ పద్యం ద్వారా తెలుగు ప్రజలను తట్టిలేపారు. దేశంలో ఏమి జరుగుతుందో తెలియని సమయంలో చిలకమర్తి **"మనోరమ' 'దేశమాత'** అనే పత్రికలను నడిపారు.వాటి ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలియజేయడం ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేశారు.

*'భరత ఖండంబు చక్కటి పాడియావు*
*హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ*
*తెల్లవారను గడసరి గొల్లవారు*
*పితుకుచున్నారు మూతులు బిగియకట్టి'*

*సేకరణ:* **కొండూరి వేంకట సుబ్రహ్మణ్యం,ఉండి.**

## ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:........................................................

ఊరు:........................................................


మీప్రశ్న:....................................................

.................................................................

.................................................................

పంపినవారి సంతకము.

నైతికత అనేది వ్యక్తి లక్షణం కాదు.సమూహాలకు ఉండే లక్షణం.



# పితృదేవతలు

— సేకరణ: శ్రీమునిగోటి చంద్రశేఖరశర్మ.

**భా**ద్రపద మాసంలోని బహుళపక్షం పితృదేవతలకు ప్రీతిపాత్రమైనకాలం అందుకే దీనిని **'పితృపక్షం'** అంటారు. భాద్రపద బహుళ పాడ్యమి మొదలు అమావాస్య వరకు గల మొత్తం పదిహేనురోజులూ పితృదేవతలకు తర్పన, శ్రాద్ధ విధులకు నిర్వర్తించడం సంతతియొక్క సధర్మం ! ఇలా చేయడం వలన పితృదేవతలకు సంతోషము, సంతృప్తి కలిగి తమ సంతానాన్ని శాంతి సౌఖ్యాలతో, వంశాభివృద్ధితో వర్ధిల్లుమని దీవిస్తారని ప్రామాణిక శాస్త్రగ్రంథాలైన ధర్మసింధు, నిర్ణయసింధు చెబుతున్నాయి. **మరి అట్టి పితృదేవతలెవరు? వారి వృత్తాంతమేమిటి?**

సృష్ట్యాదిలో బ్రహ్మదేవుడు కొంతమంది దేవతలను సృష్టించాడు వారిని తానే సృజించినాడు.వారు పెరిగి పెద్దైయి ప్రయోజనకారులవుతారని ఆశించాడు. కానీ వారలా తయారవలేదు. పైగా నిర్లక్ష్యంగా ప్రవర్తించసాగారు. గనుక తానే సృజించినాడు గనుక తననైనా వారు గౌరవిస్తారని ఆశించాడు. కానీ అలా జరగలేదు.బ్రహ్మ తమ తండ్రియని కూడా యోంచించక ఉదాసీనంగా చూడసాగారు. అట్టి స్థితి బ్రహ్మదేవునికెంతో భాదకల్గించినది ఆ బాధ కోపంగా మారినది. ఆ పట్టరాని కోపంతో వారిని మూర్ఖులు , జ్ఞాన హీనులు కమ్మని శపించాడు. దానితో కనువిప్పు కలిగిన బ్రహ్మపుత్రులు తమ తండ్రి పాదాలమీద పడి క్షమించమని పదే పదే ప్రార్థించినారు.

బిడ్డలమీద గల మమకారంతో బ్రహ్మమెత్తబడి, **"మీకు సంతానం కలిగిన పిమ్మట, వారు పెరిగి పెద్ద వారై మీకు జ్ఞానోపదేశం చేస్తారు. దానితో తిరిగి మీరు జ్ఞానవంతు**"లవుతారని శాపవిమోచనం తెలిపాడు.

ఇది ఇలా ఉండగా, పితృదేవతల జనన కారణమైన ఒక వింత సంఘటన చోటు చేసుకొనింది అదే సమయంలో.. బ్రహ్మదేవుని మానసపుత్రిక సంధ్యాదేవి ఆమె చాలా అందగత్తె .తన కుమార్తె అయిననూ, సంధ్య రూపలావణ్యాదులకు సమ్మోహితుడైన బ్రహ్మదేవుడు ఆమెపై మనస్సు పడ్డాడు. (అందుకే అంటారు **-ఎఱ్ఱదాని మొగం చూడ బ్రహ్మకైన పుట్టు రిమ్మ తెగులని!)** అతడే కాదు, మూర్ఖులైన అతని పుత్రులు కూడా అదేవిథంగా ఆమెను వాధించినారు.

ఆ విచిత్ర స్థితిలో వారి స్వేదం నుండి కొంత మంది పుత్రులు పుట్టారు కాలక్రమేణా వారు పెరిగి పద్దై, విద్యాబుద్ధులు నేర్చినారు.చాలాకాలంగా తమ తండ్రులు జ్ఞానహీనులు గానున్నారని వారికి తెలియవచ్చింది. దానికి చింతించిన వారు తమ తండ్రులను తిరిగి జ్ఞానవంతులుగా చేయాలని తలంచి, వారికి భక్తి, జ్ఞానవైరాగ్య ప్రపంచ తత్త్వాలను బోధించారు. దానితో బ్రహ్మపుత్రులకు జ్ఞానోదయమైనది.

ఆ విధంగా జ్ఞానసంపన్నులైన ఆ తండ్రులు సంతసించి, తమ బిడ్డలతో, **"ఇకనుంచి మీరే మా పితరులు (తండ్రులు)** . ఎందుకంటే -తండ్రులే విధంగా తమ బిడ్డలకు విద్యాబుద్ధులను నేర్పి జ్ఞానవంతులను చేస్తారో, ఆ విధంగా మీరు మమ్ములను జ్ఞానవంతులను చేశారు. చాలా సంతోషం నాయనలారా! అని పలికారు.

(అందుకే తల్లిదండ్రులు తమ బిడ్డలను **'నాయనలారా!'**అని **పిలిచి ముద్దుచేస్తారు** అదే సమయానికి అక్కడకు వచ్చిన బ్రహ్మదేవుడు ఆ సన్నివేశాన్ని చూసి, ఆనందించి, తమ బిడ్డలను జ్ఞానవంతులుగా చేసిన మనుమలతో "మీరు తండ్రులకే తండ్రులుగా మారి, మీ తండ్రులకు విద్యాబుద్ధులను నేర్పినారు గనుక ఇకనుంచి మీరు **'పితృదేవతలు'**గా ప్రసిద్ధులు గాగలరని దీవించి , అంతర్థానమయ్యాడు.

ఇలా బ్రహ్మదేవుని మనుమలు 'పితృదేవతలు ' అయ్యారు. ఆ పితృగణాలు పుట్టకకు కారణమైన సంధ్య **'పితృమాత'** అయినది. బ్రహ్మాండ పురాణము

**ఇక ఈ పితృదేవతలు ఏడు గణాలుగా ఉన్నారు .**

వారు **1)**వైరాజులు **2)**అగ్నిష్వాత్తులు **3)**బర్హిషదులు **4)** సుకాలినులు **5)**హవిష్మంతులు **6)**ఆజ్యపులు **7)**సోమపులు.

– ఏ యాగములూ చేయకుండా పితృత్వం పొందినవారు **-అగ్నిష్వాత్తాది పితరులైనారు.** వీరు మంచీ పుత్రులు. బ్రాహ్మణులకు వీరే పితృదేవతలు.

–కొన్ని యుగములు చేసి పితృత్వం పొందినవారు **'బర్హిషద పితరులైనవారు** వీరు పులస్త్యమహర్షి కుమారులు. వీరు క్షత్రియులకు పితృదేవతలు


–హవిష్మంతుడు **వైశ్యులకు పితృదేవతలు కాగా, సుకాలినులు శూద్రులకు** పితృవేవతలైనారు.

ఈ అగ్నిష్వాత్తాది పితరులే– నిజపితరులైన మన తండ్రి, తాత, ముత్తాతలకు మనమిచ్చుకునే హవిస్సులను (కవ్యము) అందజేస్తారు. పితృదేవతల భార్య స్వధాదేవి. ఈమె సోదరి స్వాహాదేవి. వీరిరువురు బ్రహ్మమానసపుత్రులైన నవబ్రహ్మలతో ఒక్కడైన దక్షప్రజాపతి కుమార్తెలు. వీరి తల్లి వీరిణి స్వధాదేవి ద్వారానే పితృదేవతలకు తర్పణ, శ్రాద్ధాదులు కాలంలో మనం ఇచ్చు నూగులు, నీళ్ళు చేరి వారి ఆకలి దప్పులు తీర్చుతాయి. అందుకే ఆ సమయంలో **'స్వధానమస్తర్పయామి...** అని చెబుతారు.

మిగతా ప్రక్కపేజీలో...

అరాచకం తర్వాత అధ్వాన్నమైనది ప్రభుత్వమే.

18వ పేజీ తరువాయి. . .



వైశాఖమాసంలో సూర్యునికి **'ఆర్యమా '** అని పేరు
ఇతడే పితృదేవతలకు అధిపతి.
ఆ సూర్యుని పుత్రుడైన **వైవస్వతుడే 'శ్రాద్ధదేవుడు'**
ఇక **పితృలోకాధిపతి యమధర్మరాజు.**

ఈనాడు ఈ శరీరంతో మన తాత ముత్తాతలు (పితృదేవతలు) ఇచ్చిన ఆస్తి పాస్తులను, అంతస్తులను అనుభవించుచున్న మనం రాబోవు పితృపక్షాల సమయంలో ఆ పితృదేవతలందరినీ ఓ సారి భక్తితో తలచుకొని పూజించడం కృతాజ్ఞతాసమర్పణమే కదా? ఎందుకంటే రానూ రానూ తల్లిదండ్రుల పేర్లు తప్ప – తాత ముత్తాతల పేర్లు తెలియని పరిస్థితుల్లో మనమున్నాము. కనీసం ఈ మహాలయపక్షం రోజుల్లోనైనా వారిని తలచుకొని, వారి పేర్లను స్మరించుకొని, తరించడానికి 'ఈ'తర్పణము (తృప్తిపరచడము) తప్పక ఉపకరిస్తోందన్న విషయాన్ని విస్మరించకపోవడమే మన కర్తవ్యము.

***"దుర్గతీర్య: పితరౌ రక్షతి సుపుత్ర:"***

తల్లిదండ్రులు దుర్గతి పాలవకుండా కాపాడేవాడే పుత్రుడు.)

## హైందవ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైంది



పాలకొల్లు : హైందవ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతీ హిందువుపై ఉందనీ పరశురామ్ పరివార్ జాతీయ అధ్యక్షుడు ఎ.వి.ఆర్.కె.కిషోర్ అన్నారు. పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో హిందువుల జాగృతిపై ఇటీవల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర మతాల నుంచి హిందూమతాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. గోమాత, హిందు మతాలను కాపాడేందుకే పరశురామ్ పరివార్ ఏర్పడిందన్నారు. జిల్లాలో మొదటిసారిగా పాలకొల్లులో సమావేశం నిర్వహించామన్నారు. ఈ సంస్థ ఆర్ఎస్ఎస్‌కు అనుబంధంగా పనిచేస్తుందని తెలిపారు. 2000 నుంచి మన సనాతన ధర్మంపై ఇతర మతాల దాడులు పెరిగాయన్నారు. పండుగ వచ్చినప్పుడే హిందువులు సంప్రదాయ వస్త్రధారణ చేస్తున్నారని, పాశ్చాత్య సంస్కృతి తగదన్నారు. గో ఆధారిత వ్యవసాయం చేసినప్పుడు మన పూర్వీకులు ఎంతో ఆరోగ్యంగా ఉన్నారన్నారు. సంపద సృష్టించడంలో భాగంగా ఆధునిక వ్యవసాయ రోగులను తయారు చేసిందన్నారు. ప్రతి హిందువు గోవులను పూజించడంతోపాటు పోషించాలన్నారు. గో అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మదిలో ఉద్భవించిన కార్నియా ముక్తిమార్గ్ ద్వారా కంటిచూపు లేనివారికి కంటిచూపు అందించి ఉచిత వైద్యాన్ని పరుశరామ్ పరివార్ చేపడుతుందన్నారు. ఇందుకోసం రూ. 350 కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరుశరామ్ పరివార్ జాతీయ ప్రధాన కార్యదర్శి విష్ణు భట్ల ఈశ్వర్, రాష్ట్ర అధ్యక్షుడు ఫణిశర్మ, గోసంరక్షణ విభాగ రాష్ట్ర అధ్యక్షుడు ఉమాశంకర్, భాపాజా జిల్లా నాయకుడు రావూరి సుధ, పట్టణ కార్యదర్శి జక్కంపూడి కుమార్, నాళం బాబి, కొరగింజల జనార్ధన్, కోరాడ సూరిబాబు, వేరుకొండ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. (కొండూరి వేంకట సుబ్రహ్మణ్యం)



# ఘంటసాల విగ్రహ ఆవిష్కరణ

ఆ మధుర గానం.. అమృతం కన్నా గొప్పది. నగర పరిసరాల్లో కదలిక తీసుకు వచ్చే సంగీత భరితమైన పాటలను మధురంగా విన్పించిన మహా గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు అని పలువురు వ్యక్తులు కొనియాడారు. స్థానిక దొరగారి చెరువు వద్ద సరిగమ సంగీత పరిషత్ ఆధ్వర్యంలో ఇటీవల మధుర గాయకుడి విగ్రహావిష్కరణను ఎమ్మెల్యే వివి. శివరామరాజు చేశారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ ఘంటసాల గీతాలు ఇప్పటికీ పదిలంగానే ఉన్నాయన్నారు. సృష్టి ఉన్నంత వరకూ మహనీయుడి గాత్రం విన్పిస్తూనే ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు విగ్రహ సమన్వయ కర్త మహ్మద్ మదనీ, ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి ప్రసాద్, జెడ్పిటీసీ మన్నే లలితాదేవి, సర్పంచ్ గొంట్లా గణపతి, పరిషత్ అధ్యక్షుడు శింగవరపు కోటేశ్వరరావు, యోగాసనాచార్యులు కందుల సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ యువజన విభాగం నాయకుడు అంబటి రమేశ్, సంగీత పరిషత్ నాయకుడు కొల్లి వెంకన్నబాబు, ఉపసర్పంచ్ షేక్ హుస్సేన్,కొల్లి అప్పారావు, బీజేపీ నాయకుడు వాడపల్లి రాంబాబు, జామి శ్రీనివాస్, చొక్కాపు మహేశ్వరి, అల్లు యామిని, బొబ్బిలి బంగారయ్య, దేవస్థానం చైర్మన్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. (కొండూరి వేంకట సుబ్రహ్మణ్యం)

అలవాటుకంటే శక్తివంతమైంది లేదు.



# శ్రీదుర్గాపూజా సంకల్పం



ఆచమ్య కేశవయస్వాహా–నారాయణయస్వాహా–మాధవాయ స్వాహా–గోవిందాయ నమ:, విష్ణవే నమ:, మధుసూదనాయ నమ:, త్రివిక్రమాయ నమ:, వామనాయ నమ, శ్రీధరాయ నమ:, హృషికేశాయ నమ:, పద్మనాభాయ నమ:, దామోదరాయ నమ:, సంకర్షణాయ నమ:, వాసుదేవాయ నమ:, ప్రద్యుమ్నాయ నమ:, అనిరుద్ధాయ నమ:, పురుషోత్తమాయ నమ:, అధోక్షజాయ నమ:, నారసింహాయ నమ:, అచ్చుతాయ నమ:, జనార్ధనాయ నమ:, ఉపేంద్రాయ నమ:, హరయే నమ:, శ్రీకృష్ణా నమ: మముపాత్త సమస్త దురిత క్షయద్వారా, శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం, శుభేశోభనే ముహూర్తే ఆద్య బ్రహ్మణ ఇత్యాది ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ, అస్మాకం సహకుటుంబానాం క్షేమ స్థైర్య విజాయయాయు రారోగ్యైశ్వర్యాభివృద్ధ్యర్థం ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ధ్యర్థం పుత్ర పౌత్రాభివృద్ధ్యర్థం ఇష్టకామ్యార్థ సిద్ధ్యర్థం మనోవాంచఫల సిద్యర్థ్యం, సమస్త దురితోపశాంత్యర్థ్యం సమస్త మంగళావాప్త్యర్థం, శ్రీ దుర్గాదేవతా ముద్దిశ్య, శ్రీ దుర్గాదేవతా ప్రీత్యర్థం కల్పోకత ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానా వాహనాది షోడశోపచార పూజాం కరిష్యే॥

ఇతి సంకప్య॥ అదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం గణాధిపతి పూజాం కరిష్యే. తదంగ కలశాపూజాం కరిష్యే. కలశం గంధ పుష్పాక్ష తైరభ్యర్చ్య, తస్యోపరి హస్తంనిధాయ,

**శ్లో॥ కలశస్యముఖే విష్ణు: కంఠే రుద్ర: స్సమాశ్రిత:**
**మూలేతత్రస్థితోబ్రహ్మా మద్యేమాతృగణాస్మృతా:।**
**కుక్షౌతుసాగరాస్సర్వే సప్తద్వీపావసుంధరా।**
**ఋుగ్వేదో థ యజుర్వేద స్సామదేదోహ్యథర్వణ:।**
**అంగైశ్చసహితాస్సర్వే కలశాంబుసమాశ్రితా:।**
**ఆయాంతు దేవ పూజార్థం దురితక్షయ కారకా:।**
**శ్లో॥ గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి।**
**నర్మదేసింధుకావేరి జలేస్మిన్ సన్నిధింకురు॥**

*గణపతి పూజ*

మహాగణాధిపతయే నమ: ధ్యాయామి, ఆవాహయామి, ఆసనం సమర్పయామి, పాదయో: పాద్యం సమర్పయామి, హస్తయో: అర్ఘ్యం సమర్పయామి, ఉపవాచక స్నానం సమర్పయామి, స్నానానంతరం ఆచమనీయం సమర్పయామి, వస్త్రం సమర్పయామి, యజ్ఞోపవీతార్థం అక్షతాన్ సమర్పయామి, గంధాన్ ధారయామి, గంధస్యోపరి అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి, పుష్పై:పూజాయామి। ఓం సుముఖాయ నమ: ఓం ఏకదంతాయ నమ: ఓం కపిలాయ నమ: ఓం గజకర్ణి కాయ నమ:, ఓం లంబోదరాయ నమ:, ఓం వికటాయ నమ: ఓం విఘ్నరాజాయ నమ:, ఓం ధూమకేతువే నమ:, ఓం గణాధ్యక్షాయ నమ:, ఓం ఫాలచంద్రాయ నమ:, ఓం గజాననాయ నమ:, ఓం వక్రతుండాయ నమ:, ఓం శూర్పకర్ణాయ నమ: ఓం హేరంబాయ నమ:, ఓం స్కంధపూర్వజాయ నమ:, ఓం గణాధిపతయే నమ: నానావిధ పరిమళ పత్ర పుష్పాణి సమర్పయామి, ధూపమాఘ్రాపయామి, దీపం దర్శయామి, నైవేద్యం సమర్పయామి, ఓం భూర్భు వస్సువ: తత్సవితృవరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియో యోన: ప్రచోదయాత్ దేవసవితు: ప్రసువ సత్యం త్వర్తేవ పరిషించామి, అమృతమస్తు, అమృతో వస్తరణమసి, ఓం ప్రాణాయ స్వాహా, వ్యానాయ స్వాహా, అపానాయస్వాహా, ఉదానాయస్వాహా, సమానాయస్వాహా, బ్రహ్మణే స్వాహా, మహాగణాధిపతయే నమ: యథాభాగం గుడం నివేదయామి, మధ్యే మధ్యే పానీయం సమర్పయామి, నీరాజనం దర్శయామి, మంత్ర పుష్పాంజలిం సమర్పయామి.

**శ్లో॥ వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ।**
**అవిఘ్నం కరుమేదేవ సర్వకార్యేషు సర్వదా॥**


మహాగణాధిపతయే నమ:, ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి, గణాధిపతి:, సుప్రీత స్సుప్రసన్నో వరదోభవతు, మమ ఇష్ట కామ్యార్థ ఫలసిద్దిరస్తు గణాధిపతి ప్రసాదం శిరసా గృహ్ణామి ॥

**ధ్యానం:**

జయ భగవతి దేవి నమో వరదే జయపాప వినాశిని బహుఫలదే।
జయ శుభనిశుంభ కపాలధరే ప్రణమామి తు దేవి నరార్తిహరే॥
జయ దేవి సమస్త శరీరధరే జయచంద్ర దివాకర వక్రవరే।

**మిగతా ప్రక్కపేజీలో . . .**

గొప్పవారికి నిర్దిష్ట లక్ష్యం ఉంటుంది.ఇతరులకు కోరికలు ఉంటాయి.



20వ పేజీ తరువాయి...

జయ మహిష విమర్దిని శూలకరే జయదేవి పితామహ విష్ణునుతే॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: ధ్యాయామి ధ్యానం సమర్పయామి.
ఆవాహనం :
కరుణారస సంపూర్ణాం అరుణాయత లోచనామ్ ।
చరణాశ్రయ సద్భక్తాం దేవీమావాహ యామ్యహమ్॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: ఆవాహయామి
ఆసనం:
ఏహి దేవి గృహాణేశి రత్నసింహాసనం శుభమ్।
చంద్రకాంత మణిస్తంభం సౌవర్ణం సర్వసుందరమ్॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: రత్నఖచిత సింహాసనం సమర్పయామి
పాద్యం:
ఈశాదిదేవ సంసేవ్యే భవ్యే పాద్యం శుభప్రదే।
గంగాది సరిదానీతం సంగృహాణ సురేశ్వరీ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: పాదయో: పాద్యం సమర్పయామి.
అర్ఘ్యం:
లక్ష్మివాణీ ముఖాసేవ్యే దేవి దేవేశ వందితే।
గృహాణార్ఘ్యం మయా దత్తం ప్రణవార్థస్వరూపిణీ ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: హస్తయో: అర్ఘ్యం సమర్పయామి.
ఆచమనీయం:
హ్రీంకారరూప లలితే సర్వభక్తాభివందితే।
గృహాణాచమనం దేవి మయాదత్త మహేశ్వరీ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: ముఖే ఆచమనీయం సమర్పయామి.
పంచామృత స్నానం :
పార్వతి భగవత్యంబ క్షమాశీలే పరాత్పరే ।
శుద్ధసత్త్వ స్వరూపే చ కోపాదిపరివర్జితే ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: పంచామృత స్నానం సమర్పయామి.
శుద్ధోదక స్నానం :
మహేశ్వరి మహామాయే హరిదశ్వాది సేవితే ।
సువర్ణ కలశానీతై: శీతై: స్నాహి జలైశ్శుభై : ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: శుద్ధోదక స్నానం సమర్పయామి.
వస్త్రం :
సకారరూపే సర్వేశి సర్వహంత్రీ సనాతనే ।
సౌవర్ణాంచల సంయుక్తం వస్త్రయుగ్మంచ ధారయ ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: వస్త్రయుగ్మం సమర్పయామి
యజ్ఞోపవీతం :
కకారార్థే కాలహంత్రీ కావితార్థ ప్రదాయినీ ।
యజ్ఞోపవీతం దేవేశి స్వీకురుష్వ మయార్పితమ్ ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: యజ్ఞోపవీతం సమర్పయామి
చందనం:
హకారార్థే హంసగతే హాటకా భరణోజ్జ్వలే ।
చందనం ప్రతిగృహ్ణీష్వ సుగంధ మిశ్రితమ్ ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: దివ్యశ్రీ చందనం సమర్పయామి
అక్షతలు :
లకారాఖ్యే లతాపూజ్యే లయస్థిత్యుద్భవేశ్వరీ ।
అక్షతాన్ సుదివ్యాన్ దేవి గృహాణ కరుణాకరీ ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: అక్షతాన్ సమర్పయామి.
హరిద్ర :
హరిద్రాచ మయానీతా దేవికల్యాణ దాయిని ।
సౌభాగ్య వర్ధనీం నిత్యం గృహాణ శివవల్లభే ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: హరిద్రాం సమర్పయామి
కుంకుమ :
కుంకుమం శోభనం దివ్యం సర్వదా మంగళప్రదమ్ ।
గృహాణేదం మహాదేవి శాంతిరస్తు సదా మమ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: పుష్పై పూజయామి.
వనమాల :
మాలతీ మల్లికాదీని నవాని కుసుమాని చ ।
మహాదేవి ప్రయచ్ఛామి సామాలా ప్రతిగృహ్యతామ్ ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: పుష్పమాలాన్ ధారయామి.
పుష్పం :
హ్రీంకార కుండాగ్ని శిఖే హ్రీంకార శశి చంద్రికే ।
కుందమందార పుష్పౌఘం గృహాణేశ్వరి భాస్వరే ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: పుష్పై పూజయామి

మిగతా ప్రక్కపేజీలో...

# శ్రీ దుర్గాష్టోత్తర శతనామావళి:

ఓం దుర్గాయై నమ:
ఓం శివాయై నమ:
ఓం మహాలక్ష్మై నమ:
ఓం మహాగౌర్యై నమ:
ఓం చండికాయై నమ:
ఓం సర్వలోకేశ్యై నమ:
ఓం సర్వకర్మఫలప్రదాయై నమ:
ఓం సర్వతీర్థమయ్యై నమ:
ఓం పుణ్యాయై నమ:
ఓం దేవయోనయే నమ:
ఓం అయోనిజాయై నమ:
ఓం భూమిజాయై నమ:
ఓం వింధ్యవాసిన్యై నమ:
ఓం తేజోవత్యై నమ:
ఓం మహామాత్రే నమ:
ఓం కోటిసూర్యప్రభాయై నమ:
ఓం దేవతాయై నమ:
ఓం వహ్నిరూపాయే నమ:
ఓం స్వతేజస్యై నమ:
ఓం వర్ణరూపిణ్యై నమ:
ఓం గుణాశ్రయాయై నమ:
ఓం గుణమధ్యాయై నమ:
ఓం గుణత్రయవివర్జితాయై నమ:
ఓం కర్మజ్ఞానప్రదాయై నమ:
ఓం కాంతాయై నమ:
ఓం సర్వసంహారకారిణ్యై నమ:
ఓం ధర్మజ్ఞానాయై నమ:
ఓం ధర్మనిష్ఠాయై నమ:
ఓం సర్వకర్మవివర్జితాయై నమ:
ఓం కామాక్ష్యై నమ:
ఓం కామసంహర్త్యై నమ:
ఓం కామక్రోధవివర్జితాయై నమ:
ఓం శాంకర్యై నమ:
ఓం శాంభవ్యై నమ:
ఓం శాంతాయై నమ:
ఓం బ్రహ్మాండకోటి సంస్థాయై నమ:

ఓం కామిన్యై నమ:
ఓం కమలాలయాయై నమ:
ఓం కాత్యాయన్యై నమ:
ఓం కలాతీతాయై నమ:
ఓం కాలసంహారకారిణ్యై నమ:
ఓం యోగనిష్ఠాయై నమ:
ఓం యోగిగమ్యాయై నమ:
ఓం యోగిధ్యేయాయై నమ:
ఓం తపస్విన్యై నమ:
ఓం జ్ఞానరూపాయై నమ:
ఓం నిరాకారాయై నమ:
ఓం భక్తాభీష్టఫలప్రదాయై నమ:
ఓం భూతాత్మికాయై నమ:
ఓం భూతమాత్రే నమ:
ఓం భూతధారిణ్యై నమ:
ఓం స్వధానారీమధ్యగతాయై నమ:
ఓం షడాధారాదివర్ధిన్యై నమ:
ఓం నిర్గుణాయై నమ:
ఓం ఆధారశక్త్యై నమ:
ఓం అనీశ్వర్యై నమ:
ఓం నిర్గమాయై నమ:
ఓం నిరాకారాయై నమ:
ఓం సర్వగర్వవిమర్దిన్యై నమ:
ఓం సర్వలోక ప్రియాయై నమ:
ఓం వాణ్యై నమ:
ఓం సర్వవిద్యాధిదేవాతాయై నమ:
ఓం పార్వత్యై నమ:
ఓం దేవమాత్రే నమ:
ఓం వనీశాయై నమ:
ఓం చంద్రసూర్యాగ్నిలోచనాయైనమ:
ఓం సుజయాయై నమ:
ఓం జయభూమిష్ఠాయై నమ:
ఓం జాహ్నవ్యై నమ:
ఓం జనపూజితాయై నమ:
ఓం శాస్త్రాయై నమ:
ఓం శాస్త్రమయ్యై నమ:
ఓం నిత్యాయై నమ:

ఓం శుభాయై నమ:
ఓం చంద్రార్ధమస్తకాయై నమ:



ఓం భారత్యై నమ:
ఓం భ్రామర్యై నమ:
ఓం కల్పాయై నమ:
ఓం కరాళ్యై నమ:
ఓం కృష్ణపింగళాయై నమ:
ఓం బ్రాహ్మై నమ:
ఓం నారాయణ్యై నమ:
ఓం రౌద్ర్యై నమ:
ఓం చంద్రామృతపరిస్రుతాయై నమ:
ఓం జ్యేష్ఠాయై నమ:
ఓం ఇందిరాయై నమ:
ఓం మహామాయాయై నమ:
ఓం జగత్సృష్ట్యధికారిణ్యై నమ:
ఓం మోహితాయై నమ:
ఓం అంశుభవాయై నమ:
ఓం శుభ్రాయై నమ:
ఓం సూక్ష్మాయై నమ:
ఓం మాత్రాయై నమ:
ఓం నిరాలసాయై నమ:
ఓం నిమగ్నాయై నమ:
ఓం నీలసంకాశాయై నమ:
ఓం నీత్యానందిన్యై నమ:
ఓం హరాయై నమ:
ఓం పరాయై నమ:
ఓం సర్వజ్ఞానప్రదాయై నమ:
ఓం అనంతాయై నమ:
ఓం సత్యాయై నమ:
ఓం దుర్లభరూపిణ్యై నమ:
ఓం సరస్వత్యై నమ:
ఓం సర్వగతాయై నమ:
ఓం సర్వాభీష్టప్రదాయై నమ:

ఇతి శ్రీ దుర్గాష్టోత్తర శతనామావళి:

ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: నానావిధ పరిమళ పత్ర పుష్పాక్షతాన్ సమర్పయామి

మిగతా ప్రక్కపేజీలో . . .

కీర్తి క్షణికమే కాని అప్రతిష్ట శాశ్వతం.

22వ పేజీ తరువాయి . . .

**ధూపం :**
సకారేఖ్యే సమరసే సకలాగమ సంస్తుతే ।
ధూపం గృహాణ శ్రీదుర్గే పాపం నాశయ పాహిమామ్ ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: ధూపమాఘ్రాపయామి.
**దీపం :**
కకారిణి మహాదేవి కామేశ్వరి సుఖప్రదే ।
దీపం గృహాణ దేవేశి మయాదత్తం మహేశ్వరీ ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: దీపం దర్శయామి.
ధూపదీప అనంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.
**నైవేద్యం :**
రౌద్రాయైచ నమో నిత్యై గౌర్యై ధాత్ర్యై నమో నమ: ।
దుర్గాయై దుర్గాపారాయై సారాయై సర్వకారిణే ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: నైవేద్యం నివేదయామి.
ఓం భూర్భువస్సువ: । తత్సవితుర్వరేణ్యం ।
భర్గోదేవస్య ధీమహి । ధియో యో న: ప్రచోదయాత్ ॥
సత్యం త్వర్తేన పరిషించామి ।అమృతమస్తు
అమృతోపస్తరణమసి స్వాహా ।
ఓం ప్రాణాయస్వాహా । ఓం అపానాయ స్వాహా ।
ఓం వ్యానాయ స్వాహా ।ఓం ఉదానాయస్వాహా ।
ఓం సమనాయ స్వాహా ॥
మధ్యే మధ్యే పానీయం సమర్పయామి,
అమృతాపిధానమసి,
ఉత్తరాపోశనం సమర్పయామి, హస్తౌ ప్రక్షాళయామి.
పాదౌ ప్రక్షాళయామి, ముఖే ఆచమనీయం సమర్పయామి.
**తాంబూలం :**
హ్రీంకారమూర్తే హ్రీంకార సౌధశృంగతధికే ।
తాంబూలం దేవి లలితే గృహాణ కరుణాం కురు ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: తాంబూలం సమర్పయామి.
**నీరాజనం :**
హ్రైంకార రూప లలితే బాలే నీలాలకే శుభే ।
నీరాజనం గృహాణేశి సర్వాభీష్టఫలప్రదమ్ ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: ఆనందమంగళ నీరాజనం
సమర్పయామి.
**మంత్రపుష్పం:**
క్లీంకార రూపే శ్రీ బాలే త్రిపుర సుందరేశ్వరీ ।
మంత్రపుష్పం మయాదత్తం గృహాణామరవందితే ॥
ఓం శ్రీ దుర్గాదైవ్యై నమ: మంత్రపుష్పాణి సమర్పయామి.



**ప్రదక్షిణ నమస్కారం :**
యావికానిచ పాపాని జన్మాంతర కృతాని చ ।
తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే ।
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ।
తస్మాత్ కారుణ్యభావేన రక్షరక్ష మహేశ్వరీ ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి
**పున: పూజ :**
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: ఛత్రం అఛ్చాదయామి
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: చామరం వీజయామి.
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: నృత్యం దర్శయామి
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: గీతం శ్రావయామి
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: అశ్వాన్ ఆరోహయామి.
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: గజాన్ ఆరోహయామి.
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: ఆందోళికాం ఆరోహయామి.
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమ: సమస్త రాజోపచార, దేవోపచార, భక్త్యోపచార పూజాస్సమర్పయామి.

**క్షమా ప్రార్థన :**
ఆవాహనం న జానామి న జానామి విసర్జనమ్ ।
పూజాంచైవ న జానామి క్షమ్యతాం పరమేశ్వరీ ॥
మంత్రహీనం క్రియహీనం భక్తిహీనం సురేశ్వరీ ।
యత్పూజితం మయాదేవి పరిపూర్ణం తదస్తుతే ॥
నమోదేవ్యై మహాదేవ్యై శివాయై సతతం నమ: ।
నమ: ప్రకృత్యై భద్రాయై నియతా: ప్రణతా: స్మృతామ్ ॥
అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజయాచ
భగవతీసర్వాత్మికా శ్రీ దుర్గాదేవీ సుప్రీతా సుప్రసన్నా వరదా భవతు ॥
ఏ తత్ ఫలం శ్రీ దుర్గాదేవ్యర్పణమస్తు
శ్రీ దుర్గాపూజావిధానం సమాప్తం –ఓం శాంతి శ్శాంతి శ్శాంతి:॥

**నవదుర్గలు**
ప్రధమం శైల పుత్రీతి –ద్వితీయం బ్రహ్మచారిణీ।
తృతీయం చంద్రఘంటేతి –కుష్మాండీతి చతుర్థకం।
పంచమం స్కందమాతేతి –షష్టం కాత్యాయనీ తిచ।
సప్తమం కాలరాత్రిశ్చ–మహాగౌరీతి చా ష్టమం ।
నవమం సిద్ధి దాప్రోక్తం –నవదుర్గా: ప్రకీర్తితా:॥
**నవదుర్గలు:** 1)శైలపుత్రి, 2)బ్రహ్మచారిణీ 3)చంద్రఘంట 4)కుష్మాండ దుర్గ 5)స్కందమాత 6)కాత్యాయని 7)కాళరాత్రి 8)మహగౌరి 9)సిద్ధిధాత్రి.

**శైలపుత్రి**
వందే వాంచిత లాభాయ చంద్రార్థకృతశేఖరామ్
వృషారూఢాం శూలధరం శైలపుత్రీం యశస్వినీమ్ ॥

**బ్రహ్మచారిణి**
ధధానా కరపద్మాభ్యాం అక్షమాలకడండలూ।
దేవీ ప్రసీదతు మయి బ్రహ్మచారిణ్యనుత్తమా ॥

మిగతాప్రక్కపేజీలో . . .

ఆనందంగా ఉండేవాడు ఎక్కువ రోజులు జీవిస్తాడు.



23వ పేజీ తరువాయి...

**చంద్రఘంట**

పిండజ ప్రవరారూఢా చండకోపాస్త్ర కైరుత్వా।
ప్రసాదం తనుతే మహ్యం చంద్రఘంటేతి విశ్రుతా ॥

**కూష్మాండ**

సురా సంపూర్ణ కలశం రుధిరాప్లుతమేవ చ।
ధధానా హస్త పద్మాభ్యాం కుష్మాండా శుభదాస్తుమే ॥

**స్కందమాత**

సింహాసనగతా నిత్యం పద్మాశ్రితకరద్వయా ।
శుభదాస్తు సదా దేవి స్కందమాతా యశస్వినీ ॥

**కాత్యాయని**

చంద్ర హాసోజ్జ్వలకరా శార్దూల వరవాహనా ।
కాత్యాయనీ శుభం దాద్యాద్దేవీ దానవఘాతినీ ॥

**కాళరాత్రి**

ఏకవేణీ జపాకర్ణపూరా నగ్నా ఖరాస్థితా।
లంబోష్ఠీకర్ణికాకర్ణీ తైలాభ్యక్త శరీరిణీ ।
వామపాదోల్ల సల్లోహలతా కంటక భూషణా ।
వరమూర్ధధ్వజా కృష్ణా కాళరాత్రిర్భయంకరీ ॥

**మహాగౌరి**

శ్వేతే వృషే సమారుఢా శ్వేతాంబరధరా శుచి:।
మహాగౌరీ శుభం దాద్యాత్ మహాదేవప్రమోదదా ॥

**సిద్ధి ధాత్రి**

సిద్ధ గంధర్వయక్షాద్యై:, అసురై రమరైరపి ।
సేవ్యమానా సదా భూయాత్ సిద్దిదా సిద్ది దాయనీ ॥

**శాంతి మంత్రాలు-**

*ఓం సరేంషాం స్వస్తిర్భవతు,సర్వేషాం శాంతిర్భవతు*
*సర్వేషాం పూర్ణం భవతు,సర్వేషాం మంగళం భవతు ।*
*ఓం సర్వే భవంతు సుఖిన: సర్వేసంతు విరామయా:*
*సర్వే భద్రాణి పశ్యంతు మాకశ్చిత్ దు:ఖ బాగ్భవేత్ ॥*

*ఓం శాన్తా దౌ: పృధివీ,శాన్తా అగ్ని,శాన్తా వాయు*
*శాన్తా మిదమూర్వన్తరిక్షమ్,శాన్తా ఉదన్వ తీరావ:*
*శాన్థా న: స్తన్తోషదీ: శాన్తాం సర్వ భూతాని:*
*శాన్తి: శాన్తిభి: సర్వ శాన్తిభి:*
*ఓం శాంతి: శాంతి: శాంతి:*


చదవండి!

# సాయిసన్నిధి

**బాబా ఆత్మీయుల మాసపత్రిక**

వార్షిచందా రూ. 200/-, విడిప్రతి రూ. 15/-

**చిరునామా: -**

సాయిసన్నిధి,
5/51,శివాలయం వీధి,
మార్కాపురం-523316. ప్రకాశంజిల్లా,
ఆంధ్రప్రదేశ్. సెల్:9966250595.


మార్కాపురంలో మూతపడిన ధన్వంతరి ఫౌండేషన్ 34వశాఖ ప్రారంభోత్సవ సందర్భంలోని ప్రెస్‌లో వచ్చిన వార్త ఇది-

# ధన్వంతరి ఫౌండేషన్‌తో సేవా కార్యక్రమాలు

– మేనేజింగ్ ట్రస్టీ కమలాకర్ శర్మ


**మార్కాపురం:** ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ బి.కమలాకర్ శర్మ తెలిపారు. బ్రాహ్మణ జాగృతి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని శ్రీషిర్డిసాయిబాబా సంస్థాన్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2004లో ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశామని, ఉభయ తెలుగు రాష్ట్రాలు కర్నాటక, మహారాష్ట్ర, ఢిల్లీ, విదేశాల్లో కూడా 33 శాఖలు ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్కాపురంలో 34వ శాఖను ఆదివారం నుంచి ప్రారంభించామన్నారు. బ్రాహ్మణ కుటుంబాలు, సభ్యులు, సంఘాలు, సమైక్యం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు ఉభయ రాష్ట్రాల్లో ఆర్థికంగా వెనుకబడి, విద్యాపరంగా ముందున్న విద్యార్థులకు సుమారు కోటి రూపాయలను స్కాలర్‌షిప్‌ల రూపంలో అందించినట్లు తెలిపారు. వచ్చే



మాట్లాడుతున్న కమలాకర్‌శర్మ

నెలలో మార్కాపురం ప్రాంత పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ లను అందిస్తామన్నారు. సంవత్సర ఆదాయం రెండున్నర లక్ష ల్లోపు ఉండాలన్నారు. వైద్యశిబిరాలు, ఉచిత ఉపనయనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక శిక్షణ సంస్థను ఏర్పాటు చేసి నిరుద్యోగ బ్రాహ్మణ యువతకు స్వయం ఉపాధి ఏర్పాటు చేసేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల్లో వృద్ధాశ్రమాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. అగ్రహారాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్‌కు ఉపయోగపడే అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇటీవల కాలంలో సినీ, ప్రసార మాధ్యమాల్లో బ్రాహ్మణులను కించపరిచేలా చూపుతున్నారని, బ్రాహ్మణ జాగృతి సంస్థ నిరసన కార్యక్రమాలను నిర్వహించిందన్నారు. కేవలం ఓటు బ్యాంక్‌గా రాష్ట్రంలోని పార్టీలు బ్రాహ్మణులను ఉపయోగించుకుంటున్నారన్నారు. జిల్లా కేంద్రాల్లో ధన్వంతరి భవన్‌లను ఏర్పాటు చేసే ఆలోచన ఉందన్నారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ వెన్నెలకంటి సుబ్బారావు, స్థానిక బ్రాహ్మణ సంఘం నాయకులు గోపాలుని హరిహరరావు, ఏవీఎస్ సుబ్బారావు స్వయంపాకుల కోటేశ్వరశర్మ, ఎల్లప్రగడ మధుసూదన శర్మ డాక్టర్ బి.వి.శ్రీనివాసశాస్త్రి, కాసులనాటి ప్రసాద్, గోపాలుని రమేష్, తంగిరాల జగన్నాథ్, కాపులూరి శేషగిరిరావు, పార్థసారధి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మహాలయ అమవాస్య (ఉత్తరాయన -దక్షిణాయన-సంక్రమణ సమయములలో)
# తర్పణ విధానము



ఓం ఆచమ్య-ఓం కేశవాయస్వాహా -నారాయణాయ స్వాహా-మాధవాయ స్వాహా-గోవిం దాయ నమ: - విష్ణవే- మధు సూదనాయ.... త్రివి క్రామాయ....వామనాయ.... శ్రీధరాయ.... హృషీకే శాయ.... పద్మనాభాయ... దామోదరాయ... .సంకర్ష ణాయ...వాసుదేవాయ....ప్రద్యుమ్నాయ.... అనిరుద్ధాయ.... పురుషోత్తమాయ...అధోక్షజాయ... నారసింహాయ...అచ్యు తాయ...జనార్దనాయ...ఉపేంద్రాయ....హరయే ....శ్రీకృష్ణాయ నమ:

**"పవిత్రం దృత్వా"**

(పవిత్రం ధరించి మరల ఆచమనము చేసి క్రింది మంత్రము చదువుకొనవలయును)

**మంత్రము:** పవిత్రవంత: పరివాజమాసతే
పితైషాం ప్రత్నో అభిరక్షతిర్వతమ్
మహస్సముద్రం వరుణస్తిరోదధే
ధీరాఇచ్చేకుర్ధరుణెష్వారభమ్
పవిత్రం తేవితతం బ్రహ్మణస్పతే
ప్రభుర్గాత్రాణి పర్యేషివిశ్వత:
అతప్తతనూర్నతదామో అశ్నుతేశృతాస
ఇద్వహంత స్తత్సమాశత
ప్రాణానాయమ్య-ప్రాణాయమే వినియోగ:
ఉత్తిష్టన్తు భూతపిశాచా: ఏతేభూమి భారకా:
ఏతేసావిరోధేన పిత్రుకర్మ సమారభే
ఓం భూ: ఓం భువ: ఓగ్ంసువ: ఓంమహ: ఓం జన:
ఓం తప: ఓగ్ం సత్యం ఓం తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియో యోన: ప్రచోదయాత్

ఓం ఆపోజ్యోతీరసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్ శ్రీ గోవింద - గోవింద - శ్రీమహావిష్ణోరాజ్ఞయా - ప్రవర్త మానస్య-అద్యబ్రహ్మణ: ద్వితీయపరార్థే- శ్వేతవరాహకల్పే- వైవస్వత మన్వన్తరే-కలియుగే-ప్రథమపాదే జంబూద్వీపే- భరతవర్షే-భరతఖండే।-మేరో:-దక్షణదిగ్భాగే, శ్రీశైలస్య ఆగ్నేయప్రదేశే, కృష్ణాకావేర్యోర్మధ్యప్రదేశ్ (స్వగృహే)(వసతి గృహే)-(భందుగృహే) సమస్తదేవీ బ్రాహ్మణహరిహరసన్నిధౌ, అస్మిన్‌వర్తమాన, వ్యవహారిక చాంద్రమానేన, శ్రీఖర నామసంవ త్సరే - దక్షిణాయనే, వర్షఋతౌ-భాద్రపదమాసే కృష్ణపక్షే అమాయాయాం, పుణ్యావాసర: భౌమవాసర యుక్తాయాం శ్రీ విష్ణునక్షత్ర -శ్రీ విష్ణుయోగ-శ్రీ విష్ణుకరణ ఏవంగుణవిశేషణ విశిష్టాయాం -పుణ్యతిథౌ (ప్రాచీనావీతి) జందెము అపసవ్యముగా చేసుకొని అస్మత్‌పిత్రాది సమస్తపిత్రూణాం అక్షయపుణ్యలోక అవాప్త్యర్థం, మహాలయపక్షే కన్యాగతే సవిత: ఆషాఢ్యాది పంచ అపర పక్షమధ్యే, ప్రయుక్త శ్రాద్ధ ప్రతినిధి సద్యస్తిల తర్పణం కరిష్యే (జందెమును మరల సవ్యముగా చేసుకొనవలయును) అని జలములో కూడిన కలశముపై హస్తంమూసి తీయవలయును. జందెమును మరల అపసవ్యముగా మార్చుకొనవలయును.

**'దక్షిణాభిముఖోభూత్వా'** దక్షిణమువైపుకు తిరిగి కూర్చొనవలయును. (ఒకదర్భను (దర్భస్తంభము) పళ్ళెమునందుంచి, వేరే దర్భ మరియు నూగులు తీసుకొని పిత్రాదులను క్రింది మంత్రముతో ఆవాహన చేసి, దర్భ మరియు నూగులను దర్భస్తంభముమీద వేసి నమస్కరిం చుకొనవలయును.

మంత్రము: ఉశంతస్త్వాహవామహ ఉశంత స్సమిధీమహి
ఉశంనుశత ఆవహపితృన్ హవిషే అత్తవే
(3 పర్యాయములు చెపుట మంచిది)

**తండ్రి**-అస్మత్‌పితరం భారద్వాజస
గోత్రం వేంకటనారాయణప్ప శర్మాణం-వసురూపం స్వధానమస్తర్ప యామి॥

(ఏవంత్రి:)3పర్యాయములు వదలవలయును.

**తాత**-అస్మత్‌పితామహం...
గోత్రాం... శర్మాణం రుద్రరూపం
స్వధానమస్తర్పయామి॥

**ముత్తాత**-అస్మత్‌ప్రపితామహం...
గోత్రాం... శర్మాణం ఆదిత్యరూపం
స్వధానమస్తర్పయామి॥

**తల్లి**- అస్మత్‌మాతరం భారద్వాజస
గోత్రాం... వేంకటసుబ్బమ్మ దాం వసురూపం
స్వధానమస్తర్పయామి॥

**నాయనమ్మ**- అస్మత్‌పితామహీం...
గోత్రాం... దాం రుద్రరూపం
స్వధానమస్తర్పయామి॥

**ఆమె అత్త**-అస్మత్‌ప్రపితామహీం...
గోత్రాం... దాం ఆదిత్యరూపం
స్వధానమస్తర్పయామి॥

**సవతితల్లి**-అస్మత్ సాపత్నీమాతరం...

మిగతా ప్రక్కపేజీలో...

ఎలుకను తరమాడానికి ఇంటిని తగలబెట్టుకోవడం లాంటిది ద్వేషం.



25వ పేజీ తరువాయి . .



గో[త్రాం... దాం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**దత్తుతం[డ్రి**–అస్మత్‌పాలకపితరం...
గో[త్రాం... శర్మాణం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**దత్తుతల్లి**–అస్మత్‌పాలకమాతరం....
గో[త్రాం... దాం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**తల్లియొక్క**
**తం[డ్రి**–అస్మత్‌మాతామహం...
గో[త్రాం... శర్మాణం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**ఆయన తం[డ్రి**–మాతు:పితామహం...
గో[త్రాం... శర్మాణం రు[ద్రరూపం
స్వధానమస్తర్పయామి॥
**ఆయన**
**తం[డ్రి**–మాతు:[ప్రపితామహం...
గో[త్రాం... శర్మాణం ఆదిత్యరూపం
స్వధానమస్తర్పయామి॥
**తల్లియొక్క తల్లి**–మాతామహిం...
గో[త్రాం... దాం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**ఆమె అత్త**–మాతు:పితామహీం...
గో[త్రాం... దాం రు[ద్రరూపం
స్వధానమస్తర్పయామి॥
**ఆమె అత్త**–మాతు:[ప్రపితామహీం...
గో[త్రాం... దాం ఆదిత్యరూపం
స్వధానమస్తర్పయామి॥
**తనభార్య**–ఆత్మపత్నీం...
గో[త్రాం....దాం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**కుమారుడు**–సుతం...
గో[త్రాం... శర్మాణం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**అన్న**–జ్యేష్ఠ[భాతరం...
గో[త్రాం... శర్మాణం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**తమ్ముడు**–కనిష్ఠ[భాతరంర...
గో[త్రాం... శర్మాణం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**పెద్దతం[డ్రి**–జ్యేష్ఠపితృవ్యం...
గో[త్రాం... శర్మాణం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**పినతం[డ్రి**– కనిష్ఠపితృవ్యం...
గో[త్రాం... శర్మాణం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**మేనమామ**–మాతులం...
గో[త్రాం... శర్మాణం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**కూతురు**–దుహితరం...
గో[త్రాం... దాం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**అక్క**–జ్యేష్ఠభగినీం...
గో[త్రాం... దాం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**చెల్లెలు**–కనిష్ఠభగినీం...
గో[త్రాం... దాం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**కుమార్తెకొడుకు**–దౌహి[త్రం...
గో[త్రాం... శర్మాణం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**మేనల్లుడు**–భాగినేయకం...
గో[త్రాం... శర్మాణం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**మేనత్త**–పితృభగినీం...
గో[త్రాం...దాం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**తల్లిసోదరి**–మాతృభగినీం...
గో[త్రాం... దాం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**సభర్తృకాం (లేదా)సపత్నీకం**
**పురుషునికి సపత్నికం [స్త్రీకి సభర్తృకం.**
గో[త్రాం... సపత్నీకం
స్వధానమస్తర్పయామి॥
**అల్లుడు: జామాతరం...**
గో[త్రాం.. శర్మాణం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**తనతోబుట్టువుభర్త**–భావుకం...
గో[త్రాం... శర్మాణం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**కోడలు**–స్నుషాం...
గో[త్రాం... శర్మాణం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**తనభార్యతం[డ్రి**– శ్వశురం....
గో[త్రాం... శర్మాణం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**భార్యతల్లి**– శ్వ[శ్రూం...
గో[త్రాం... దాం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**భార్యసోదరుడు**–స్యాలకం...
గో[త్రాం... శర్మాణం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**గురువు**–గురుం...
గో[త్రాం.... శర్మాణం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**తనను ఆ[శయించినవాడు ఆర్థినం...**
గో[త్రాం... శర్మాణం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**తననుపోషించినవాడు**–స్వామినం....
గో[త్రాం... శర్మాణం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
**విద్యనేర్పినవారు**–ఆచార్యం...
గో[త్రాం... శర్మాణం వసురూపం
స్వధానమస్తర్పయామి॥
***శ్లో॥ యేకేచాస్మత్కులేజాతా***
***అపు[త్రాగో[త్రిణోమృతా:***
***తేగృహ్ణంతుమయాదత్తం సూ[త్రనిప్పీడనోదకం॥***
అని చెప్పి యజ్ఞోపవీతము దండగా వేసుకొని యజ్ఞోపవీతముడులను నీటిలో ముంచి ఆ నీటినీ తర్పణము చేసిన పా[త్రలో పిండవలయును.

ఆరోగ్యం కంటే ఎక్కువ విలువైనది లేదని వివేకి గ్రహించాలి.

# రామాయణంలో వివిధ రకాల పాత్రలు-వాటి విశిష్టత

- శ్రీలక్కరాజు శ్రీనివాసరావు,అద్దంకి.సెల్:9847166751.

## సుగ్రీవుడు

**శ్రీ**రామ కార్యములలో వానరులు ప్రముఖపాత్రను వహించిరి వానర శ్రేష్టుడు, వాలికి సోదరుడు, ఋక్షరజడను వానరుని కుమారుడు సుగ్రీవుడు. ఇద్దరు వ్యక్తుల స్నేహ సంబంధానికి చిహ్నం సుగ్రీవుడు. **శత్రువు శత్రువు మిత్రుడు** "అన్నట్లు రాముని భార్యను నపహరించినవాడు రావణుడు. సుగ్రీవుని భార్యను నపహరించినవాడు వాలి. ఇద్దరు కష్టాలు ఒకటే, సమానములు ఇద్దరూ భార్యావియోగులే . అన్యాయంగా తను సుఖాలను శత్రువులచే కాజేయబడినవారే. కావున ఋష్యమూక పర్వతంపై అన్న వాలి యొక్క భయంతో తల దాచుకొనుచుండిన సుగ్రీవుడికి నొక బలవంతుడైన మిత్రుడు కావలసివచ్చెను. సీతమ్మను వెదకడానికి ఒక నమ్మకమైన, శక్తివంతమైన స్నేహితుడు రాముడికి అవసరమయ్యెను. అందువలన, రామ సుగ్రీవుల మైత్రి అగ్నిసాక్షిగా హనుమంతుడి చొరవతో జరిగెను. ఇతడు సూర్యుని వరం వలన జన్మించినవాడు. వాలి ఇంద్రుని వరం వలన జన్మించెను. వాలి సుగ్రీవుల తల్లి అహల్య. అహల్య గౌతముడి భార్య గౌతముడు ఇంటలేని సమయములో ఇంద్రుడు, సూర్యుడు అహల్యతో రమించిరి. ఫలితముగా ఇరువురు పుత్రులు కల్గిరి. ఈ విషయము తెలిసి గౌతముడు తన కుమారులు కాదని అలకచెంది సముద్రములో పడవేసెను. వారు మర్కట రూపులైరి. వారే వాలి, సుగ్రీవులు. వీరిని ఋక్షవిరజుడు పెంచెను. సుగ్రీవుడు తార, రుమాలను వివాహమాడెను. వాలి కిష్కింధను పాలించబడెను తమ్ముడు అన్నగారి ఎడల అనువర్తనలతో అనుసరించు చుండెను. ఒకనాడు మాయావి అను రాక్షసుడు వాలిని యుద్ధానికి రమ్మని పిలిచెను. వాలి యుద్ధమునకు వెళ్ళెను. వారిరువురు కొట్లాడుకొనుచూ నొక బిలమున ప్రవేశించిరి. వారితోపాటు సుగ్రీవుడు గూడా వెళ్ళి బిలముబైట కాపుకాసెను. ఎన్ని రోజులైనా వాలి తిరిగి రాలేదు. కొన్నాళ్ళకు బిలమునుండి రక్తధారలు బయటకు వచ్చెను. వాలి మరణించేనేమోనని తలంచి, మాయావి బిలమునుండి బయటకు రాకుండనటుల నొక పెద్ద రాయిని అడ్డంపెట్టి, మంత్రుల సలహా మేరకు తిరిగి వెళ్ళెను. కిష్కిందకు మహరాజెయ్యను.కాని వాలి విజయుడై తిరిగి తన రాజ్యానికి తిరిగి వచ్చి రాజుగ అధికారాలు పొందిన తమ్ముడిని చూసి ఉగ్రుడై, వివరాలు చెప్పినా వినక మూర్ఖుడై సోదరుడిని తన్ని పట్టణము నుండి వెడలగొట్టెను. అంతటితో ఊరుకొనక తనభార్యను కూడా వశపర్చుకొని ఆనందంతో రాజ్యం కొనసాగించుచుండెను. అన్నగారి భయంతో ఋక్ష్యమూక పర్వతముపై తలదాచుకోనెను. శ్రీరామ పరిచయం సుగ్రీవుడికి రాజ్యసంపద, భార్య సంయోగం కల్గెను. రాముడు వాలిని సంహరించి కిష్కింధకు రాజును చేసెను. సీతను వెదుకుటలో సుగ్రీవుడు తన సేనావాహినికి చూపి నలుమూలలునుంచి రప్పించి నాల్గు దిక్కులకు పంపెను. హనుమంతుడు, అంగదుడు, జాంబవంతుడు, నలుడను వానర ప్రముఖులు దక్షిణ దిశగా వెళ్ళిరి. సీతజాడను కనుగొనెను.లంకలో ఆశోకవనంలో బంధించబడినట్లుగా రామునికి హనుమ వార్తను తెలిపెను. ఆతర్వాత వానరసేన సముద్రానికి వారధిని నిర్మించెను. యుద్ధకాండలో వానరులందరూ రాక్షససేనను సాహసముతో పోరాడిరి. రావణ సంహారమునకు తోడ్పడెను.సీతారాముల పట్టాభిషేకమునకు అయోధ్యానగరమునకు వెళ్ళి తనివితీరా చూచు వివిధ కానుకలను బహుమతిగా పొంది తిరిగి కిష్కింధకు చేరి,తనవారితో సుఖంగా రాజ్యము ఏలెను. స్నేహధర్మానికి,కర్తవ్య నిర్వహణకు శుగ్రీవుడే గొప్పవాడని తెలియజేయు అద్భుతమైన పాత్రను వాల్మీకి మహర్షి రచించెను.

చరిత్ర సృష్టించేవారికి చరిత్ర వ్రాసే తీరిక ఉండదు.

# మహనీయులు: విజయకృష్ణ గోస్వామి



**గత సంచిక తరువాయి. . .**

**పలికెడిది ఎవరు?**

విజయకృష్ణ గోస్వామి ఇంకా చిన్నపిల్లవాడు. ఒకనాడు ఆ బాలుని వద్దకు కొందరు స్నేహితులు వచ్చి, జమిందార్ ఒక వ్యక్తిని కొడుతున్నారని చెప్పారు. కారణాలు కూడా ఆ స్నేహితులు చెప్పారు- ప్రతి సంవత్సరం కట్టవలసిన పన్నును కట్టలేదని.

విజయకృష్ణ గోస్వామి జమిందారు వ్యక్తిని కొడుతున్న ప్రదేశానికి వెళ్ళాడు. **"నీవు మానవమాత్రుడవేనా? గొడ్డును బాదునట్లు తోటి మానవుని ఎందుకు హింసిస్తున్నావు? నీవు మూర్ఖుడివి"** అన్నాడు విజయకృష్ణ గోస్వామి ఆ జమిందారుతో. ఆ బాలుని క్రోధనేత్రాలతో చూచాడు జమిందారు. బాలుడు భయపడలేదు. జమిందారు కొరడాను పక్కకు పెట్టాడు. **"ఎవరీ బాలుడు?"** అని తన సేవకులను అడిగాడు.**"ప్రభూ! అర్వైచార్యులవారి సంతతివాడు"** అన్నారు విజయకృష్ణ గోస్వామిని గూర్చి. జమిందార్ అ బాలునితో **"నీవునన్ను నిందించావు. దీనికి పరిణామం ఎలా ఉంటుందో తెలుసా? నన్ను నిందించటానికి నీకు ఎంత ధైర్యం"** అన్నాడు. బాలుడు తోణకలేదు.

**"నేను పలికిన పలుకులన్నీ నా లోపలనుండి వచ్చినవి అంతే"** అన్నాడు ధైర్యంగా. జమిందారు అర్థంచేసుకున్నాడు. ఆ మాటలన్నీ ఆ బాలుని అంతరాత్మ నుండి వచ్చిన మాటలని. అప్పటి నుండి క్రూరంగా ప్రవర్తించే జమిందారు మెత్తపడ్డాడు.



**విద్యార్థుల మొదటిసమ్మె**

అది బాల్యంలో జరిగిన సంఘటన. పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది.

విజయకృష్ణ గోస్వామి కలకత్తాలోని మెడికల్ కాలేజీలో చేరాడు. డాక్టర్ బీచర్స్ అనే ఒక ప్రొఫెసర్ ఒక విద్యార్థిని నిందిస్తున్నాడు- **నీవు దొంగవి, దొంగతనం చేశావు** అని ఆ ప్రోఫెసర్ అంతటితో ఊరుకొనలేదు. భారతీయులంతా అంతే అన్నాడు. అంటే భారతీయులంతా దొంగలే అన్నట్లు మాట్లాడుతున్నాడు. విజయకృష్ణ గోస్వామి అంతా తెలుసుకున్నాడు. ప్రొఫెసర్ జాత్యాహంకారాన్ని హర్షించి కూర్చొనలేదు. సమ్మెను మొదలు పెట్టాడు. విద్యార్థులంతా ఏకమయ్యారు. సమ్మె విజయవంతమయింది. ప్రొఫెసర్ దిగివచ్చి తన తప్పిదాన్ని ఒప్పుకున్నాడు. విజయకృష్ణ గోస్వామియే విద్యార్థుల సమ్మెకు భారతదేశంలో శ్రీకారం చుట్టాడు అంటారు.

**కారుణ్యం**

విజయకృష్ణ గోస్వామి తల్లి స్వర్ణమాయి ఆమెపేరుకే కాదు, మనసే బంగారం. ఆమె ఒక సారి బయటకు వెళ్లివస్తోంది. ఒక అనాథ అయిన స్త్రీ తారసపడ్డది ఆ తల్లితో ఆ అనాథస్త్రీ గతంలో వేశ్యావృత్తిలో ఉండేది. నేడు తిండికి బట్టకు కరువైన స్థితిలో అందరినీ యాచిస్తోంది. స్వర్ణమాయి ఆ అనాథస్త్రీ పరిస్థితి కంటనీరు తెప్పించింది. ఇంటికి వెళ్లి తనవెనకున్న 1,2 చీరలలో ఒక చీరను, తాను ఆ పూట తినవలసిన ఆహారాన్ని విజయకృష్ణ గోస్వామిచే పంపింది. గోస్వామి తన తల్లి దయార్ధ హృదయానికి సంతసించాడు. గోస్వామి కూడా తనకు ఉన్న బట్టలను ఏమిలేని బీద వారికి ఇచ్చేసేవాడు. ఈ సంగతి తల్లికి తెలిసింది. చిరిగిన బట్టలను అతుకు వేసి కుట్టి తన కుమారునికి ఇచ్చేది. ఇంకా ఆమె, "నిన్ను శ్యామసుందరుడు కరుణిస్తాడునాయనా. మనం చిరిగిన బట్టలను కుట్టుకుని వేసుకుంటాం. పాపం వారికి అవికూడా లేవు కదా "అని వారిని చూచి జాలిచెందేది.

**తగ్గమేళం :** విజయకృష్ణ గోస్వామికి వివాహం అయింది భార్య పేరు యోగమాయ. ఒకసారి అత్త ,కుమారుడు, కోడలు భోజనానికి కూర్చున్నారు. తల్లి, కుమారడు ముందుగానే భోజనం చేశారు. ఇక కొడలు యోగ మాయ వచ్చి భోజనం చేయాలి. ఆమె ఎదో పనిలో ఉన్నది. ఇంతలో వాకిట్లో **"అమ్మా ఆకలి"**అనే కేక వినిపించింది యోగమాయకు. తాను తినవలసిన భోజనాన్ని ఆ భిచ్చగాడికి పెట్టింది. అత్తగారు ఈ సంఘటనను చూచింది. **"నీవు తినకుండా , బిచ్చగాడికి ఇచ్చావా?**అని అడిగింది కోడల్ని**"ఏంచేసేది ఒక చేతితో ఆహారాన్ని మనకు ఇచ్చిన ఆ భగవానుడే, వేరోక చేతిని చాచి , అన్నం అడిగితే ఇవ్వకుండా నేనెలా ఉండగలను."**అన్నది కోడలు.

ఆ కుటుంబంలో వారంతా ఒకరిని మించిన సుసంపన్నులు వేరోకరు. **ఇంకావుంది....**

జ్ఞాపక శక్తిని వాడుకొనే కొద్దీ పెరుగుతూనే ఉంటుంది.

ఆరోగ్య యజ్ఞం

# ఇలా చేస్తే 10-15 సెకన్లలో గ్యాస్ ట్రబుల్ మాయం! !

ఇప్పుడు గ్యాస్ట్రిక్ ప్రాబ్లం కూడా అత్యంత కామన్ అయిపోయింది. తిన్నది అరిగించుకోవడానికి పడే తంటాలు అన్నీ ఇన్నీ కావు. ఇక ఈ అరుగుదల సమస్యతో మొదలై కడుపులో మంటలు , యాసిడ్స్ రిలీజ్ కావడం, డైజేషన్ ఫంక్షనింగ్ అస్తవ్యస్థంగా మారడం వంటివి జరుగుతున్నాయి. ఆహారం సమయానికి తీసుకోకపోయినా, జీర్ణం కావడినికి ఎక్కువ సమయం పట్టే నాన్ వెజ్, ఫ్రైలు, పప్పు, జంక్ ఫుడ్ వంటివి తీసుకుంటే ఉంటే దీర్ఘకాలంలో గ్యాస్ ట్రబుల్ రావడం గ్యారెంటీ. అందుకే మందుల కంపెనీలు క్షణాల్లో మీ గ్యాస్ ట్రబుల్‌కు చెక్ చెప్పండి అంటూ అనేక ఇంగ్లిష్ మందులు తయారు చేసి వేల కోట్లు వెనకేసుకుంటున్నాయి. మన సాంప్రదాయ వస్తువుల్లోనే ఈ అజీర్తికి, వాయువును అదుపులో ఉంచడానికి అనేక అమూల్యమైన సూచనలున్నాయి. ఆయుర్వేదంలో ఈ సమస్యను సమూలంగా నాశనం చేసే అనేక సూచనలెన్నో చేశారు. ఇంతకూ

***ఇంటిలోని పదార్థాలతో ఈ సమస్యను ఎలా ఎవయిడ్ చేయాలో కింద తెలుసుకుందాం...***

**1.**ఒక గ్లాస్ నీళ్ళలో 1/4 స్పూన్ వాము. కొద్దిగా బ్లాక్ సాల్ట్ వేసి కలిపి దానిని భోజనం తరువాత తీసుకుంటే రిలీఫ్ ఇస్తుంది.

**2.** ఒక బౌల్ లో 1/4 స్పూన్ పసుపు, ఒక స్పూన్ ఉప్పు వేడి నీరు వేసి మిక్స్ చేసి రోజూ తాగితే కొద్ది రోజుల్లోనే సమస్యను అదిగమిస్తారు.

**3.** ఒక గ్లాస్ నీటిలో నిమ్మరసం కలిపి ఉదయాన్నే తీసుకుంటే మంచిది. నిమ్మరసానికి బదులుగా వెనిగర్‌ని వేసుకున్నా మంచి ఫలితం కనిపిస్తుంది.

**4.** అర కప్పు వేడి పాలలో ఒక స్పూన్ దాల్చిన చెక్క పొడి కలిపి తాగిస్తే మంచిది.

**5.** ఒక గ్లాస్ నీటిలో అర స్పూన్ బేకింగ్ పొడి , ఒక స్పూన్ నిమ్మరసం వేసుకుంటే మంచిది. లెమన్ జ్యూస్ తీసుకున్నా కూడా గ్యాస్టిక్ సమస్యకు చెక్ పడుతుంది. రోజులో ఎక్కువగా నీరు తాగితు గ్యాస్టిక్ ప్రాబ్లమ్స్ తగ్గుతాయి.

**6.** ఒక గ్లాస్ వేడి నీటిలో ఒక స్పూన్ తేనె, రెండు స్పూన్ల అల్లం రసం వేసి బాగా కలిపి రోజూ తీసుకుంటే రిలీఫ్ వస్తుంది.

**7.** వేయించి పొడి చేసిన మిరియాలు, లవంగాలు, చిటికెడు వెల్లులి నీటిలో వేసి బాబా మరిగించి వడగట్టి తీసుకుంటే వెంటనే విముక్తి కలుగుతుంది.

# ప్రయాణాల్లో వాంతులు కాకుండా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించాలి

చాలామందికి బస్సు, కారు ప్రయాణాలు పడవు. జర్నీ చేసేప్పుడు వికారంగా, కడుపులో తిప్పినట్టుగా ఉంటుంది. దాని ఫలితంగా వామిటింగ్ కూడా అవుతుంది. ఎక్కువగా తిరుమలకు లేదంటే ఏదన్నా ఘాట్ రోడ్స్‌లో ప్రయాణిస్తున్నప్పుడు ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంటుంది. ఇలా చాలామందికి వాహన ప్రయాణాల సమయంలో వాంతులు అవుతుంటాయి. అలాంటివారు ప్రయాణానికి ముందు కొన్ని చిట్కాలు పాటిస్తే ఈ సమస్యనుండి ఈజీగా బయటపడొచ్చు. ఆ సంగతులేమిటో కింద తెలుసుకుని ఇక నుంచి ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకుని హ్యాపీ జర్నీకి ప్రయత్నం చేద్దాం...

*చిన్న అల్లం ముక్కను బుగ్గన పెట్టుకుంటే వాంతి వచ్చే అవకాశం తగ్గుతుంది.

*అల్లంలో ఉండే కాల్షియం, పాస్ఫరస్, ఐరన్, మెగ్నీషియం, కాపర్, జింక్ వంటివి మన శరీరానికి ఎంతో అవసరమైన పోషకాలు.

*వక్కపొడి లాంటిది చప్పరిస్తున్న కూడా ఈ ఫీలింగ్ నుండి బయటపడొచ్చు.

*నిమ్మకాయను ముక్కు దగ్గర పెట్టుకుని వాసన పీలుస్తుంటే కూడా ఈ సమస్యను తగ్గించుకోవచ్చు.

*లవంగాలు,సోంపు లాంటివి కూడా దవడకు పెట్టుకుని చప్పరిస్తున్న కూడా వాంటింగ్ సెన్సేషన్ తగ్గుతుంది.

*మరీ ముఖ్యంగా బస్‌లో కానీ, కార్లో కానీ ప్రయాణించేప్పుడు ముందు సీట్లో కూర్చుని మన దృష్టి కూడా స్ట్రెయిట్‌గా చూసినట్టయితే వామిటింగ్ సెన్సేషన్ నుండి తప్పించుకోవచ్చు

మహిళా పేజి

# నెలసరి (పీరియడ్స్) టైంకు రావాలంటే ఇలా చేయాలి!!

మారిన లైఫ్ స్టయిల్‌తో ఎన్నో అనారోగ్యాలు, రుగ్మతలు వస్తున్నట్లే ఆడవాళ్ళకు రుతుక్రమం (పీరియడ్స్)టైం ప్రకారం రావడం లేదు. ప్రతి నెలా ఖచ్చితమైన సమయానికి ఈ శారీరక జీవ ప్రక్రియ జరగకుంటే ఎన్నో సమస్యలొస్తాయి. పలు రకాల అనారోగ్యాలకు దారితీస్తాయి. అవి దీర్ఘకాలంలో వారి జీవిత కాలాన్ని కూడా ప్రభావితం చేస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఇలా నెలసరి క్రమంగా రాకపోవడానికి హార్మోన్ల ఇన్ బ్యాలెన్స్ (అసమతుల్యం), సరైన పోషక పదార్థాలు తీసుకోకపోవడం, ఉక్కిరి బిక్కిరి అయ్యే పని ఒత్తిడి, ఆందోళన, చిరాకు.. తదితర అంశాలు నెలసరి టైం టేబుల్ ను డిస్టర్బ్ చేస్తున్నాయి. లేట్‌గా వచ్చే పీరియడ్స్‌ని సమయానికి రావడానికి దాల్చిన చెక్క ఎంతో దోహదం చేస్తుంది. ఒక గ్లాస్ పాలల్లో అరస్పూన్ దాల్చినచెక్క పొడిని కలుపుకుని కొద్ది రోజులపాటు తాగితే నెలసరి సరైన సమయానికి వస్తుంది. ఇది ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇంకా దీనికి ఎన్నో అద్భుతమైన చిట్కాలున్నాయి. వాటిని కింద చూద్దాం...

* నువ్వులను దోరగా వేయించి పొడి చేసి దాన్ని ఒక గాజు సీసాలో గాలిపోకుండా మూత పెట్టుకొని భద్రపరచుకోవాలి. పిరియడ్స్ వచ్చే పదిహేను రోజుల ముందు నుంచి రెండు స్పూన్ల పొడిలో కొంచెం బెల్లం కలుపుకుని రోజూ తినటం వల్ల హార్మోన్స్ బ్యాలెన్సు అవుతాయి. నెలసరి సరైన సమయానికి వస్తుంది. ఇలా రెండు నెలలపాటు తీసుకోవడం వల్ల శరీరంలో వేడి పెరిగి నెలసరి క్రమంగా వస్తుంది.

*క్యారెట్ జ్యూస్ ప్రతిరోజూ తాగడం వల్ల రక్తహీనత ఉన్నవారికి అది తగ్గి నెలసరి సమయానికి వస్తుంది. ఒక కప్పు నీటిలో రెండు టీ స్పూన్ల ధనియాలు వేసి మరిగించి గోరువెచ్చగా అయిన తరువాత తాగాలి. ఇలా కొన్ని వారాల పాటు తాగడం వల్ల నెలసరి సరైన సమయానికి వస్తుంది.

* కలబందను జుట్టు, చర్మ సౌందర్యం కోసం వాడుతాం. కానీ ప్రతిరోజూ రెండు టీ స్పూన్ల కలబంద గుజ్జులో ఒక టీ స్పూన్ తేనె కలుపుకుని తీసుకుంటే హార్మోన్ల హెచ్చుతగ్గులు లేకుండా పోయి నెలసరి సమయానికి వస్తుంది.


**యజ్ఞోపవీతం వివాహబంధం -5**

విడుదల అయ్యింది





వెల రూ.300/- తెలుగులో వధూవరుల వివరాలు కలవు.మ (డి.టి.డి.సి కొరియర్‌లో) పంపబడుతుంది.


నీమీద వేసిన నింద నిజమైతే తప్పు సరిదిద్దుకో,అబద్ధమైతే నవ్వేసి ఊరుకో!

## వినియోగదారుడా! తెలుసుకో!

**పావుగంట చాలు .. మీ ఆధార్ లో తప్పులుంటే పోస్టాఫీసులో ఇలా సరిచేసుకోవచ్చు!!**

ఆధార్ కార్డులో తప్పులుంటే వాటిని ఎక్కడ సరిచేసుకోవాలో తెలియక చాలా మంది తెగ టెన్షన్ పడుతుంటారు. ఓ కార్డులో ఒకలా, మరొక కార్డులో మరొకలా డీటెయిల్స్ ఉంటే అనేక ప్రభుత్వ పథకాలు, బ్యాంకు అకౌంట్లు, పాస్ పోర్టు వంటి చోట్ల చాలా ఇబ్బందులు ఎదురవుతుంటాయి. దీంతో ఇప్పుడు అన్నింటికీ ఆధారమైపోయిన ఆధార్‌లో తప్పులను ఎలా సరిదిద్దుకోవాలో అనుకునే వారికి.. ప్రభుత్వం ఓ సులువైన అవకాశం కల్పించింది. పోస్టాఫీసుల్లోనే సింపుల్‌గా ఆధార్ ను ఎడిట్ చేసుకోవచ్చు. 15 నిమిషాల్లో అప్‌డేట్ చేసేస్తారు. 24 గంటల్లో డౌన్ లోడ్ చేసుకోవచ్చు. 15 రోజుల్లో ఒరిజినల్ కార్డు తెచ్చుకోవచ్చు. ఆధార్ అప్‌డేషన్‌కు రూ.25 వసూలు చేస్తారు. అంతేకాదు.. బయోమెట్రిక్‌కు రూ. 25, కొత్తగా జనరేట్ కోసం రూ 50 వసూలు చేస్తారు. ఆధార్ సంస్థ ఇండియన్ పోస్టల్ డిపార్ట్‌మెంట్‌తో దేశ వ్యాప్తంగా ఈ సర్వీసు ఇచ్చేందుకు ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలోని హెడ్ పోస్టాఫీసుల్లో ఆధార్ అప్‌డేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే హైదరాబాద్‌లోని పాతబస్తీలోని జూబ్లీ హెడ్ పోస్టాఫీసులో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రంలో ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టగా, మిగతా పోస్టాఫీసుల్లో ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 1 నుంచి జిల్లా కేంద్రాలు, నగరాలు, పట్టణాల్లోని అని సబ్ పోస్టాఫీసుల్లో కేంద్రాలు ప్రారంభించే విధంగా తపాలా శాఖ చర్యలు చేపట్టింది. తపాలా శాఖ సిబ్బందికి ఆధార్ నమోదు, అప్‌డేషన్‌పై యూ ఐడీఏఐచే శిక్షణ ఇప్పించారు. ప్రధాన పోస్టాఫీసుల్లో త్వరలో ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే బయోమెట్రిక్ డివైజ్‌ల కోసం చెన్నై కు చెందిన సంస్థతో టెండర్ ప్రక్రియ పూర్తి చేశారు.

***ఏటీఎం స్లిప్ పడేస్తున్నారా? ఇది చదివితే ఇక ఆ పని చేయరు?***

ఇప్పుడు మన జీవితంలో ఏటిఎం కూడా భాగమై పోయింది. మోడిగారి పుణ్యమాని ఇక ఏటిఎం సెంటర్‌కు వెళ్లకుండా పని అయ్యేట్టులేదు. అంతా డిజిటల్ పేమెంట్లే అంటున్నారు కాబట్టి డబ్బులు తీయడం. వేయడం ట్రాన్స్‌ఫర్ చేయడం. షాపింగ్‌లో స్వైపింగ్ చేయడం. అన్నీ ఏటీఎం ద్వారానే జరిగిపోతున్నాయి. అయితే ఇలా ఏటీఎం స్వైపింగ్ మిషన్ నుంచి ట్రాన్సాక్షన్ చేసిన ప్రతిసారీ మనం నిర్లక్ష్యంతోనే, తెలియనితనంతోనే ఓ పొరపాటు చేస్తున్నాం ఇప్పుడు అదే నేరగాళ్లకు ఆయుధంగా మారిపోతుంది. అందుకే దీనిపై పోలీసులు హెచ్చరికలు చేస్తున్నారు. అదేంటో వివరంగా తెలుసుకుందాం.

*నగదు తీయడం, వేయడం, బ్యాలెన్స్ చూడడం అయిపోయాక ఏటీఎం నుంచి మనకు ఓ రశీదు వస్తుంది. అది మనకెందుకు పనికొస్తుందిలే అని పడేస్తున్నారా? అయితే మీరు నేరగాళ్లకు ఓ ఆయుధం ఇచ్చినట్టే.

*ఆ రిసిప్ట ద్వారా హ్యాకర్స్ మీ ఎకౌంట్‌లోకి యాక్సెస్ అయిపోతారు. అందులో ఉన్న వివరాలతో లాగిన్ కావడం ద్వారా డీ కోడ్ చేసి మీ ఎకౌంట్ ఉన్న డబ్బు మొత్తాన్ని కాజేస్తారు.

*ఏటీఎం నుంచి డబ్బులు తీసేప్పుడు ఏదైనా సాంకేతిక సమస్య ఏర్పడితే. ఆ రశీదే మీరు బ్యాంకులోకి వెళ్లి డబ్బులు రికవరీ చేసుకునేందుకు ఆధారం అవుతుంది.

*ఎందుకంటే మీకు నష్టం జరిగినప్పుడు బ్యాంకర్లు మొదటిగా అడిగేది ట్రాన్సాక్షన్ నంబర్. అది లేనిదే కంప్లయింట్ తీసుకోవడం కష్టమవుతుంది.

*ఇటీవల ఏటీఎంలలో మాటువేసి డబ్బులు కొట్టేస్తున్న దొంగలు ముందుగా పడేసిన రశీదులు అబ్జర్వ్ చేస్తున్నారు. అత్యధిక మొత్తాలు ఉన్నవాళ్లు మరోసారి ఏటీఎంకు ఎప్పుడు వస్తారో చూసి దాడిచేసి మరీ బలవంతంగా డ్రా చేయించుకుని నగదు దోచుకెళ్తున్నారు.

*కొందరు చింపి పడేస్తుంటారు. అలా కూడా చేయకూడదని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

*మీకు ఆ రిసిప్ట ఎందుకులే అనే ఆలోచన ఉంటే. అసలు డ్రా చేసేప్పుడు రశీదుకు నో అప్షన్ కొట్టేస్తే సరిపోతుంది. ఈ విలువైన సమాచారాన్ని పది మందికి తెలియజేయండి.

**డబ్బు కంటే విలువైనది జీవితంలో చాలా ఉన్నాయి.**

# విద్యా,ఉద్యోగ సమాచారం

## తెలంగాణాలో కొత్త నోటిఫికేషన్లు:-

అటవీశాఖలో 2014 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్
ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ : 1857,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ :90,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్: 67.
దరఖాస్తు:ఆన్‌లైన్‌లో,చివరితేది: అక్టోబర్-29,వయసు: జులై 1కి 31సం॥లు
తెలంగాణ వైద్యఆరోగ్య శాఖలో 331పోస్టులు.
అప్లికేషన్ ఫీజు : రూ. 200/-,దరఖాస్తు : సెప్టెంబర్: 9,ఆబ్జెక్టివ్ పరీక్ష: అక్టోబర్:22.
పోస్టులు: సివిల్ అసిస్టెంట్ సర్జన్-205పోస్టులు,డెంటల్ అసిస్టెంట్ సర్జన్: 10ఖాళీలు.
ఇంటర్వ్యూ: 50మార్కులు ఉంటుంది. అప్లికేషన్ ఫీసు: రూ. 200/-,దరకాస్తు: సెప్టెంబర్-15,ఆబ్జెక్టివ్ పరీక్ష: అక్టోబర్:8,
ట్యూటర్ పోస్టులు: 65,క్లినికల్: 33,నాన్ క్లినికల్:32
ఇంటర్వ్యూ: 50మార్కులు ఉంటుంది. అప్లికేషన్ ఫీసు: రూ. 200/-,దరకాస్తు చివరితేది: సెప్టెంబర్-15,ఆబ్జెక్టివ్ పరీక్ష: అక్టోబర్:8,
పరీక్షలు:-లైబ్రేరియన్ల పోస్టులు:258,రాతపరీక్ష: 17-9-2017
స్టాఫ్ నర్స్ పోస్టులు: 533,ఫిజికల్ ఎడ్యుకేషనల్ టీచర్ పోస్టులు-616,రాతపరీక్ష: 17-8,18-9-2017.
టీజీటీ లాంగ్వేజ్ పండిట్స్ ప్రధాన పరీక్ష: 3-9-2017,4-9-2017
సైన్స్ టీజీటీ మెయిన్‌సస రాతపరీక్ష: 30-8-2017.
తెలంగాణాలో 12ప్రభుత్వ శాఖల్లో 50వేల పోస్టులు త్వరలో నోటిఫికేషన్ వెలువడనున్నది. వాటిలో పోలీస్‌శాఖ,పంచాయితీ సెక్రటరీ,విలేజి రెవిన్యూ ఆఫీసర్స్,గ్రూప్-1,గ్రూప్-2 కేటగిరిలు,టి. యస్. ఆర్. టి. సిలో ఆఫీసర్స్ అండర్ ట్రయినింగ్,ఎ. ఇ. ఇ. ఎ. ఇ. పోస్టులు,జె. యల్. ,డి. యల్ పోస్టులు కూడా ఉన్నాయి.

## ఆంధ్రప్రదేశ్‌లో కొత్త నోటిఫికేషన్స్:-

డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్‌లో మల్టీ టాస్కింగ్ పోస్టులు.
మల్టీటాస్కింగ్ స్టాఫ్,మొత్తం పోస్టులు: 39,(జనరల్-21,ఓ.బి.సీ-10,ఎస్సీ-6,ఎస్టీ-2)
అర్హతలు: గుర్తింపు పొందిన బోర్డ్/సంస్థ నుంచి మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణత.
వయసు: 2017 సెప్టెంబర్ 18 నాటికి 21 నుంచి 25ఏండ్ల మధ్య ఉండాలి. డబ్ల్యు.డబ్ల్యు. డబ్ల్యు.ఎపిపపిఓయస్‌టి డాట్ ఇన్‌లో మిగతా వివరాలు తెలుసుకోవచ్చు.
ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-1,గ్రూప్-2పరీక్షలకు త్వరలో కొత్త నోటిఫికేషన్ విడుదల కానున్నది. (2లేదా 3నెలలు పట్టవచ్చు).

### కేంద్రప్రభుత్వ రంగ సంస్థలు- బ్యాంకులు-ఇన్సూరన్సుషిప్,యు.పి.య.స్సీ.సివిల& అసిస్టెంట్ పోస్టులు ఇతరత్రా....

3వేల 562 పోస్టులతో ఐబిపి. ఎస్-పి. ఓకు నోటిఫికేషన్ -జాతీయ బ్యాంకులైన 20 బ్యాంకులకు సంబంధించిన నోటిఫికేషన్ ఇది.
ఆన్‌లైన్ అప్లికేషన్‌కు-5-9-2017పరీక్ష ఫీసు- 5-9-2017 వరకు.
పరీక్ష : 23-9-2017 నుండి 29-9-2017 వరకు.
ఆన్‌లైన్ పరీక్ష-ప్రిలిమినరీ-7-10-2017,15-10-2017 వరకు
ఆన్‌లైన్ పరీక్షా ఫలితాలు విడుదల-అక్టోబర్-2017,మెయిన్ ఎగ్జామ్-26-11-2017,రిజల్టు: డిసెంబర్-2017.
ఇంటర్వ్యూ-జనవరి-2018,ప్రొవిజనల్ అలాట్‌మెంట్-ఏప్రిల్-2018. వయోపరిమి: 20-30సం॥ల వరకు.
ఇంటిలిజెన్స్ బ్యూరోలో గ్రేడ్-2,ఎగ్జిక్యూటివ్ పోస్టులు-1300,(అన్‌రిజర్వ్‌డ్-951,ఓ. బి. సి-184,ఎస్సీ-109,ఎస్టీ-56పోస్టులు,
వయోపరిమితి-18-27 లోపు వయసు. విద్యార్హత: డిగ్రీ,ఎంపిక: రాతపరీక్ష,ఇంటర్వ్యూ.
దరఖాస్తు రుసుము-రూ. 100/-,దరఖాసుతకు చివరితేది: 2-9-2017.
ఓరియంటల్ ఇన్సూరెన్సులో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ పోస్టులు-300,దరకాస్తుకు చివరితేది: 15-9-2017. రుసుము-రూ. 600/-విద్యార్హత:డిగ్రి,
వివరాలకు: డబ్ల్యు. డబ్ల్యు. డబ్ల్యు. ఓరియంటల్‌ఇన్సూరెన్సు డాట్ ఆర్గ్ డాట్ ఇన్‌లో చూడవచ్చు.

రెగ్యులర్

## చిన్నారుల పేజి

# శ్రీకృష్ణ లీలలు-అఘాసురవధ

శ్రీ గర్గభాగవతము లోని కధ



**ఏ** పరమపురుషుని బ్రహ్మణ్యులు పరబ్రహ్మ అని , వైష్ణవులు విష్ణువని, శైవులు మరియు ఇతర భక్తులు శివుడని, కాపాలికులు వాలభైరవుడని, శాక్తేయులు శక్తి అని కొలిచెదరో అట్టి వేదవేద్యుడైన స్వామి గోపబాలురకు సఖునిగా స్నేహితునిగా మెలిగి వారితో కలిసి తిని ఆడి పాడి వారిని తరింపచేసినాడు. ఆహా! గోపబాలుల అదృష్టమే అదృష్టము. (అదృష్టమంటే కనబడనిది –అంటే మన జన్మజన్మాంతరాల కర్మఫలము)

ఒకసారి శ్రీకృష్ణుడు గోపబాలురు యమునాతీరమున ఆడుచుండగా కంసప్రేరితుడైన బకాసురుని జ్యేష్టపుత్రుడు అఘాసురుడు ఒక పెద్ద కొండచిలువ రూపమున వచ్చి నోటిని తెరిచి శ్రీకృష్ణునికై ఎదురుచూసెను. దాని పైపెదవి మేఘమండలమును క్రింది పెదవి భూమిని తాకుచుండెను!


శ్రీకృష్ణలీలలను ప్రత్యక్షముగా చాలాసార్లు చూసిన గోపబాలుడు అతడే రక్షిస్తాడనే నమ్మకముతో గోవులతో సహ పెద్దకొండబిలము వలెనున్న అఘాసురుని నోటిలోకి వెళ్ళిపోయినారు. నందకిశోరుడు కూడా లోనికి ప్రవేశించెను. పరమాత్మ ప్రవేశించగానే అఘాసురుడు నోరుమూసివేసెను. విషవాయువుల ప్రభావముచే గోవులు గోపబాలురు ప్రాణములు విడిచిరి. అప్పుడు పరమాత్మ అఘాసురిని నవరంధ్రాలను మూసి ఉదరము ఉబ్బునట్టు చేసెను. అఘాసురుని పొట్టపగిలి నందనందనుడు బయటకి వచ్చెను. సంకల్పమాత్రముచే శ్రీకృష్ణుడు గోవులను గోపబాలురను బ్రతికించెను. అఘాసరుడు ముక్తినొందెను.

***అఘాసురుని వృత్తాంతము:***

శంఖుడనే రాక్షసుని కుమారుడు అఘాసురుడు. అతడు సుందరాంగుడు యౌవనుడు బలిష్ఠదేహుడు. కాని పరులను నిందించు స్వభావము కలవాడు. వాడు ఒకసారి అష్టావక్ర మహర్షిని చూచి **"ఇన్ని వంకరలేమి"** అని హేళన చేసెను. మహర్షి అనుగ్రహము చూపుటకు **"ఓరీ! వంకరలని హేళన చేసిన నీవు సర్పరూపమును ధరింతువు"** అని శపించెను. చేసిన తప్పుకు పశ్చాత్తాపముచెంది రక్షించమని ప్రార్థించిన అఘాసురునితో అష్టావక్ర మహర్షి **"నాయనా! పరనింద మృత్యువువంటిది. మనము అనవసరముగా ఎవరినైనా నిందిస్తే నిందింపబడిన వాడి పాపములో సగం మనకి వస్తుంది. అంతేకాక మనం ఎంతో కష్టపడి ఆర్జించుకున్న పుణ్యసర్వస్వములో సగం అతనికి వెళ్ళిపోతుంది. కావున అనవసరముగా పరనిందచేయరాదు. నీవు చేసిన తప్పుకు పశ్చాత్తాపముచెంది పాపఫలము అనుభవించిన తరువాత ద్వాపరయుగములో శ్రీకృష్ణపరమాత్మ కృపచే ముక్తిని పొందుతావు"** అని ఆశీర్వదించినాడు.

**పిల్లలూ! మనమెన్నడూ అనవసరముగా పరులను నిందించరాదు.**

కొంతమందికి బంగారం కంటే గౌరవమే ప్రియమైనది.



# సెప్టెంబర్ నెల రాశి ఫలాలు


## పంచాంగకర్త : డా॥ శంకరమంచి రామకృష్ణశాస్త్రి (ద్రివమ్ సౌజన్యంతో)

| | |
|---|---|
| **మేషం :**  | శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తివృద్ధి కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణంలో ఆటంకాలు ఎదురవుతాయి. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చేయని తప్పుకు నింద పడాల్సి వస్తుంది. విదేశీ ప్రయాణాలు సూచితం. అద్దుతగిలేవారు ఉన్నారు. మనోవిచారం కలుగకుండా చూచుకోవాలి.భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని ముందడుగులు వేస్తే మేలు జరుగుతుంది.లలితాదేవి ఆరాధన శుభదాయకం. |
| **వృషభం:**  | మొదలు పెట్టిన పనులను పూర్తిచేసే వరకు పట్టుదల వదలకండి. ఖర్చులు పెరగకుండా చూచుకోవాలి. బంధుమిత్రుల అండదండలు లభిస్తాయి. పిల్లల ప్రగతి ఆనందాన్ని కలిగిస్తుంది. కుటుంబపరంగా కలిసి వస్తుంది. ఆరోగ్యరీత్యా శుభ ఫలితాలున్నాయి. స్థానచలన సూచితం.బుద్ధిబలం పెరుగుతుంది. సమాజంలో మీ విలువ తగ్గకుండా చూచుకోవాలి. వ్యాపారంలో జాగ్రత్తలు తీసుకోవాలి. శతృపీడ తొలుగుతుంది. సాయిబాబా స్మరణ చేస్తే ఉత్తమం. |
| **మిధునం:**  | శుభకాలం. వృత్తి ఉద్యోగాల్లో అనుకూల పరిస్థితులు ఉంటాయి. ఆర్థికాభివృద్ధి ఉంటుంది. ఇంట్లో శుభ కార్యాలు జరుగుతాయి. తీపి పదార్థాలు స్వీకరిస్తారు. ఆరోగ్యం సహకరిస్తుంది. మీ మీ రంగాల్లో విజయం సాధించే దిశగా ముందుకు సాగుతారు. కీర్తి పెరుగుతుంది. ఉల్లాసంగా,ఉత్సాహంగా ఉంటారు. కుటుంబ సభ్యులతో కలిసి కొన్ని మధుర క్షణాలను గడుపుతారు.సమాచారలోపం లేకుండా చూసుకోవాలి.ఇష్టదైవ ప్రార్థన చేస్తే మంచిది. |
| **కర్కాటకం:**  | బాధ్యతలను గుర్తెరిగి సమయాను కూలంగా ముందుకు సాగితే విజయం దక్కుతుంది. మీదైన రంగంలో ప్రగతిని సాధిస్తారు. గౌరవసన్మానాలు అందుకుంటారు. ఆర్థికంగా పుంజుకుంటారు.బంధుమిత్రులను కలుపుకోవాలి.మీ బుద్ధిబలంతో కీలక సమస్యలకు పరిష్కార మార్గాలు కనుగొంటారు.మానసిక ప్రశాంతత కోసం దైవచింతన అవసరమవుతుంది. ఆరోగ్యంపట్ల శ్రద్ధ అవసరం.సూర్యభగవానుని ఆరాధన చేస్తే మంచిది. |
| **సింహం :**  | సాధ్యాసాధ్యాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగితే మేలైన ఫలితాలు స్వంతమవుతాయి. మొహమాటంవల్ల సమస్యలు ఎదురవుతాయి. ప్రతి విషయంలోనూ ఆచీ,తూచీ వ్యవహరించాలి. మనోబలంతో ముందుకు వెళితే పనులలో ఆటంకాలు ఎదురైనా అంతిమ విజయం మీదే. ఖర్చులు అదుపు తప్పకుండా జాగ్రత్తపడాలి. మీ ప్రమేయం లేకుండానే మీ మీద నింద పడుతుంది. బంధువులతో అప్రమత్తంగా ఉండాలి.శ్రమ అధికమవుతుంది. గృహరక్షణ విషయంలో భద్రతను పెంచాలి. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి. ఆంజనేయస్వామి ఆరాధన శుభప్రదం. |
| **కన్య :**  | అనుకున్న లక్ష్యం సిద్ధిస్తుంది.కీర్తి పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. ధనలాభం కలదు. ఆరోగ్యం ఫరవాలేదనిపిస్తుంది.శ్రమ అధికమవుతుంది. బంధుమిత్రులతో విభేదాలు రాకుండా వ్యవహరించాలి. కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయంలో జాగ్రత్త. పై అధికారులతో అప్రమత్తంగా ఉండాలి. కోపాన్ని అదుపులో ఉంచుకోవాలి. రామనామాన్ని జపించడం శ్రేయోదాయకం. |
| **తుల :**  | తలపెట్టిన కార్యాన్ని ఆత్మస్థైర్యంతో పూర్తిచేస్తారు. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి.భోజన సౌఖ్యం కలదు. సంతోషంగా ఉంటారు. మీరంటే గిట్టనివారు మిమ్మల్ని ఇబ్బందిపెట్టే ప్రయత్నం చేస్తారు. సలహాలకు తావివ్వకండి. శ్రీవెంకటేశ్వరస్వామి దర్శనం మేలు చేస్తుంది. |
| **వృశ్చికం:**  | చిత్తసుద్ధితో చేసే పనుల్లో విజయం సాధిస్తారు. ధర్మకార్యాచరణతో యశస్సు పెరుగుతుంది. ధనలాభం పరిపూర్ణంగా ఉంటుంది. సుఖసౌఖ్యాలతో సంతోషంగా గడుపుతారు. ఆత్మీయుల సలహాలు ప్రశాంతతను ఇస్తాయి. కుటుంబ సభ్యులతో సఖ్యతగా మెలగాలి.చిన్న చిన్న ఆటంకాలు ఎదురైనా తెలివిగాఆ పరిష్కరిస్తారు. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకండి. గణపతి ఆరాధన శ్రేయోదాయకం. |

మిగతా ప్రక్క పేజీలో . . .

34వ పేజీ తరువాయి. . .

**ధనుస్సు :**



చేపట్టే పనులు లాభదాయకంగా ముగుస్తాయి. మనోబలంతో ముందుకు సాగితే అంతా మంచే జరుగుతుంది. స్థాన చలన సూచన.ఖర్చులు పెరగకుండా జాగ్రత్తవహించాలి. కొన్ని సంఘటనలు మానసిక ప్రశాంతతను మింగేస్థాయి. సాహసాలు చేయకండి. ఆవవేశపూరిత సంఘటనలకు తావివ్వకండి. మాట పట్టింపులకు పోరాదు. గణపతి ఆరాధన శుభప్రదం.

**మకరం :**



మీ మీ రంగాల్లో ఓర్పు,సహనం,పట్టుదల చాలా అవవసరమవుతాయి. స్వధర్మాన్ని దృష్టిలో పెట్టుకుని చిత్తసుద్ధితో విజయం సాధిస్తారు. ఎలాంటి పరిస్థితుల్లో ఆవేశానికి గురికాకండి. ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఖర్చులు తగ్గించుకోవాలి. గురువుల కటాక్షం మిమ్మల్ని రక్షిస్తుంది. ఆరోగ్యంపై ఒత్తిడి పెరగకుండా జాగ్రత్తపడాలి. నవగ్రహ ధ్యానశ్లోకాలు చదవాలి.

**కుంభం :**



స్పష్టమైన నిర్ణయాలతో ముందుకు సాగుతారు. చేపట్టేపనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించే ప్రయత్నం చేస్తారు. చేతిదాకా వచ్చిన అవకాశాన్ని చేజారకుండా చూసుకోవాలి. సంబంధంలేని విషయాల్లో తలదూర్చరాదు. మనశ్శాంతిని మింగేసే సంఘటనలు చోటుచేసుకుంటాయి. అయినవారివల్ల సమస్యలు రాకుండా జాగ్రత్తపడాలి.ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. ధనాన్ని పొదుపుగా వాడాలి. నవగ్రహ ఆరాధన చేయాలి.

**మీనం :**



మీదైన రంగంలో అభివృద్ధి సాధించే సమయమిది. ఆర్ధికంగా శుభకాలం. ధనధాన్యాభివృద్ధి కలదు. తెలివితేటలతో అందర్నీ మెప్పిస్తారు. వృత్తిఉద్యోగ వ్యాపాల్లో ప్రగతిని సాధిస్తారు. బంధువుల ఆదరాభిమానాలు లభిస్తాయి. ఆనందోత్సాహాలతో కూడిన వాతావరణం ఉంటుంది. ఆరోగ్యం అన్నివిధాలా సహకరిస్తుంది. ఇష్టదైవ ప్రార్ధన మరిన్ని శుభాలను చేకూర్చుతుంది.

**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4+5**

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వివాహబంధ:-4.

600మంది వధూవరుల జాబితా అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి

ఉపయోగపడుతుంది. **రెండూకలిపి**

వెల రూ.500/-,కావలసిన వారు సంప్రదించగలరు-

*యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.*

## సంపాదకునితో ముఖాముఖి

ఈ శీర్షికను అతి త్వరలో ప్రారంభిస్తున్నాము. ఏ విషయాలపై అయినా మీరు క్లుప్తంగా, గుండ్రటి అక్షరాలతో వ్రాసి పంపండి.

ప్రశ్న అర్ధవంతంగా ఉండాలి.

ఒక పోస్టుకార్డు మీద మాత్రమే వ్రాసి పంపాలి.

*సంపాదకులనితో ముఖాముఖి,కేరాఫ్ యజ్ఞోపవీతం,శివాలయం వాధి,మార్కాపురం-523313,ప్రకాశంజిల్లా,ఏ.పి,కు పంపండి.*

**ఇంటర్‌నెట్‌లో**

**మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు**

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాలు ఉంచడమేగాక,3నెలల పాటు యజ్ఞోపవీతం పత్రికలో ఫోటోతో ఉచితంగా ప్రచురిస్తూ,3నెలలు పత్రికను ఉచితంగా మీకు పంపబడుతుంది.

కేవలం **రూ.1050/-** మాత్రమే.

**వివరాలకు:**

సెల్:9966250595

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వధువు కావలెను

**1.**వైదీకి,**తెలగాణ్యులు**,కందర్ప శ్రీధర్,8-11-1975,హరితస, పూర్వాషాడ-2వ పాదం,బి.యల్.,5.5",లాయర్‌గా ప్రాక్టీసు,**కా.వి:** పది చదివినా గృహిణిగా ఉంటేచాలు,సంతానం లేని ద్వితీయ వివాహం చేసుకొనే అమ్మాయి అయినా ఫర్వాలేదు.**కాంటాక్టు:** కె.సూర్యభాస్కర్,17-31-8,టీచర్స్ కాలని,లలితానగర్, రాజమండ్రి,సెల్: 7382287199.(6-6)

**2.**వైదికి-వెలనాడు-కౌసికస-మల్లాది రాజా వంశీకృష్ణ-8-9-1991-ఉద॥ 10.30ని॥లకు-సింహరాశి-పుబ్బా-2వ పాదం-బి.టెక్-కార్జినెంట్ సాఫ్టువేర్ కంపెని-నెలకు రూ.25వేలు-కా.వి: బి.టెక్/బి.యస్.సి.,సాంప్రదాయం,కాంటాక్టు: యం.శ్రీనివాస మూర్తి,సెల్:9989578337.మేనత్త: చింతలపాటి అమరనాధ్,రామకృష్ణాపురం,3వలైన్,దేవీనగర్ రోడ్,విజయవాడ-సెల్:9247806695,తల్లి:8179495262.(6-3)

**2.**ఇరువేల నియోగులు-శ్రీవత్సస-కేసానపల్లి రామకోటేశ్వరరావు-19-8-1980-అనూరాధ-5.8"-చామనచాయ-యం.యస్.సి.,బి.ఇ.డి.,యం.బి.ఏ.,-ప్రవేట్ టీచరు కేంబ్రిడ్జి హైస్కూలు-నెలకు.రూ.25000/-,-కా.వి:ఇంటర్,శాఖా బేధం లేదు-కట్నం పెద్దగా అవసం లేదు-సర్దుకుపోయే తత్వం కావాలి-కాంటాక్టు: కె.రామకోటేశ్వరరావు,సన్ఆఫ్ రామారావు,11-26-2,రామిరెడ్డిపేట,ఆంజనేయస్వామి గుడి దగ్గర,నరసరావుపేట-522601,గుంటూరుజిల్లా,సెల్: 9010087733,9989960869,9294450350.

## వరుడు కావలెను

**1.**హరితస-వైదీకి-వెలనాడు-దర్భహరిచందన-2-11-1986-ఉద॥ 6.02-స్వాతి-1వ పాదం-5.10"-బి.యస్.సి., యం.బి.ఏ., -తెలుపు, అకౌంట్ మేనేజర్,సం॥కి రూ.7లక్షలు,**కా.వి:** బి.టెక్/యం.టెక్/యం.బి.ఏ/యం.సి.ఏ,3-4సం॥ల వయసు తేడా,**కాంటాక్టు:** డి.యస్.శాస్త్రి,6-40-,ఉమాశంకర్‌నగర్,కానూరు,విజయవాడ,సెల్:8978086060.

**2.**శ్రీవత్సస-కారా నిహారిక-24-9-1990-ఉద॥ 11.30-అనూరాధ-1వ పాదం-5.2"-తెలుపు-బి.టెక్(సి.యస్.సి) **కా.వి:** బి.టెక్/యం.టెక్/యం.యస్,సాఫ్టువేర్,**కాంటాక్టు:** కె.పాంచజన్యశర్మ,6/14,మయూరి లక్ష్మీ అపార్టుమెంట్స్, ఫ్లాట్‌నెం:12,బ్రాడీపేల,గుంటూరు,సెల్: 8008859455,7093303749.

**3.**కౌండిణ్యస-మాదాలి కిరణ్మయి-19-1-1992-మధ్యా॥ 3గం॥-ఆరుద్ర-3వ పాదం,5.6",తెలుపు-బి.టెక్,(యం.యస్), **కా.వి:** ప్రభుత్వ/ప్రైవేట్ ఉద్యోగి,**కాంటాక్టు:** యం.వి.రామారావు,76-8/2-4/31,యమ్.సుబ్బరాయుడు స్ట్రీట్,భవానీపురం, విజయవాడ,సెల్:9848972924,9491543794.

**4.**హరితస-కాలిపట్నపు శ్రీలక్ష్మి-2-7-1993-మధ్యా॥ 12.55,ఉయ్యూరు-జ్యేష్ఠ-2వ పాదం,5.2",తెలుపు,బి.టెక్,**కా.వి:** పి.జి,ప్రభుత్వ/సాఫ్టువేర్,3-5సం॥ల వయసు తేడా,నెలకు రూ.40వేల జీతం,**కాంటాక్టు:** కె.శ్రీనివాసరావు,14-112,4వ లైన్,వరలక్ష్మీపురం,కాఊరు,విజయవాడ-7,సెల్: 9849467369,7989575708.

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకు గర్వపడు !**
**బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన**
**సంప్రదాయాలను ఆచరించు !**
**ఆదర్శవంతునిగా ప్రవర్తించు ! .**
**ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్థి !!**

### చందాదారులకు గమనిక:-

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా **20**వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ అడ్రసు తెలుపుతూ.మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలియజేసి మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి **30**వతేదీలోగా పత్రిక మరోకాపి పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. *పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స మాత్రమే పంపండి.*
ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్ధన. -సంపాదకులు

# వధువుల సమాచారం

**1.**వైదీకి,వెలనాడు-కౌత వెంకట సాయి శ్రీహారిక-కాశ్యపస-18-4-1994-ఉద॥9.37-ఒంగోలు-పునర్వసు-1, ఫెయిర్-5.3"- బి.టెక్.,యం.బి.ఏ.,చెన్నయ్-వార్షికంగా రూ.3లక్షలు,**కాంటాక్టు:** కె.వి.యల్.యన్.మూర్తి, ఇం.నెం. 4-22- 27/ఇ,3వలైన్,చైతన్యపురి, గుంటూరు,సెల్:0863-2345445.

**2.**వైదీకా-తెలగాణ్యులు-హరితస-వావిలాల హైమావతి-4-10-1988-10.45ఏ.యం-నెల్లూరు- పునర్వసు-4-తెలుపు-5.2" -యం.ఏ.,బి.ఇ.డి.,**కా.వి:**పర్మినెంట్ ఉద్యోగం,నెల్లూరు/ప్రకాశంజిల్లాలోనే ఉండాలి, శాఖాబేదం లేదు- **కాంటాక్టు:** వి.యజ్ఞనారాయణ,26-14-211,యన్.జి.ఓ,సి.బి.వి.నగర్,నెల్లేరు-4, సెల్9177645479, 9493913 351.86.

**3.**వైదీకి-వెలనాడు-కౌండిన్యస-జె.వి.యన్.డి.శివరాణి-1-8-1990-వియవాడ-అనూరాధ-3,5.5"-యం.బి.బి.యస్,**కా.వి:** డాక్టర్,ఐఐటి,సి.ఏ.,హైదరాబాద్‌లో ఉండగలగాలి,**కాంటాక్టు:** జెయన్‌జిజి శంకర్,యం.డి.,ప్లాట్ నెం.24/ 1,వైకుంఠఇంద్రపురి రైల్వే కాలని,వెస్ట్ మేరెడుపల్లి,సికింద్రాబాద్,సెల్: 9849651223,995915461.

**4.**వైదీకి-వెలనాడు-కౌశికస-కప్పగంతు హరిప్రియ-14-9-1996-11.03ఏ.యం- విజయవాడ-హస్తా-ఫెయిర్- 5.5"-బి.కామ్., (కంప్యూ),ఫైనల్ ఇయర్-**కా.వి:** ఏదైనా బ్యాంకు/ప్రభుత్వ/మంచి ఉద్యోగంగల మాశాఖవారే **కాంటాక్టు:** కె.భాస్కర్,వ్యాయామశాలదగ్గర,సత్యనారాయణపురం, విజయవాడ-3,సెల్:9160890198, 850015 4594.

**5.**వైదీకి-వెలనాడు-వేమూరి శ్రీవల్లీ-1-6-1993-5.45ఏ.యం- మచిలీపట్నం-చిత్తా-3,ఫెయిర్- 5.0"-బి.టెక్ (ఇ.సి.ఇ) -హైదరాబాద్‌లో ఉద్యోగం-వార్షికంగా రూ.3లక్షల60వేలు- **కాంటాక్టు:** వి.ఏ.వి.శ్రీనివాస్, 18-50జె,నల్లపాడు, వెంగలాయ పాలెం వయా-గుంటూరు-7,సెల్:0863-2596337.

**6.**వైదీకి-తెలగాణ్యులు-లోహితస-తూటుపల్లి మౌనిక-21-6-1994-12.19మధ్యా-తెనాలి- అనూరాధ-1పా-ఫెయిర్- 5.5"-యం.యస్.ఇ(మాథ్స్),**కా.వి:** బ్యాంకు/ప్రభుత్వ/సాఫ్టవేర్ ఇంజనీర్/లెక్చరర్,**కాంటాక్టు:** టి.ప్రసాద శాస్త్రి,సీనియర్ అసిస్టెంట్ ఏ.యు.అంగలకుదురు, తెనాలి,గుంటూరుజిల్లా,సెల్:9441085099, 94904 85821.

**7.**ఆరువేల నియోగులు,అక్కిరాజు సుష్మ,శాలంకాయనస,6-6-92,ఉద॥ 5.27లకు,గుంటూరు,ఆశ్లేష-3వ పాదం,తెలుపు, 5.3",బి.యస్.సి,యం.సి.ఏ,ప్రిపేర్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్,**కా.వి:** సాఫ్టవేర్/బ్యాంకు/ప్రభుత్వ ఉద్యోగం,అన్ని శాఖలు ఆమోదమే.**కాంటాక్టు:** ఏ.శ్రీధర్, 5-10-14,ప్లాట్ నెం.5,సత్య అపార్టుమెంట్,2/9,బ్రాడీ పేట,గుంటూరు,సెల్: 98660 42932, 9492692849

**8.**ఆరువేల నియోగులు,భీమరాజు సాయి శ్రీలక్ష్మీ రమరేఖ,కౌండిణ్యస,10-12-92,సాయం॥ 6.15లకు,హనుమాన్ జంక్షన్, మృగశిర-3వ పాదం,తెలుపు,5.4",బి.టెక్,**కా.వి:** సాఫ్టవేర్,మా శాఖవారే కావలెను,**కాంటాక్టు:** బి. వెంకటేశ్వర శర్మ, ప్లాట్‌నెం. 102,శ్రీపాదం అపార్టుమెంటు ఇంనెం.13,అలకాపురి కాలని,నియర్ యస్.బి.హెచ్, హైదరాబాద్,సెల్: 9866064693.

**9.**ఆరువేల నియోగులు,మార్టూరు ఫణి అనూష,శవనకస,19-6-91,మధ్యా॥ 12లకు,ఒంగోలు,ఉత్తర 3వ పాదం, ఫెయిర్, 5.2",**కా.వి:** 2-3సం॥ల వయసు తేడా,ప్రభుత్వ ఉద్యోగం,ప్రవేట్ కంపెని,**కాంటాక్టు:** యం.వి.యస్. నాగేశ్వరరావు, ఇం.నెం. 36-071-341,నియర్ వి.ఐ. పి.రోడ్,ఒంగోలు,సెల్: 9848437873.

**10.**ఆరువేల నియోగి,-రావుల బిందు-కౌండిణ్యస-28-8-1991-రా॥ 11.05,ఖమ్మం,మూల-4వ పాదం,ఎరుపు, .4",బి.టెక్,**కా.వి:** ప్రభుత్వ ఉద్యోగం,మాశాఖకు చెందాలి,**కాంటాక్టు:** ఆర్.ముకుందరావు,ఇం.నెం. 3-4-15, హరిప్రసాద్ నగర్,-పోస్టు,చీరాల- మండలం,ప్రకాశంజిల్లా,సెల్:9989528644.

# వివాహ పరిచయ వేదికల వారికి శుభవార్త!

**మీ**కు సంబంధించిన వివాహ పరిచయవేదికల గురించి అంటే వేదిక ఎపుడు ఎక్కడ నిర్వహిస్తున్న విషయం ముందుగా మాకు లెట్‌ప్యాడ్ మీద వ్రాసి లేదా కరపత్రం పంపితే "యజ్ఞోపవీతం" మాసపత్రికలో ఉచితంగా ప్రచురిస్తాం. దీనివల్ల మీ వేదికకు ఎక్కువ సంఖ్యలో వధూవరులు హాజరు కావడానికి అవకాశం ఉంటుంది. పరిచయవేదిక అయిపోయిన తర్వాత మళ్ళీ మాకు న్యూస్ వ్రాసి ఒక ఫోటో(వేదికకు వచ్చిన వి.ఐ.పి మాట్లాడుతున్న ఫోటో) పంపితే ఆ విషయం కూడా ప్రచురిస్తాం. మీరు ప్రచురించిన వివాహ సమాచారం (మీవద్ద రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారి వివరాలగల సమాచారం) పంపితే మీ చిరునామాతో మేము ప్రచురిస్తాం. ఇందులో ఏ ప్రతిఫలాపేక్ష లేకుండా మేము సహాయం చేయగలం. ఎందుకంటే చాలామంది పెళ్ళి కావలసిన వరులు ఉన్నారు. మన పత్రిక ద్వారా మీసహకారంతో వారు ఒక ఇంటి వారు అవుతారు. కనుక తమరు ఆ సమాచారం పంపగలరు. మీరు **"యజ్ఞోపవీతం"**కు చేయగల సహాయం డైరెక్టుగా ఏమిటంటే - మీరు **"యజ్ఞపవీతం"** పత్రిక చందాదారుని చేరివుంటే సరి. అలా చందాదారునిగా చేరకపోతే వెంటనే కేవలం వార్షికచందా రూ. 200/- చెల్లించి చందాదారునిగా చేరగలరు. మీకు మరో విషయం..అది ఏమిటంటే... మీరు **"యజ్ఞోపవీతం"** చందాదారులుగా చేర్చగలిగితే మీకు ఒక్కో చందాకు రూ. 20/- కమీషన్ లభిస్తుంది. మరో విషయం-మీరు **"యజ్ఞోపవీతం-వివాహబంధం"** శీర్షికన ప్రచురించబడటానికి రూ. 100/-నెలకు.(ఫోటో లేకుండా) ఫోటోతో అయితే నెలకు రూ. 200/- దీనిలో మీకు 10శాతం కమీషన్ వస్తుంది ఇక త్వరపడండి! వివరాలకు: 9966250595ను సంప్రదించవచ్చు.

***గమనిక:*** **ఈ పేజీలో ఒకనెల ప్రచురించడానికి వధూ/వరులు రూ. 100/-,ఫోటోతో రూ. 200/- పంపిన ప్రచురించగలం. 3నెలలు రెగ్యులర్‌గా ప్రచురించుటకురూ. 250/-,ఫోటోతో ప్రచురణకు-రూ. 500/-చెల్లించవచ్చు . -సం॥**

## ఈకూపన్ పంపుతూ మీ అబ్బాయి లేదా అమ్మాయి వివరాలు మాత్రమే ప్రచురించుటకు రూ.100/- (నెలకు)ఫోటోతో అయితే రూ.200/- పంపితే ప్రచురిస్తాము.వరుసగా 6నెలలకు రూ.500/-, ఫోటోతో 6నెలలకు రూ.1000/- చెల్లించాలి.

ఇంటిపేరుతోసహాపూర్తిపేరు:.......................................................................................................

పుట్టిన తేది:..........................

నెల:..............................సంవత్సరం:..................................

శాఖ.................................. గోత్రం:..............................

నక్షత్రం:..................................

చదువు:.......................................

ఎత్తు:.................................రంగు:............................

ఉద్యోగ వివరాలు:......................................................జీతం వివరాలు (నెలకు)రూ..................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:...........................................................................

.........................................................................................................................................

పూర్తి చిరునామా::-.......................................................................................................

.........................................................................................................................................

ఫోన్:..............................సెల్:..................................

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,5/51,Sivalayam Street, Markapur- 523316,Prakasam Dt,A.P.Cell:9966250595,
Printed at Sri Saisannidhi Offset,5/51,Sivalayam Street, Markapur- 523316,Ph:08596-222325,Editor:Oruganti Mallik

# మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. 400/- మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.

సెల్ : 99662 50595 , 94404 58966

# యజ్ఞోపవీతం వారి వివాహ బంధం - 5

విడుదలయ్యింది !




ఈ ప్రత్యేక సంచికలో
సుమారు 600 మంది అమ్మాయిలు, అబ్బాయిల వివరాలు,
వారి చిరునామా, సెల్/ఫోన్ నెంబర్లతో కలదు.
ఈ జాబితాలో అన్ని వయసులవారు, అన్ని శాఖలవారికీ ఉపయోగపడును.
ఈ ప్రత్యేక సంచిక ఈ ఇంటి వివాహ బంధం ఏర్పరచుతుంది.



ఇక ఎందుకు ఆలస్యం వెంటనే మాకు రూ. 300/- M.O. / D.D. పంపిన D.T.D.C. కొరియర్‌లో పుస్తకం పంపబడును.
ఇతర గ్రామాలు మరియు రాష్ట్రాల వారు 320/- కట్టిన రిజిష్టర్ పోస్టు ద్వారా పంపబడును

# యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.




\+




= 150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా యివ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

Licenced to Post Without Prepayment No. PMGK/RNP/Yagnopaveetham -2016-2018 Despatch Date : every Month 4th
September 2017 YAGNOPAVEET/R.N.I. No. : APTEL 20595/2007, Postel Licance No. L/RNP/YV/NDL-2/1-1-2017 to 31-12-2019

Website : www.tripuranthakambrahmanasatram.com
E-Mail : abnas.tripuranthakam@gmail.com
Cell : 9966250595
9440458966





# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

## శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర,

## త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం. ప్రకాశం జిల్లా.

శ్లో: వారణాశ్యాం ఏకలక్షంతు । గయాయాం ద్విలక్షకం ॥ ప్రయాగే సప్త లక్షంతు ।
గోసమేతంతు శ్రీ గిరౌ ॥ పశ్చిమోత్తం పూర్వంచ । దక్షిణ ద్వారమేవచ ॥

భావం : కాశిలో లక్ష మందికి, గయలో 2 లక్షల మందికి, ప్రయాగలో 7 లక్షల మందికి భోజనం పెట్టిన ఎంత పుణ్యమో, శ్రీశైల ప్రాగ్ద్వారమగు ఈ త్రిపురాంతక క్షేత్రమునందు ' ఒక ముద్ద ' పెట్టినను అంతటి పుణ్యం లభించును.

మీ పెళ్ళి రోజు, పుట్టిన రోజు లేదా మీ పితరుల జ్ఞాపకార్థం మీరు కోరిన తిథి లేదా తేదిన **శాశ్వత అన్నదానము** ఒక రోజు అన్నదానం జరుగుటకు రూ. **2,116/-** లు.

**దసరా సందర్భముగా మా సత్ర కళ్యాణ మండపంలో**
**సెప్టెంబర్ 21వ తేది నుండి 30వ తేది వరకు సామూహికంగా**
**" కుంకుమార్చన " కార్యక్రమమును భక్తులు ఉచితంగా నిర్వహించుకోవచ్చు.**

దసరా సందర్భముగా వచ్చే భక్తులకు అన్నదానం నిర్వహించుటకు ప్రతి రోజు యాత్రికులకు
అన్నదానం నిర్వహించుటకు వారి పేరు మీద రూ. 2,000/- చెల్లించిన
వారి పేరు గోత్ర నామాలతో నిర్వహించి, ప్రసాదం, ఫోటో పంపబడును.

**అపర కర్మ కార్యక్రమాలు :** తద్దినం / ఏడూడి కార్యక్రమములు ఈ సత్రంలో నిర్వహించుకునే వసతి కలదు. ముందుగా మాకు తెలిపిన ఆ తేదీల యందు రిజర్వేషన్ చేసి అన్ని వసతులు కల్పించబడును.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం **SBI Markapur Online SB A/c. No. 32192389779 / IFS Code SBIN0012918** లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును.
**SBI Online Tripuranthakam Current A/c No. 34626606882, IFS Code SBIN0003728** కు నేరుగా జమ చేయవచ్చు.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 5/51, శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా. సెల్ :9966250595

ఇట్లు : **అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.**

Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur

Edited, Printed, Published & Owned by :Oruganti Mallik, 5/51,Sivalayam Street, Markapur-523316., Prakasam Dt., Cell : 9440458966,
Printed at Sai sannidhi offset , 5/51, Sivalayam Street, Markapur, Ph.08596-222325. Editor : ORUGANTI MALLIK